ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

4-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 4, పేజీలు : 12 వెల : 6.50


## జమ్మూ-కాశ్మీర్‌లోనూ కుంగుతున్న భూమి

9లో

## నిర్మలమ్మ బడ్జెట్‌ను మెచ్చుకున్న తాలిబన్లు



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

# అనిల్! నీకు చేసింది మరచిపోయావా!

## నేను తప్పు చేసి ఉంటే శిక్షించాలని దేవుడిని అడుగుతున్నా

## నా కుటుంబాన్ని ఎందుకు శపించావు?

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** నన్ను అనుమానించకుంటే, నేను తప్పుచేసి ఉంటే, నేనే జగన్మోహన్‌రెడ్డికి దూరమైఉంటే ఆ దేవుడిని అడుగుతా నన్నే శిక్షించమని అని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం రూరల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనిల్‌కుమార్ యాదవ్ మీద నేను ఏనాడు విమర్శలు చేసే పరిస్థితి లేదని, కానీ నాపై అనిల్ విమర్శలు చేసిన నేపథ్యంలో వాటికి వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడిందని, అంతేకాక నేను అడిగే ప్రశ్నలకు అనిల్‌కుమార్ యాదవ్ సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. మా ఇద్దరి బంధం చాలా గొప్పదని, ప్రాణ స్నేహితుల కన్నా ఎక్కువగా ఉండేవాళ్లం. కానీ కొన్ని ≫2

# ఇక జగనన్న విదేశీ విద్యాదీవెన

## విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు పొందిన 213మంది విద్యార్థులకు రూ.19.95 కోట్ల సాయం

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల పేద విద్యార్థులకు చేయూత

## అర్హులైన విద్యార్థుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ: సిఎం జగన్



శుక్రవారం జగనన్న విదేశీ విద్యాదీవెనకు అందించిన మొత్తానికి భారీ చెక్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలకు చెందిన సామాజికంగా పేద విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుతం కీలక నిర్ణయం తీసుకుంది. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. ఏ విధమై కోటాలు లేకుండా అర్హులైన విద్యార్థులందరికి సంతృప్త స్థాయిలో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ప్రతి ఏడాది రెండు తరుణాల్లో విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు. సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల నేతృత్వంలో రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ ద్వారా పూర్తి పారదర్శకంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు.ఈ ఏడాది టాప్ 200 విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడత సాయంగా రూ.19.95 కోట్లను శుక్రవారం సీఎం జగన్ తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలకు జమచేసారు.ఇందుకు సంబంధించిన భారీ నకలు చెక్కును మంత్రులు,అధికారులు,విద్యార్థులతో కలిసి ఆవి ష్కరించారు.విదేశీవిద్యా దీవెన అర్హత లభించిన విద్యార్థినిలను ఆయన స్వయంగా ఆశీసులు అందించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విదేశీ విద్య విషయంలో విద్యార్థులకు అన్యాయం చేసిందన్నారు.పారదర్శకతలేకుండా వ్యవహరించిందన్నారు.ఈ పథకం కింద కొద్దిమందికి అవకాశం కల్పించినట్లు చెప్పుకున్న గత ప్రభుత్వం ఎంపికల్లో తీవ్ర అన్యాయాలకు పాల్పడిందన్నారు.పూర్తి అవినీతి,ఆశ్రిత పక్షపాతంతో వ్యవహరించిందన్నారు. విదేశీ విద్యాసంస్థల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు,పేలవమైన ర్యాంకున్న సంస్థల ఎంపికతో విద్యార్థులకు నాణ్యమై విద్యను అందించని దుస్థితి కొనసాగిందన్నారు.అరకొర సాయంగా ఎస్సీ,ఎస్టీలకు రూ.15లక్షలు,ఇతరులకు రూ.10లక్షలు ఇచ్చిందన్నారు. ఫీజుల చెల్లింపులో పెద్దఎత్తునబకాయిలును చంద్రబాబు ప్రభుత్వం పెట్టిందన్నారు. 2016-17విద్యావత్సరం నుంచి 3.326మంది విద్యార్థులకు సంబంధించిన రూ.318కోట్లు ఫీజులకు ఎగనామం పెట్టిందన్నారు. చంద్రబాబు ఈ దుశ్చర్య కారణంగా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారన్నారు.కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి రూ.6లక్షల లోపు వారికే అవకాశం కల్పించిందన్నారు.ఇప్పుడు తాము ఈ నిబంధనలు సడలించామన్నారు. కుటుంబ వార్షికాదాయాన్ని రూ.8లక్షలకు పెంచామన్నారు.తమ ప్రభుత్వం గతప్రభుత్వ విధానాలకు పూర్తి భిన్నంగా, గర్వంగా పారదర్శకంగా విదేశీ విద్యా దీవెనను అమలు చేస్తుందన్నారు.నాణ్యమైన విద్యకు అవకాశం కల్పిస్తూ ప్రపంచ విశ్వవిద్యాలయాల క్యూఎస్ ర్యాంకింగ్ ఆధారంగా 200ల నాణ్యమై విద్యను అందించిన యూనివర్శిటీలను ఎంపిక చేసామన్నారు.ప్రతిభకు పట్టం గడుతూ టాప్100క్యూస్ కలిగిన విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా ≫2



బంగారుపాళ్యంలో మాట్లాడుతున్న నారా లోకేష్

# లోకేష్‌ను అడ్డుకొన్న పోలీసులు

## ప్రచార వాహనం సీజ్

## టిడిపి కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట

## 2 గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్

**బంగారుపాళ్యం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం మండల కేంద్రం బంగారుపాళ్యంలో శుక్రవారం యువగళం పాదయాత్ర నిర్వహిస్తూ వచ్చిన జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను పోలీసులు అడ్డుకొన్నారు. ప్రచార వాహనానికి పోలీసుల అనుమతి లేదని, ఈ కూడలిలో నారా లోకేష్ మాట్లాడటానికి వీలులేదని పోలీసులు హుకుం ప్రదర్శించారు. ఆ సమయంలో పోలీసులకు తెలుగుదేశం కార్యకర్తల మధ్య వాగ్వివాదం, తోపులాట జరిగింది. ప్రచార వాహనంను సీజ్ చేయడానికి ప్రయత్నించిన పోలీసులపై టిడిపి కార్యకర్తలు దాడికి పూనుకొన్నారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 8వ రోజు మండలంలోని మొగిలి నుండి ప్రారంభించారు. సుమారు 10 కిమీ నడచి సాయంత్రం మండల కేంద్రం బంగారుపాళ్యంకు లోకేష్ చేరుకొన్నారు. తొలుత జామియా మసీదు సందర్శించి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన లోకేష్ అనంతరం బంగారుపాళ్యం నాలుగు రోడ్లకూడలికి చేరుకొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి ప్రచారరథం పైకివెళ్లి మాట్లాడటానికి ప్రయత్నించారు. ఆ సమయంలో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి మీరు మీ ప్రచార రథానికి అనుమతులు లేదని పేర్కొన్నారు. ఆ సమయంలో నారా లోకేష్, మాజీ మంత్రి అమరనాథరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తినాని, పలువురు టిడిపి నాయకులు పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డితో వాగ్వివాదంకు దిగారు. ఆ సమయంలో ≫2

# పార్లమెంటులో అదానీ తుఫాన్



- హిండెన్‌బర్గ్ కుంభకోణంపై చర్చకు పట్టుపట్టిన విపక్షాలు
- జెపిసి వేయాలంటూ నినాదాలు
- స్తంభించిన కార్యకలాపాలు
- నిరసనల మధ్య సోమవారానికి వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** పార్లమెంటు బడ్జెట్‌సమావేశాల్లో రెండోరోజు కూడా సభా కార్యక్రమాలకు విపక్షాలు ఆటంకం కలిగించాయి. అదాని హిండెన్‌బర్గ్ నివేదికలపై చర్చలుజరపాల్సిందేనని పట్టుబట్టాయి. ప్రస్తుతం స్టాక్‌మార్కెట్‌లో అదానిగ్రూప్ కంపెనీలపైనా దర్యాప్తులుజరపాలని పట్టుబట్టారు. ఉభయ సభలను వాయిదా అనంతరం ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. ప్రతిపక్ష సభ్యులు ఉభయసభల్లో వెల్‌లోనికి దూసుకువచ్చి మాకు జెపిసి కావాలి అంటూ నినాదాలుచేసారు. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సభ్యులు వెల్‌లోనికి దూసుకుని రావడం నిబంధనలకు వ్యతిరేకమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంతకుముందు ప్రీలంచ్ సమావేశంలోకూడా ఉభయసభలు మొదటి అర్ధభాగం వాయిదాపడ్డాయి. తర్వాత ప్రారంభించినప్పటికీ రాజ్యసభలో విపక్షాలు 15 నోటీసులు ఇచ్చాయి. 267 నిబంధన కింద ఆదాని గ్రూప్ హిండెన్‌బర్గ్ అంశాలపై సమగ్ర విచారణ జరపించాలని పట్టుబట్టాయి. ఈ ఆరునోటీసులు కాంగ్రెస్‌ఎంపిలు ఇచ్చారు. లోకసభలో సభా కార్యకలాపాలుకూడామధ్యాహ్నం రెండు గంటలవరకూ వాయిదాపడ్డాయి. కాంగ్రెస్ సభాపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే ఆధ్వర్యంలోని మొత్తం విపక్షాల కూటమి అదానిగ్రూప్‌పై విచారణ జరిపించాలని, జెపిసి లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని పట్టుబట్టాయి. శుక్రవారం కూడా విపక్షనేతలు మల్లిఖార్జున్‌ఖర్గే ఛాంబర్‌లో సమావేశం అయి సభల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అదాని గ్రూప్ స్టాక్ కుంభకోణంపై మరింతగా నిలదీయాలని కోరారు. గతనెల 31వ తేదీ ప్రారంభించిన బడ్జెట్‌సమావేశాలు ఏప్రిల్ ఆరవ తేదీవరకూ జరుగుతాయి. మొత్తం 66 రోజుల్లో 27 సార్లు సమావేశాలుంటాయి. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోనికి దూసుకువచ్చి మరీ నినాదాలుచేయడంతో పదేపదే సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తుండటంతో ఉభయసభలను సోమవారానికి వాయిదావేసారు.



**సుప్రీంకోర్టుకు అదాని వ్యవహారం**

దేశంలో ఇపుడు రెండేరెండు ప్రధాన సంఘటనలు కుదిపేస్తున్నాయి. ఒకటి ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ముడిపడి ఉన్న న్యూఢిల్లీ లిక్కర్‌స్కామ్‌కాగా ఇపుడు తాజాగా వెలుగులోకి వచ్చిన అదాని హిండెన్‌బర్గ్ వ్యవహారం రెండోదిగా ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికతో అదానిగ్రూప్ సంస్థలు గడచిన పదిరోజుల్లోనే 108 బిలియన్ డాలర్లు నష్టపోయింది. ప్రపంచ కుబేరుల జాబితాలో రెండోస్థానంనుంచి అదాని 21వ స్థానానికి పడిపోయారు. కేవలం పదిరోజుల్లోనే అంతా తారుమారై పోయింది. నివేదికను ఖండించిన అదాని తమ సంస్థపై చేసిన దాడి కాదని దేశంపై జరిగిన ≫2



కేంద్ర బడ్జెట్‌లో రైల్వేకు కేటాయించిన నిధుల వివరాలను వెల్లడిస్తున్న డిఆర్‌ఎం రమణారెడ్డి

# రాష్ట్రంలో రైల్వేకు రూ.8,406 కోట్లు

## కొత్తరైలు మార్గాలు, విద్యుద్దీకరణ, ఇతర సౌకర్యాల కోసం మంజూరు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** రాబోయే 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రూ.13,786.19 కోట్ల రూపాయల నిధులను కేటాయించారని గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వెంకటరమణారెడ్డి వెల్లడించారు. ఇది గత ఏడాదితో పోలి ్చతే 65 శాతం అధికం అని ఆయన అన్నారు. శుక్రవారం సాయంత్రం అదనపు డిఆర్‌ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, కీలక విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు సుదర్శన్‌రెడ్డి, తులసీరాం, కుందా ప్రదీప్ బాబు, రాజేంద్రప్రసాద్, పుష్పరాజ్,గంగరాజ్, డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ నెల 1న ప్రవేశ పెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్‌లో రైల్వే శాఖ రూ.2.41 లక్షల కోట్ల రూపాయల నిధులను కేటాయించిందన్నారు. ఈ కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాల్లోని తెలంగాణకు రూ.4,418కోట్లు,ఆంధ్రప్రదేశ్‌కు రూ.8,406కోట్లను మంజూరు చేసిందన్నారు.

**ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు:** డబ్లింగ్, ట్రిప్లింగ్, బైపాస్‌రైలుమార్గాలకు రూ.3,374.44కోట్లను మంజూరుచేశారు. నూతన రైలుమార్గాలకు రూ.819కోట్లు, విద్యుద్దీకరణకు రూ.588 ≫2

# ఐఎఎస్ అధికారులపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి హామీ పథకంబిల్లుల చెల్లింపులో ఐఏఎస్ అధికారులపై ఏపీ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.ఈ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారులు గోపాలకృష్ణ ద్వివేది.ఎస్ఎస్‌రావత్, దినేష్‌కుమార్ హైకోర్టుకు హాజరయ్యారు.ఇందులో ద్వివేది, రావత్ 70 కోర్టు ధిక్కరణ కేసుల్లో న్యాయస్థానానికి రావడంపై హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇన్ని కేసులు నమోదవవుతుంటే, కోర్టుఉత్తర్వులంటే అంత లెక్క లేని తనం ఎందుకని న్యాయస్థానం ప్రశ్నించింది. ఏమవుతుందిలే అనే బరితెగింపు వైఖరి ప్రదర్శిస్తే, ఊరుకుంటామనే భ్రమల్లో అధికారులు ఉండొద్దని కోర్టు హెచ్చరించింది. తరచు మిమ్మల్నే చూడటానికి న్యాయస్థానానికే చికాకు వేస్తోంది.దేశంలోకల్లా కోర్టు ధిక్కరణ కేసులు ఏపీలోనే ఎక్కువగా ఉన్నాయని హైకోర్టు కామెంట్ చేసింది.



శుక్రవారం హైదరాబాద్‌లో విశ్వనాథ్ అంతిమయాత్ర దృశ్యం

# 'కళా తపస్వి'కి కన్నీటి వీడ్కోలు

## అభిమాన జనసందోహం మధ్య విశ్వనాథ్ అంత్యక్రియలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** తెలుగు చిత్ర పరిశ్రమకు అద్భుతమైన చిత్రాలను అందించిన దిగ్గజ దర్శకుడు కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్ (93) ప్రస్తానం ముగిసింది.ఆయన భౌతికకాయానికి శుక్రవారం మధ్యాహ్నం పంజాగుట్ట శ్మశానవాటికలో బ్రాహ్మణ సాంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు పూర్తయ్యాయి.కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. విశ్వనాథ్ పార్థివదేహానికి ఆయన కుమారులిద్దరు నాగేంద్రనాథ్, రవీంద్రనాథ్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన కడసారి చూపు కోసం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సినీ ప్రముఖులు తరలివచ్చారు.

అంతకు ముందు ఫిలింనగర్‌లోని ఆయన నివాసం నుంచి పంజాగుట్ట శ్మశానవాటిక వరకు అంతిమ యాత్ర నిర్వహించారు. తెలుగు జాతి గర్వించదగ్గ దిగ్గజ దర్శకుడు కె.విశ్వనాథ్‌కు కడసారి వీడ్కోలు పలికేందుకు అభిమానులు భారీ సంఖ్యలో అంతిమ యాత్రలో పాల్గొన్నారు. కాగా, తెలుగు సినిమాకు ఒక స్థాయిలో నిలిపారు కళాతపస్వి ప్రముఖ దర్శకుడు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కె.విశ్వనాథ్. ఆయన మరణంతో ≫2

# 6 లక్షల లడ్డూల తయారీ

## తిరుమలలో రూ.50కోట్లతో అత్యాధునిక యాంత్రిక వ్యవస్థ

## భక్తుల అవసరాలకు తగినట్లుగా ఏర్పాట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిదర్శనార్థమ్ దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రోజు రోజుకూ రెట్టింపవుతుండటంతో, అందుకు తగ్గట్లు అవసరమైన గోవిందుని లడ్డూప్రసాదాలు తయారు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు దృష్టి పెట్టారు. తదనుగుణంగా లడ్డూ తయారీలో కీలకమైన బూందీ తయారుపోటులో 50కోట్ల రూపాయలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాల వ్యవస్థ అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రతిరోజూ 3.50లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. ఈ లడ్డూ ప్రసాదాల కోసం భక్తులునుంచి డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. అయితే అందుకు తగ్గట్లు ఉత్పత్తి జరగడంలేదు. తిరుమలకొండపై భక్తుల రద్దీ లక్షమంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్నారు. చాలావరకు లడ్డూప్రసాదాల కోసం భక్తులు లడ్డూవితరణ శాల వద్ద క్యూలలో నిలబడి తంటాలు పడుతున్నారు. ఏడుకొండల వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత,పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరుతుంటారు. ప్రస్తుతం టిటిడి అమలు చేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేలవరకు లడ్డూలు సరిపోతున్నాయి. ఇక మిగిలిన 2.70లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది.ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూ ప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు ఆలోచన చేశారు. గత ఏడాది 11.54కోట్ల వరకు లడ్డూలు విక్రయాలు జరిగాయంటే లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత అర్థమవుతుంది. ప్రతినెలా కూడా 20 లక్షల మంది నుంచి 22లక్షలమంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకుంటుండగా లడ్డూలఅమ్మకాలు మాత్రం కోటిపైనే ఉంటుంది. గోవిందుని దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు ఉత్పత్తిలో కీలకమైన బూందీ తయారీకి అధునాతన యంత్రపరికరాలు వినియోగించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులేస్తోంది. భక్తుల సంఖ్య లక్షమందికి పైగా పెరిగినా కోరినన్ని లడ్డూలు ఇచ్చే దిశగా కార్యా చరణ రూపొందిస్తోంది. ప్రస్తుతం 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తోబాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు ,వడలు 1500వరకు తయారుచేస్తున్నారు. ఈ ప్రసాదాల తయారీలో బూందీపోటులో సామర్థ్యంపెంచాలనే దిశగా ఆలోచన చేశారు. ఈ ఏడాది డిసెంబర్‌నాటికి ఈ సామర్థ్యంతో అత్యాధునిక యంత్రాల వ్యవస్థ అందుబాటులోకి తీసుకు వచ్చేవిధంగా ప్రణాళికలు రూపొందించారు. ≫2

# కృష్ణా జలాలపై తెలంగాణ పోరాటం

2లో



శుక్రవారం జగనన్న విదేశీ విద్యాదీవెన విద్యార్థుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేస్తున్న సీఎం జగన్

# ఇక జగనన్న విదేశీ విద్యాదీవెన

రూ.1.25 కోట్ల వరకు.మిగిలిన వారికి గరిష్టంగా రూ.1కోటి వరకు ఎంతైతే అంత 100% ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ అవకాశం కల్పించామన్నారు.100 తరువాత నుంచి 200 వరకు ర్యాంకులు పొందిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ.75లక్షల వరకు100% ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ అవకాశం కల్పించామన్నారు.ఇక మిగిలిన విద్యార్థులకు గరిష్టంగా రూ.50లక్షలు లేని పక్షంలో ట్యూషన్ ఫీజులో 50శాతం ఏదీ తక్కువైతే అది చెల్లించడం జరుగుతుందన్నారు.విదేశీ విశ్వ విద్యాలయానికి వెళ్ళే విద్యార్థులకు విమాన,వీసా ఛార్జీలు సైతం మన ప్రభుత్వం రీయింబర్స్ మెంట్ చేస్తోం దని తెలిపారు.విదేశాలకు వెళ్ళే విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకునేలా వారి చదువులు ఒక్కో మెట్టు ఎక్కే కొద్ది నాలుగు వాయిదాల్లో ఉపకారవేతనం మంజూరు చేస్తామన్నారు.ఇమ్మిగ్రేషన్ కార్డు(1-94) పొందిన విద్యార్థుల మొదటి వాయిదా, మొదటి సెమిస్టర్ ఫలితాలు అనంతరం రెండవ వాయిదా, 2వ సెమిస్టర్ ఫలితాలు విడుదలైన తరువాత 3వ వాయిదా, విజయవంతంగా 4వ సెమిస్టర్ పూర్తి చేసిన తరువాత మార్కులు జాబితా సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత చివరి విడతగా నాలుగవ వాయిదా చెల్లిస్తామన్నారు. తద్వారా శాచురేషన్ విధానంలో పూర్తి పారదర్శకంగా నిజమైన అర్హులందరికి లబ్ధి చేకూరుతుందన్నారు.రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు.దేశంలో మొదటి అత్యుత్తమ విశ్వ విద్యాలయాల్లో మన రాష్ట్ర యూనివర్సిటీలు ఉండాలన్నారు. ఆయా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు మేలు చేసే విధంగా ప్రమాణాలను పెరగడంతో పాటుగా,అన్ని మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు కార్యచరణను రూపొందించాలని ఉన్నత విద్యా శాఖాధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్థాయిలో తీర్చిదిద్దాలనా న్నరు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళే దిశగా అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు. కాకినాడ, అనంతపురం రెండు జెఎన్టీ యూ విశ్వవిద్యాలయాలు,ఆంధ్రా విశ్వవిద్యాలయం, ఎస్వీ యూనివర్సిటీ, పద్మావతి మహిళా యూనివర్సిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకువెళ్ళడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు.కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కూడా ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.గత ప్రభుత్వ హయంలో ట్రిపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లకు పైగా నిధులను మళ్ళించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 11 మెడికల్ కాలేజీలు మా త్రమే ఉన్నాయన్నారు. కొత్తగా 16 మెడికల్ కాలేజీలను తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన మెడికల్ సీట్లు సంఖ్య గణనీయంగా పెరగబోతుందన్నారు. ఆ కాలేజీల్లో 70శాతం సీట్లు కన్వీనరు కోటాలోను, మిగిలిన 30శాతం సీట్లు పేమెంటు కోటాలో ఉండే విధంగా ఆలోచన చేయాలన్నారు. సీట్ల సంఖ్య పెరుగుతుండటంతో పేద విద్యార్థులకు మరిన్ని సీట్లు అందుబాటులోకి వస్తాయన్నారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌పాషా,సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మెరుగు నాగార్జున,బీసీ సం క్షేమం,సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి ఏఎండీ ఇంతియాజ్, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రా రెడ్డి,కాపు సంక్షేమ అభి వృద్ధి కార్పోరేషన్ ఎండీ జి.రేఖారాణి ఇతర ఉన్నత తాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమం తరువాత సీఎం జగన్ అధికారులతో జగనన్నకు చెబుదాం కార్యక్రమం సన్నాహక కార్యక్ర మాలపై సమీక్షను నిర్వహించారు.జాతీయ సేవా పథకం కింద ఇటీవల భారత గణతంత్ర దినోత్స వాల్లో పాల్గొన్న,అవార్డులు పొందిన ఎన్ఎస్ఎస్ అధికారులు సీఎం జగన్‌ను కలిసారు.

# అనిల్! నీకు చేసింది మరచిపోయావా!

పరిస్థితుల వలన దూరంగా ఉంటున్నామనే తప్ప పూర్తిగా దూరం కాలేదని తెలిపారు. కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి జగన్మోహన్‌రెడ్డికి ద్రోహం చేశాడని, అది నీ బిడ్డలకు శాపంలా తగులుతుందని అన్నావని చెప్పారు. అనిల్ నీ నోటి నుంచి ఆ మాటలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా నువ్వు నన్ను విమర్శించవచ్చు కానీ నా బిడ్డలను ఎందుకు శపించావని బాధను వ్యక్తపరిచారు. నా బిడ్డలకు పెళ్లిళ్లు అయ్యాయి. వారు వేరే ఇంటి కోడళ్లుగా ఉన్నారు. అనిల్ ఆ విషయం మర్చిపోయావా వాళ్లని నాశనం అయిపోతారు అని ఎలా చెప్పావని నిలదీశారు. 2009లో 90 ఓట్లతో నువ్వు ఓడిపోతే నా బిడ్డలు భోజనం కూడా చేయలేదు.ఆ విషయం మరిచిపోయావా నా కుటుంబం నీ కుటుంబం అని నేను అనుకోలేదు.. ఇద్దరి కుటుంబం ఒక్కటేనని నేను అనుకున్నానని తెలియజేశారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నాపై ఎప్పుడూ ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఉండేవాడని అన్నావు, కానీ నీ మీద నేను ఎప్పుడూ ఎత్తుకు పై ఎత్తులు వేయలేదని స్పష్టంగా చెప్పారు. తమ్ముడు అనిల్ నిన్ను కార్పొరేటర్‌ను చేసింది ఎవరు ఆనం వివేకానందరెడ్డి కాదా, మరిచిపోయావా, మీకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించింది వివేకానందరెడ్డి కాదా అని గుర్తు చేశారు. నేను నీ కంటే సీనియర్ నాయకుడిగా ఉన్నా మీ ఎలక్షన్‌లో చీఫ్ ఎలక్షన్ ఏజెంటుగా పని చేశాను మర్చిపోయావా అని అన్నారు. 2009లోనువ్వు ఓడిపోతే నిన్ను నా భుజాన ఎత్తుకుని చిన్నవాడైనా అనిల్‌కుమార్ యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలని గొంతెత్తి అరిచానుకదా ఈ అన్నను ఎలా మరిచావా అని ప్రశ్నించారు. నువ్వు వివేకానందరెడ్డికి దూరంగా ఉండడమే కాకుండా ఓ సమావేశంలో ఆనం వాళ్ల ఇంటి మీదకు వెళ్తావని అన్నావుకదా ఈ విషయాన్ని గుర్తు చేశారు. ఆయన ఆనాడు మీకు కార్పొరేషన్ సీటు ఇవ్వకుంటే నువ్వు ఈ నాడు ఎమ్మెల్యేవి అయ్యేవాడివా అనిల్ అని సూటిగా ప్రశ్నించారు. కానీ నేను ఏనాడు జగన్మోహన్‌రెడ్డి ఇంటి మీదకు పోతానని అనలేదన్నారు. రెండు రోజులలో ఎన్నికలు ఉండగా పార్టీకి దూరం కాలేదు అనిల్..నేడు ఏడాది ఉండగా దూరమయ్యానని, దీనిని గర్వంగా చెప్పుకుంటానన్నారు.

# 6 లక్షల లడ్డూల తయారీ

శుక్రవారం తిరుమలలో జరిగిన డయల్ యువర్ ఇఓ కార్యక్రమంలోనూ ఇఓ ఏవి ధర్మారెడ్డి ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న ప్రత్యేకత, పవిత్రతతో 2014 లో పేటెంట్ హక్కులు కూడా టిటిడి పొందింది. దీంతో శ్రీవారి లడ్డూలను ఇంకెక్కడా బయట తయారు చేయడానికి వీల్లేదు. లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు. దానికంటే ముందే ఆలయానికి సమీపంలో ఉన్న బూందీపోటులో కిలోల కొద్దీ బూందీ తయారీకి పోటు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు. భక్తుల రద్దీ పెరిగే ప్రత్యేక రోజుల్లో, వారాంతపుసెలవు రోజుల్లో లడ్డూలు భక్తులకు కోరినన్ని విక్రయించడంలో టిటిడి కొంత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునిపోటులో అధునాతన యంత్రాలు వినియోగించడం వల్ల బూందీ మిశ్రమంతయారీ పెరిగి, 6లక్షల వరకులడ్డూలుతయారుచేసే సామర్థ్యంవస్తుంది. టిటిడి వార్షికఆదాయం 3వేలకోట్ల రూపాయ లపై గానేఉన్నా లడ్డూప్రసాదాలవిక్రయాలద్వారా రూ.500కోట్ల పైగానే సమకూర్చుకునే దిశగా చూస్తున్నారు.

# రాష్ట్రంలో రైల్వేకు రూ.8,406 కోట్లు

కోట్లు, రైలు భద్రతకై రూ.768.14కోట్లు, రైలు మార్గాల పునరుద్దరణకై రూ.1,360 కోట్లు, టిసిఎఎస్‌కై రూ.68.34కోట్ల చొప్పున మంజూరుచేశారు.అలాగే నడికూడి-శ్రీకాళహస్తి నూతన రైలు మార్గానికి రూ.202 కోట్లు,గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలుమార్గానికి రూ.980కోట్లు, గుత్తి-ధర్మవరం డబ్లింగ్ రైలు మార్గానికి రూ.90.6కోట్లు, ధర్మవరం-పాకాల-కాట్పాడి డబ్లింగ్ ప్రాజెక్టుకై రూ.40కోట్లు అకోల-డోన్ డబ్లింగ్‌కై రూ.60 కోట్లు,విజయవాడ, ఖాజీపేట, రేణిగుంట,వాడి,గుత్తి బైపాస్ రైలుమార్గాలకు రూ.383.12కోట్లను మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా మిషన్ ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టులో భాగంగారూ.588కోట్లు మంజూరు చేసిందన్నారు. మన్మాడ్-ముద్ఖేడ్-డోన్ మార్గంలో విద్యుదీకరణకై రూ.315.6కోట్లు, ఆంధ్రప్రదేశ్‌లో 72, తెలంగాణ రాష్ట్రంలో 39 రైల్వేస్టేషన్లను రూ.555కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నామని, వీటితోపాటు జోన్ పరిధిలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికై రూ.215కోట్లు, ట్రాఫిక్ సదుపాయాలకై రూ.204కోట్లు, ఖాజీపేట పిరియాడికల్ ఓవార్హాలింగ్ వర్క్‌షాపుకై రూ.160కోట్లు, అధికరద్దీగల రైలు మార్గాలలో స్వర్ణచతుర్భుజి స్వర్ణ వికర్ణీ ప్రాజెక్టులో భాగంగా ఆర్ఓబి, ఆర్‌యుబిల నిర్మాణాలకై రూ.200ల కోట్లు, చెర్లపల్లి సెటిలైట్ టెర్మినల్ అభివృద్ధికి రూ.82కోట్లు, కర్నూలులోని రైలు బోగీల మరమ్మత్తుల కర్మాగారానికి రూ.125కోట్లు, తిరుచానూరు రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.8.5కోట్లు, అవసరమైన రైల్వే స్టేషన్లలో ప్లాట్ ఫాంలో ఎత్తు పెంపు, ఎఫ్ఓబి నిర్మాతలకు రూ.53.43 కోట్లు, గుంతకల్లు రైల్వే విద్యుత్ లోకో షెడ్ అభివృద్ధి పనులకై రూ.5.6 కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు.



శుక్రవారం హైదరాబాద్‌లో విశ్వనాథ్ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి తలసాని,చిరంజీవి తదితరులు

# 'కళా తపస్వి'కి కన్నీటి వీడ్కోలు

సినీ పరిశ్రమ ఒక్కసారిగా మూగబోయింది. ఆయన ఎన్నో అద్భుత చిత్రాలను తెరకెక్కించి సినీ ప్రియుల మదిలో చెరగని ముద్రను వేశారు. లోతైన మాటలు, వీనుల విందైన సంగీతంతో ఆయన తెరచెక్కించే చిత్రాలు ప్రతి సినీ ప్రియుల మదిలో చెరగని ముద్రను వేశారు. కళలకు జీవం పోస్తూ ఆయన తీసిన చిత్రాలు అజరామరం. అందులోనూ ఆయన రచించి, తెరకెక్కించిన 'శంకరాభరణం, సప్తపది, స్వాతిముత్యం, సూత్రధారులు, స్వరాభిషేకం' ఈ ఐదు చిత్రాలు అంతటా ప్రాచుర్యం సొంతం చేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం ఈఐదు చిత్రాలకు జాతీయ అవార్డులను అందించింది. ఆయన ప్రతి సినిమాలో సంస్కృతి, సంప్రదాయాలకు, కళలకు పెద్దపీట వేశారు. ఎన్నో చిత్రాల్లో నటించారు.

**పార్థివదేహానికి ప్రముఖుల నివాళులు..**

కళాతపస్వి విశ్వనాథ్ మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్థివదేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. మెగాస్టార్ చిరంజీవి, నిర్మాతలు అల్లు అరవింద్, దగ్గుబాటి సురేష్ బాబులు విశ్వనాథ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, సినీనటులు రాజశేఖర్ కోటాశ్రీనివాసరావు, చంద్రమోహన్, మురళీమోహన్,ఆర్.నారాయణమూర్తి,దర్శకుడు బోయపాటి, శేఖర్ కమ్ముల తదితరులు నివాళులర్పించారు.

**అపురూప కళాఖండాలు సృష్టించి, ఇంటిల్లిపాది చూసే సిని**

**మాలను తీశారు: వెంకయ్యనాయుడు**

'విశ్వనాథ్‌పరమదించడం చాలా విచారకరం. ఆయనకు నేనుఅభిమానిని. ఎన్నో అపురూప కళాఖండాలు సృష్టించి ప్రజలకు అందించారు. సమాజంలో మార్పును సృష్టిస్తూ ఎన్నో అధ్భుతమైన సినిమాలు ఆయన తీశారు.అస్లీలత, అసభ్యతకు తావు లేకుండా ఇంటిల్లిపాది చూసే సినిమాలను తీశారు విశ్వనాథ్' అన్నారు.

**సమాజానికి చక్కని సందేశం అందించారు: మంత్రి తలసాని:** "విశ్వనాథ్‌గారు తీసిన చిత్రాల ద్వారా సమాజానికి చక్కని సందేశం అందించారు. ఆయన సినిమాలు చాలా మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయి. ఇండస్ట్రీలో ఎన్నో జానర్ల సినిమాలొచ్చాయి కానీ..విశ్వనాథ్ గారు తీసిన సినిమాలు ప్రత్యేకం. ఆయన సంస్కృతి, సంప్రదాయాలపై ఆయనకు మంచి పట్టుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ఆయనది ప్రత్యేక స్థానం. ఆయన లేని లోటు తీరనిది" అన్నారు.

**ఆయన సినిమాలు యువదర్శకులకు గ్రంథాలయాలు: చిరంజీవి**

'విశ్వనాథ్ దర్శకత్వంలో నేను ఎంతో నేర్చుకున్నా. ఆయన సినిమాలు యువదర్శకునికి గ్రంథాలయాలు. ఆయన నాకు పితృసమానం. ఆయనతో నాకు పరిచయం ఏర్పడటం దేవుడు ఇచ్చిన వరం. ఇంద్ర సినిమా వారణాసిలో షూటింగ్ అయ్యే టైంలో నా పక్కనే ఉన్నాడు. ఈరోజు శంకరాభరణం సినిమా రిలీజ్ అయింది. అదే రోజు ఆయన మనకి దూరం అయ్యాడు".

# లోకేష్‌ను అడ్డుకొన్న పోలీసులు

పోలీసులు టిడిపి కార్య కర్తల మధ్యతోపులాట చోటు చేసుకొంది. మీ ప్రచార వాహనానికి ఎలాంటి అనుమతులు ఇచ్చేది లేదని డిఎస్పీ ఖరాఖండిగా పేర్కొనడంతో కూడలి ప్రక్కన వున్న ఓ నివాస గృహం పైకి వెళ్లి నారా లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రసంగం అనంతరం నారా లోకేష్ ఆ ఇంటి పైనుండి కిందికి రావడానికి ప్రయత్నించారు. కానీ అప్పటికే ప్రచార రథంను సీజ్ చేయడానికి పోలీసులు వాహనాన్ని చుట్టుముట్టారు. ఆ సమయంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి మా లోకేష్ ప్రచార రథం నుండి ప్రసంగించలేదని, నివాస గృహం పైనుండి ప్రసంగించారని ఎందుకు వాహనంను సీజ్ చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. ప్రచార రథంను సీజ్ చేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో పోలీసులు, కార్యక్తల మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంలో కార్యకర్తలు పోలీసులపై దాడి చేయడానికి ప్రయత్నించారు. నివాస గృహంపైన వున్న నారా లోకేష్, మాజీ మంత్రి అమరనాథరెడ్డిలు కార్యకర్తలను సుముదాయించే ప్రయత్నం చేశారు. చివరకు అతికష్టం మీద నారా లోకేష్ నివాస గృహం పైనుండి కిందికి దిగి మళ్ళీ పాదయాత్రకు పూనుకొన్నారు. ఆ సమయంలో ప్రచార వాహనంను కచ్చితంగా సీజ్ చేస్తున్నామని డిఎస్పీ సుధాకర్‌రెడ్డి టిడిపి నాయకులను హెచ్చరించారు. తిరిగి పోలీసులు, టిడిపి కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం, తోపులాటలు చోటు చేసుకొన్నాయి. వాహనంను సీజ్ చేయరాదంటూ కార్యకర్తలు వాహనం ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. చివరికి ప్రచార వాహనంను అక్కడే వదలిపెట్టి నారా లోకేష్ పాదయాత్రగా తగ్గవారిపల్లి, కొత్తపల్లి, కరిడివారిపల్లి, వజ్రాలపురం విడిది కేంద్రం వరకు చేరుకొన్నారు. సుమారు 2 గంటల పాటు బంగారుపాళ్యంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఒక సమయంలో పోలీసులు, కార్యకర్తలకు మధ్య జరుగుతున్న తోపులాట, వాగ్వివాదం భయాందోళకు గురి చేసింది.

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:03/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 923856
2nd Prize Rs.7000/- 79614
3rd Prize Rs.3500/-
11613 11866 33624 43732 47511
51110 70069 80245 94565 95749
4th Prize Rs.200/-
1783 1970 2181 2499 3306 3955 4572
5051 6737 9198
5th Prize Rs.100/-
2212 4881 6231 6867 7623 7643 8423
8812 9482 9953
6th Prize Rs.50/-
0027 1431 3432 4529 5657 6904 8421
0047 1476 3461 4622 5667 6996 9102
0072 1718 3613 4627 5740 7056 9164
0146 1743 3708 5033 5911 7075 9266
0202 1967 3787 5095 6224 7248 9351
0209 2026 3949 5119 6305 7737 9520
0246 2214 3950 5137 6316 7752 9592
0390 2413 3984 5159 6536 7852 9616
0544 2678 4162 5166 6592 7908 9637
0565 2805 4163 5338 6640 8040 9660
0786 2865 4187 5360 6674 8159
0957 3160 4301 5399 6676 8220
1069 3170 4340 5429 6732 8239
1133 3309 4341 5496 6759 8324
1265 3418 4369 5539 6826 8419

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 796845
2nd Prize Rs.7000/- 96359
3rd Prize Rs.3500/-
01760 23954 27491 29573 60636
68285 71075 77567 83980 86691
4th Prize Rs.200/-
1132 2327 3391 3756 4148 4495 5968
9272 9839 9869
5th Prize Rs.100/-
0100 1026 1315 3187 4815 5414 8175
8248 8604 9807
6th Prize Rs.50/-
0000 1736 2881 4398 5846 7659 9186
0003 1874 2913 4454 5875 7680 9247
0250 1984 2927 4461 6233 7692 9254
0267 2121 2967 4692 6363 7781 9294
0289 2168 2983 4803 6776 7971 9383
0383 2235 3030 5078 6824 7977 9491
0437 2395 3764 5158 6958 8030 9603
0958 2410 3862 5198 7141 8050 9826
1062 2425 4106 5225 7316 8061 9910
1081 2558 4113 5250 7324 8103 9927
1115 2564 4209 5292 7329 8315
1133 2624 4256 5561 7330 8348
1242 2641 4295 5583 7416 8363
1601 2688 4303 5639 7583 8391
1624 2771 4341 5762 7637 9110

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:03/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 329974
2nd Prize Rs.7000/- 83531
3rd Prize Rs.3500/-
00243 14803 27651 46388 55439
61404 63358 77007 77722 92887
4th Prize Rs.200/-
0615 1300 1934 2150 4129 4310 4504
4540 4751 9952
5th Prize Rs.100/-
0710 1601 2718 3149 3599 4130 4471
7731 7895 8267
6th Prize Rs.50/-
0100 1399 2921 4639 5910 7041 9061
0138 1469 2953 4687 6011 7066 9160
0148 1520 2958 4722 6130 7124 9366
0287 1525 2967 4808 6190 7128 9376
0302 1566 2986 4859 6325 7180 9468
0328 1637 3007 5044 6351 7277 9508
0447 1646 3656 5055 6446 7348 9555
0554 1753 3729 5378 6477 7363 9676
0557 1760 3758 5404 6486 7424 9715
0720 1883 3926 5507 6491 7541 9936
0800 1899 4037 5521 6559 8061
1140 2236 4340 5728 6652 8166
1264 2476 4377 5729 6938 8232
1285 2564 4524 5745 6953 8444
1341 2692 4591 5792 7012 8477

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 843237
2nd Prize Rs.7000/- 91770
3rd Prize Rs.3500/-
04009 16264 17685 32690 42540
60973 67607 79391 92692 98916
4th Prize Rs.200/-
0233 0284 0789 0917 1561 3820 7882
8395 9607 9958
5th Prize Rs.100/-
1193 2122 2820 4096 5577 5881 6390
7898 8079 9106
6th Prize Rs.50/-
0119 1376 3322 4780 6387 7714 9011
0146 1389 3428 4852 6397 7796 9240
0241 1418 3475 4944 6488 8014 9320
0352 1661 3510 5202 6527 8083 9452
0487 1727 3641 5217 6595 8116 9461
0494 1762 3744 5227 6599 8118 9470
0558 1802 3796 5501 6666 8137 9538
0586 1893 3984 5672 6939 8192 9609
0660 2341 4092 5722 6967 8351 9832
0812 2466 4135 5733 7054 8435 9949
0987 2589 4265 5832 7061 8801
1104 2774 4362 5906 7170 8821
1141 2842 4581 6043 7269 8842
1216 3203 4595 6103 7491 8873
1257 3294 4735 6175 7624 8895

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:03/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 518389
2nd Prize Rs.7000/- 14295
3rd Prize Rs.3500/-
15016 17065 20446 36996 57349
63873 71583 79943 86715 87827
4th Prize Rs.200/-
0192 0275 3052 4648 4992 6138 6846
8582 9285 9332
5th Prize Rs.100/-
0055 2537 3230 4508 4805 5731 6117
7661 8449 8540
6th Prize Rs.50/-
0205 2175 3645 5030 6169 7452 9146
0282 2242 3680 5040 6180 7834 9227
0402 2382 3885 5064 6330 7878 9273
0451 2433 3894 5121 6370 7916 9425
0853 2504 3952 5185 6417 7965 9514
0868 2727 4019 5240 6472 8029 9549
1101 2769 4071 5269 6768 8238 9651
1251 2848 4084 5307 6865 8404 9670
1507 2934 4147 5421 7027 8486 9901
1728 2936 4211 5666 7159 8569 9907
1812 3239 4372 5714 7184 8630
1847 3303 4457 5733 7197 8751
1856 3401 4660 5782 7362 8912
1969 3562 4856 5813 7365 8940
2128 3569 4859 5860 7420 9104

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 173218
2nd Prize Rs.7000/- 90495
3rd Prize Rs.3500/-
16951 28523 30822 36178 39921
39960 40557 63732 65823 84396
4th Prize Rs.200/-
0858 2233 2529 3705 4071 4879 5728
7824 8586 9706
5th Prize Rs.100/-
0274 1948 3261 3680 4632 7356 7927
8016 8225 9973
6th Prize Rs.50/-
0277 1793 2993 4304 5658 8009 8975
0316 1810 2998 4327 5698 8014 9139
0636 1841 3090 4343 5852 8141 9233
0705 2075 3195 4436 5868 8177 9276
0819 2110 3228 4452 5954 8386 9552
1031 2154 3481 4456 6019 8468 9580
1324 2155 3530 4698 6409 8495 9717
1483 2173 3547 4734 6454 8587 9718
1504 2230 3603 4765 6466 8644 9771
1583 2549 3694 4881 6862 8659 9919
1613 2685 4038 4903 6968 8670
1671 2690 4042 5297 7101 8787
1694 2909 4087 5327 7481 8813
1727 2923 4152 5452 7516 8845
1779 2943 4302 5649 7860 8885

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:03/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 968520
2nd Prize Rs.7000/- 39017
3rd Prize Rs.3500/-
09698 14492 31649 37763 41651
47663 48990 57356 66970 83834
4th Prize Rs.200/-
0308 0380 1485 2379 3148 3707 7038
8845 9446 9892
5th Prize Rs.100/-
0125 1147 1636 1830 2386 2648 3668
4715 7125 7336
6th Prize Rs.50/-
0047 2118 3919 5499 6717 8264 9087
0145 2220 3999 5510 6847 8290 9107
0164 2299 4115 5607 7101 8296 9159
0487 2462 4247 5616 7206 8342 9201
0524 2473 4355 5628 7335 8396 9319
0547 2707 4491 5656 7389 8412 9395
0777 2881 4696 5930 7417 8502 9463
0996 2910 4714 5962 7462 8566 9761
0999 3094 4861 5985 7569 8613 9819
1287 3363 5176 6103 7790 8702 9962
1580 3414 5316 6345 7935 8714
1664 3586 5397 6378 7939 8794
1776 3627 5454 6443 7961 8855
1991 3748 5467 6447 7971 8870
2081 3852 5493 6686 8002 8898

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 489341
2nd Prize Rs.7000/- 13881
3rd Prize Rs.3500/-
07522 13201 23564 35835 44794
58449 64103 70270 83010 99038
4th Prize Rs.200/-
0352 1355 3090 3119 5027 6326 8897
9537 9556 9935
5th Prize Rs.100/-
2819 5463 5485 6524 6839 7980 8680
8695 8919 9235
6th Prize Rs.50/-
0456 1338 2836 4562 5977 7486 9141
0491 1358 2946 4660 6037 7667 9423
0511 1403 3002 4816 6059 7708 9447
0539 1507 3215 5199 6102 7820 9540
0599 1544 3304 5282 6140 7876 9581
0738 1548 3719 5318 6207 7962 9766
0739 1585 3799 5319 6287 8562 9770
0816 2180 3816 5353 6342 8599 9787
0897 2183 3896 5486 6389 8703 9958
0992 2297 4210 5532 6508 8772 9977
1119 2402 4241 5556 6659 8774
1196 2499 4386 5667 6701 8807
1198 2702 4492 5672 7274 8862
1219 2736 4529 5684 7394 8956
1313 2789 4530 5688 7455 9105

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:03/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 629947
2nd Prize Rs.7000/- 38737
3rd Prize Rs.3500/-
00386 37572 44492 49377 61031
67929 94285 97140 97413 98014
4th Prize Rs.200/-
0189 2584 4180 4286 6660 7220 7760
8375 8399 9880
5th Prize Rs.100/-
1274 1657 1863 4172 4593 5114 7486
9311 9457 9876
6th Prize Rs.50/-
0056 1429 2978 4107 6091 7451 9504
0261 1615 3170 4139 6454 7772 9512
0285 1686 3229 4435 6487 7780 9545
0370 1710 3245 4538 6519 8144 9617
0407 2097 3423 4796 6553 8387 9646
0639 2228 3536 4854 6609 8890 9686
0730 2261 3759 5017 6661 8961 9755
0816 2268 3802 5442 6792 8974 9861
0898 2372 3911 5449 6818 9016 9927
0952 2381 3927 5451 6821 9140 9996
0969 2651 3937 5700 7167 9167
1156 2706 3956 5823 7183 9246
1191 2785 4021 5838 7214 9345
1380 2796 4065 5961 7248 9452
1385 2848 4099 6078 7259 9475

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 432189
2nd Prize Rs.7000/- 76419
3rd Prize Rs.3500/-
00272 04953 19310 19644 20147
22257 73928 86482 90815 90982
4th Prize Rs.200/-
0003 1306 3289 3898 4664 7229 7492
8803 9509 9563
5th Prize Rs.100/-
0579 0604 1359 1381 4008 4051 4151
5032 7135 7683
6th Prize Rs.50/-
0091 1616 2853 4935 6370 7628 8869
0107 1686 3010 5080 6384 7836 9037
0233 1699 3053 5330 6391 7993 9049
0320 1756 3122 5356 6407 8021 9237
0410 1852 3192 5422 6490 8035 9255
0518 1891 3241 5497 6510 8037 9274
0731 1938 3347 5501 6721 8074 9397
0767 2054 3360 5514 6838 8172 9564
0871 2090 3591 5858 6867 8199 9743
0923 2318 3606 5889 6893 8274 9841
0961 2462 3802 5965 7223 8302
1024 2557 3945 6060 7417 8345
1046 2615 4086 6109 7465 8474
1392 2818 4580 6195 7474 8772
1601 2850 4616 6316 7584 8831

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:03/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 351652
2nd Prize Rs.7000/- 73845
3rd Prize Rs.3500/-
16611 27118 38235 38747 49442
51141 62519 73714 84976 95592
4th Prize Rs.200/-
0600 0737 1832 2026 4282 6076 7237
8852 9411 9670
5th Prize Rs.100/-
0523 2722 2935 4491 6403 6556 6573
7050 8609 9414
6th Prize Rs.50/-
0095 1925 3293 5033 6499 7655 9227
0201 1926 3427 5307 6557 7746 9432
0337 1955 3449 5385 6643 7829 9470
0713 2149 3588 5666 6665 7894 9506
0748 2355 3784 5694 6776 7895 9556
0765 2356 3873 5881 7147 7968 9641
0837 2371 3965 5905 7177 8262 9676
1021 2467 4130 5962 7246 8293 9718
1143 2567 4155 6089 7282 8336 9851
1201 2615 4324 6201 7487 8507 9922
1383 2823 4469 6233 7506 8586
1436 2837 4688 6328 7509 8611
1577 2878 4846 6401 7559 8832
1681 2880 4852 6411 7570 9053
1762 3103 4956 6467 7624 9168

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 315940
2nd Prize Rs.7000/- 48973
3rd Prize Rs.3500/-
15147 26728 37768 48184 59303
59956 61862 72980 83832 94623
4th Prize Rs.200/-
2233 2369 4491 4638 5194 5942 6920
8406 8798 9431
5th Prize Rs.100/-
2070 3049 3627 4399 5791 6020 6435
6680 9455 9467
6th Prize Rs.50/-
0020 1597 2900 4287 5722 7144 9092
0031 1627 2902 4324 5754 7225 9233
0195 1806 2912 4340 6138 7279 9256
0224 2179 2968 4366 6203 7781 9331
0250 2202 3028 4397 6213 7787 9475
0258 2305 3179 4486 6335 8031 9619
0327 2354 3184 4541 6485 8068 9716
0354 2489 3266 4655 6505 8095 9748
0502 2550 3320 4688 6747 8313 9786
0719 2605 3424 4948 6864 8438 9950
0738 2701 3565 5029 6902 8788
0819 2744 3783 5056 6990 8856
0899 2798 3894 5121 7015 8971
1094 2853 3952 5145 7082 9015
1472 2881 4202 5376 7126 9089

# అదానీ తుఫాన్

దాడి అన్నారు. అయితే అదానిగ్రూప్ 413 పేజీల స్పందనను హిండెన్‌బర్గ్ తిప్పికొట్టింది. జాతీయవాదంపేరుతోచేసిన మోసాన్ని దాచలేరని వెల్లడించింది. ఈ క్రమంలో హిండెన్‌బర్గ్‌పై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని అదానిగ్రూప్ ప్రకటించింది. ఇపుడు అదాని హిండెన్‌బర్గ్ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. అమెరికాకు చెందిన నాథన్ ఆండర్సన్ నేతృత్వంలోని హిండెన్‌బర్గ్‌కు వ్యతిరేకంగా న్యాయవాది ఎంఎల్‌శర్మ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసారు. భారత్‌లోని సంస్థలపైనా దర్యాప్తుచేయించాలనికోరారు. హిండెన్‌బర్గ్ సంస్థ అధికారులు కలిసి అమాయకులైన ఇన్వెస్టర్లను దోపిడీచేస్తున్నారని, కల్పిత కథలతో అదానిగ్రూప్‌స్టాక్స్ కుప్పకూలేలా చేస్తున్నారని ఆరోపించారు. హిండెన్‌బర్గ్ అధినేత నాథన్ అండర్సన్ భారత్‌లోని ఆయన సంస్థలపైనా దర్యాప్తు జరిపించాలని కోరారు. లక్షలాదిమంది అమాయక ఇన్వెస్టర్లను మోసంచేస్తున్నందున ఆండర్సన్‌తోపాటు ఆతనిభాగస్వాములపై కేసునమోదుచేయాలని పిటిషనర్‌కోర్టును అభ్యర్థించారు. హిండెన్‌బర్గ్‌నివేదిక తర్వాత అదానిగ్రూప్‌షేర్లు భారీగాపడిపోయి ఇన్వెస్టర్లు కోట్లాదిరూపాయలు నష్టపోయారు. స్టాక్ ప్రైస్‌లో భారీగా నష్టపోయిన ఇన్వెస్టర్లకు పరిహారం ఇప్పించాలని కోర్టును కోరారు. పిటిషనర్ న్యాయవాది ఎంఎల్‌శర్మ అమాయకుల భవిష్యత్తుపై ఆధారపడిన తీర్పునేపథ్యంలో తక్షణ విచారణచేపట్టాలని కోరారు.

## వారం - వర్జ్యం

4-2-2023 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం

చతుర్దశి రా.08-50; పునర్వసు ఉ.09-06

వర్జ్యం సా.05-59 ల 07-45

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# కృష్ణా జలాలపై తెలంగాణ పోరాటం

## నదీ జలాల్లో న్యాయమైన వాటా తేల్చాలని డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి3:** కృష్ణా నదీ జలాల వివాదాన్ని పరిష్కరించాల్సిన కేంద్రం మరో కొత్త వివాదానికి తెరతీసింది. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి కృష్ణా నదీ వాటా తేల్చాలని తెలంగాణ ప్రభుత్వం 2014 నంచి ఆందోళన చేస్తున్నా స్పందించని కేంద్రం కొత్త కృష్ణా ట్రిబ్యునల్ ఏర్పాటుపై కీలక పరిణామాన్ని తెరపైకి తెచ్చింది. ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలా? వద్దా? అనే దానిపై అభిప్రాయం తెలిపేందుకు అటార్నీ జనరల్ వెంకటరమణి నిరాకరించారు. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై గతంలోనే ఏజీ అభిప్రాయాన్ని కేంద్రం కోరింది. అయితే, ఏజీగా ఆయన బాధ్యతలు చేపట్టక ముందు.... సీనియన్ న్యాయవాదిగా ఏపీ ప్రభుత్వం తరపున కొన్ని కేసుల్లో హాజరైనందున తన అభిప్రాయాన్ని చెప్పలేనని స్పష్టం చేశారు. దీంతో ఆ ఫైల్‌ను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు కేంద్రం పంపింది. రాష్ట్ర విభజన తర్వాత... తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీకి కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఆ తర్వాతే బ్రిజెష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును నోటిపై చేయాలంటూ సుప్రీంకోర్టులో తెలంగాణ పిటీషన్ దాఖలు చేసింది. తెలంగాణ పిటీషన్‌ను ఉపసంహరించుకుంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రం పలుమార్లు పేర్కొంది. కేంద్రం హామీ మేరకు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌ను తెలంగాణ ఉపసంహరించుకుంది. కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని తొలుత కేంద్ర న్యాయశాఖ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఉన్న బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌తోనే విచారిస్తే సరిపోతుందని అభిప్రాయపడింది. దీనిపై అటార్నీ జనరల్ అభిప్రాయం ప్రకారం ముందుకెళ్లాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ ఏజీ అభిప్రాయాన్ని కోరింది. ఇందుకు ఏజీ విముఖత చూపడంతో ఆ ఫైల్‌ను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు కేంద్రం పంపింది. తుషార్ మెహతా అభిప్రాయం తర్వాత కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుపై కేంద్రం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. తుషార్ మెహతా నిర్ణయం కీలకంగా మారనుంది. కృష్ణా నదీ పరివాహక ప్రాంతం అధికంగా ఉన్న తెలంగాణ నదీ జలాల్లో న్యాయమైన వాటా కావాలని ఇప్పటికే కృష్ణా నదీ జలాల యాజమాన్య బోర్డు ముందు తెలంగాణ ప్రభుత్వం సమర్థవంతమైన వాదనలు వినిపించింది. బోర్డు జాప్యం చేస్తే న్యాయ పోరాటం తప్పదని హెచ్చరించింది. తెలంగాణకు 299 టిఎంసీలు,ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంసీల నీటి వాటాను అంగీకార యోగ్యం కాదని కనీసం 50శాతం వాటాను తెలంగాణకు కేటాయించాలని నీటిపారుదల శాఖ డిమాండ్ చేసింది. కృష్ణా నదీ జలాల్లో న్యాయమైన వాటా కోసం న్యాయ పోరాటానికి మరోసారి సిద్ధం అవుతున్నట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ కేంద్రాన్ని హెచ్చరించింది. ఇప్పటికైనా కేంద్రం స్పందించి కృష్ణా నదీ జలాల వాటా తేల్చాలని నీటిపారుదల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ కేంద్ర జలశక్తిశాఖకు లేఖ రాసినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని నీటిపారుదల శాఖ అధికారులు ప్రశ్నిస్తున్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** ప్రముఖులతో పరిచయం. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**కన్య:** సాహితీ మిత్రులను కలుసుకుంటారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** శారీరక, మానసిక అలసట ఉంటుంది. విలువైన వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**మకరం:** భూ తగాదాలు మరింత తీవ్రం. వాక్చాతుర్యంలో పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. స్త్రీలకు స్థిరాస్తి యోగం.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు లభిస్తాయి. వ్యవసాయ భూమి కొనుగోలు చేసే సూచన.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఆలయంలో తోపులాటను నియంత్రించండి

## తిరుమలలో క్షురకులు, అర్చకులు డబ్బులు అడుగుతున్నారు

## ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్ల బుకింగ్ ఇబ్బందిగా ఉంది

## 'డయల్ యువర్ ఇఒ'కు ఫిర్యాదులు



**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:**దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఆలయంలోనికి చేరుకున్న భక్తులకు ఆలయంలో తోపులాట ఎక్కువగా ఉందని భక్తులు ఫిర్యాదు చేశారు. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ భక్తులు,కల్యాణోత్సవం సేవ భక్తులు,సర్వదర్శనం టైమ్‌స్లాట్ భక్తులను అందరినీ పడికావలి నుంచి క్యూలైన్లలో కలిపేస్తుండటంతో బంగారువాకిలి చివరకు జయవిజయుల వరకు తోపులాట తప్పడంలేదని తెలిపారు. క్షణకాలంపాటు వెంకన్నను దర్శించుకుని తిరిగి వెలుపలకు వచ్చే భక్తులకు తోపులాట ఇబ్బందికరంగా ఉందని హైదరాబాద్‌నుంచి సరిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నలకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానమిస్తూఆలయంలోపల వెండివాకిలి వద్ద ఇరుకుగా ఉండటంతో లోపలకు,వెలుపలకు వచ్చే భక్తులతో కొంత సమస్య ఎదురవుతోందని,తోపులాట లేకుండాతగిన చర్యలు తీసుంటామని తెలిపారు. కాకినాడనుంచి రత్నం మాట్లాడుతూ గోవిందుని దర్శనార్థం గతనెలలో వచ్చామని, తిరుపతి శ్రీనివాసంలో దిగాము.స్నానపు గదుల వద్ద డబ్బులు అడుగుతున్నారు. ఇక్కడ తమిళ సాంప్రదాయంలో సాంబార్ అన్నం కాకుండా తెలుగు సాంప్రదాయంలో భోజనాలు వడ్డించాలని కోరారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ టిటిడిలో ఎక్కడా ఎవరికీ డబ్బులు ఇవ్వరాదని, అందరికీ ప్రతినెలా వేతనాలు అందజేస్తున్నామన్నారు. తిరుమలలో ప్రతిరోజూ లక్షమందికి వడ్డిస్తున్న అన్నప్రసాదాలు ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా అందిస్తున్నామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. దేశం నలుమూలల నుంచి 29మంది భక్తులు ఫోన్‌ద్వారా తమ సూచనలు, సలహాలతో బాటు ఎదురైన సమస్యలపై ఫిర్యాదులు కూడా చేశారు. వీటన్నిటికీ ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానమిచ్చారు.హైదరాబాద్ నుంచి రామకృష్ణపరమహంస మాట్లాడుతూ తిరుమలకు కాలినడకన వచ్చామని, భద్రతా చర్యలు సరిగా లేవన్నారు. సమాధానం చెప్పే అధికారులు కూడా లేరని అన్నారు. దీనిపై స్పందించిన ఇఒ నడకమార్గంలో ఉన్న సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. గుంటూరు నుంచి భావనారాయణ మాట్లాడుతూ 300రూపాయల దర్శన స్లాట్ ఉదయం లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని, నందకంలో తలనీలాల కేంద్రం వద్ద మహిళా భక్తులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇందుకు సమాధానంగా సామాన్యభక్తులు వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లో వేచివుంటారని ,రాత్రివేళ వేచి ఉండే భక్తులకు త్వరగా స్వామివారి దర్శనం కల్పించేందుకు బ్రేక్ దర్శనం సమయం మార్పు చేశాము. ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నాం. బ్రేక్ దర్శనం తరువాత ప్రత్యేక ప్రవేశ దర్శనాలు మొదలవుతున్నాయన్నారు.హైదరాబాద్ నుంచి నాగేష్ మాట్లాడుతూ తిరుమలలో పాంచజన్యం విశ్రాంతి గృహం వద్దకు వెళ్ళడానికి,అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్ళాలన్నా చాలా ఇబ్బంది ఉందని తెలిపారు. ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా పాంచజన్యం విశ్రాంతిగృహం పిఎసి ప్రాంతంలో కొంత లోపల ఉందని, ఇక్కడి నుంచి ఉచిత బస్సులు, బ్యాటరీ వాహనాలు ద్వారా రవాణా వసతికల్పిస్తామన్నారు. విశాఖపట్నం నుంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ శ్రీవాణి టిక్కెట్ బుక్‌చేసుకుని దర్శనానికి వచ్చామని, దాతలకు గదులు కూడా బుక్‌చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. సమాధానంగా దాతలకు అవకాశం కల్పిస్తామన్నారు. మంచిర్యాల నుంచి శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామంలో పురాతన ఆలయం ఉందని, ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. 2021లో విగ్రహాల కోసం డిడి కట్టామని, సమాచారం లేదన్నారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా శ్రీవాణి ట్రస్ట్ క్రింద 2,068 ఆలయాలు నిర్మాణం జరుగుతుంది. ట్రస్ట్‌ద్వారా దరఖాస్తుచేసుకుంటే సహకారం అందిస్తాము.త్వరలో విగ్రహాలు అందిస్తామన్నారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నదానానికి లక్షరూపాయలు విరాళమిచ్చామని, ప్రయోజనాలు తెలియజేయాలని కోరారు. దాతలకు కల్పించేసదుపాయాలపై తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడిజెఇఒ సదాభార్గవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, హెచ్‌డిపిపి ప్రత్యేకకార్యదర్శి విభీషణశర్మ, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్‌ఓ నీలిమ, విజిఒ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సిసి విద్యార్థులతో గవర్నర్ బిశ్వభూషణ్‌హరిచందన్, పలువురు అధికారులు

## సామాజిక సేవను విద్యార్థులు తమ బాధ్యతగా గుర్తించాలి

### గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాభ్యాసంతో పాటు సామాజిక సేవను తమ బాధ్యతగా విద్యార్థులు గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ఉద్బోధించారు. చదువు పట్ల శ్రద్ధను కనపరుస్తూనే విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ,వరదలకు సహాయం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జాతీయ సేవా పథకంలో విద్యార్థులు ఆసక్తిగా చేరడం అభినందనీయమన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో రాజ్‌భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సమావేశమయ్యారు.వారి నుంచి ఆయన పలు అంశాలను తెలుసుకున్నారు.సేవా కార్యక్రమాల ప్రాధాన్యతను వారికి వివరించారు.రాష్ట్రానికి చెందిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విద్యార్థుల మరుగున్న ప్రతిభను వెలికితీయడం సంతోషమన్నారు.ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మేలుచేసే అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో పలువురు అవార్డుగ్రహీతలు రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి అశోక్‌రెడ్డి, జితేంద్రగౌడ్, పార్థసారధి,సిరిదేవసత్తి, డి.సాయి కుమార్, భువనేశ్వరి,రమ్య, మహాలక్ష్మి,దేవప్రియ, విఎస్ఎస్ లక్ష్మణ్, జీజీ దీపక్‌రెడ్డి, బి.గోపి, ఎస్‌రెడ్డి జీష్ను, జె.వాసు, ఎన్ఎస్ఎస్ ఐజీఐ సమన్వయకర్త డాక్టర్ రామచంద్రరావు ఉన్నారు. గవర్నర్ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఆర్పీసిసోడియా,సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

## రూ.96 కోట్ల 73 లక్షల ఆదాయమే లక్ష్యం

### జిసిసి డిఎం జి.పార్వతీశ్వరరావు



రాజవొమ్మంగిలో మాట్లాడుతున్న డిఎం పార్వతీశ్వరరావు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ కార్యాలయం పరిధిలో ఈఏడాది రూ.96కోట్ల 73 లక్షలు జిసిసి ఆదాయ వనరుల లక్ష్యం కాగా, గత డిసెంబరు నాటికి రూ.37 కోట్ల 47 లక్షలు లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందని రంపచోడవరం జిసిసి డివిజనల్ బ్రాంచ్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ ఎం.విజయలక్ష్మి అద్యక్షతన సేల్స్‌మెన్లు, కాంట్రాక్ట్ సేల్స్‌మెన్లు, డీలర్లుతో అటవీ ఫలసాయ కొనుగోలుపై సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా డీలర్లు, సేల్స్‌మెన్లు కలిపి డియంను శాలువా కప్పి సత్కరించగా, మేనేజర్ పుష్పగుచ్చాన్ని ఇచ్చారు. అటవీ ఫలసాయ కొనుగోలు జిసిసికి ప్రధాన ఆదాయ వనరని సమావేశంలో అందరికీ వివరించారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం జిసిసి డివిజన్ కార్యాలయ పరిధిలో 5సొసైటీలుల్లో 141 డిపోలు కొనసాగుతున్నాయని అన్నారు. అటవీ పలసాయ కొనుగోలుకు 41 కేంద్రాలు నిర్వహణ జరుగుతుందన్నారు. అడ్డతీగల, రంపచోడవరం మండల కేంద్రాలుల్లో పెట్రోల్ బంకు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోనే రంపచోడవరం పెట్రోల్ బంకు గుర్తింపు పొందిందని తెలిపారు. వాహనదారుల అత్యవసర కాలకృత్యాలకు సౌకర్యం కూడా ఈబంకు వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈఏడాది మార్చి నెలాఖరు నాటికి అటవీ ఫలసాయ కొనుగోలు రూ.5 కోట్ల 8 లక్షల 52 వేలు లక్ష్యానికి రూ.90.18 లక్షలు డిసెంబరు నాటికి పూర్తి చేయడం జరిగిందన్నారు. హాస్టల్స్‌కు బియ్యం సరఫరా రూ.28 లక్షల 40 వేలుకు రూ.2కోట్ల 98లక్షల 38 వేలు లక్ష్యాన్ని దాటిందన్నారు. జి.సిసి డిపోల్లో ఇతర నిత్యావసర వస్తువులు (డిఆర్స్) రూ.4కోట్ల 15 లక్షలకు రూ.3కోట్ల 23 లక్షల 82వేలు పూర్తి అయ్యిందన్నారు. సూపర్‌బజారు అమ్మకాల్లో రూ.4కోట్ల 80 లక్షలకు రూ. 1కోటి 85 లక్షలు, పెట్రోల్ బంకుల ద్వారా రూ.62కోట్లు లక్ష్యానికి రూ.2కోట్ల 42లక్షలు లక్ష్యం డిసెంబరు నాటికి అయ్యిందన్నారు. గ్యాస్ అమ్మకం ద్వారా రూ.13 కోట్ల 6లక్షలకు లక్ష్యానికి రూ.12 కోట్ల 51 లక్షలు, హాస్టల్స్‌కు ఇతర వస్తువులను కొనుగోలు చేసి చేర్చడం ద్వారా రూ.7 కోట్ల 10 లక్షల లక్ష్యంకు రూ. 10కోట్ల 80 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. జెడ్డంగి గ్రామంలో 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే జిసిసి ద్వారా ఐఓసి వారు పెట్రోల్ బంకు నిర్మాణానికి స్థలం అప్పగింపు, డిజైన్, స్థలాన్ని అధికారులు పరిశీలన పూర్తి అయ్యిందన్నారు. పెట్రోల్ బంకు నిర్మాణం వేగవంతం చేయనున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో డియం జి.పార్వతీశ్వరరావు, రాజవొమ్మంగి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి, అక్కౌంటెంట్ జి.గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్ కలింకోట బుచ్చిరాజు, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, టైపిస్ట్ వీరభద్రరావు, సేల్స్‌మెన్లు దళే మాతయ్యమ్మ, ఎల్.ప్రమీలారాణి, కాంట్రాక్ట్ సేల్స్‌మెన్లు లోసుల లక్ష్మి, పి.అబ్బాయిరెడ్డి, యస్.సుభాషిణి, ఎల్.చిన్నయ్య, డీలర్లు పాల్గొన్నారు.

## కన్నప్ప ధ్వజస్తంభానికి పంచలోహ తొడుగులు

### బహూకరించిన శ్రీసిటీ ఎండి రవీంద్ర సన్నారెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన భక్తకన్నప్ప ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన 40అడుగుల ధ్వజస్థంభానికి శ్రీసిటి ఎండి రవీంద్ర సన్నారెడ్డి పంచలోహ తొడుగులను బహూకరించారు. వాటిని శుక్రవారం రవీంద్ర సన్నారెడ్డి కుటుంబసభ్యులతో హాజరై వాటిని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మూడు సంవత్సరాల ముందు వరకు చెక్క వాహనాలపై స్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహించే వారు. ఈ సమస్యను గుర్తించిన నెల్లూరుకు చెందిన వేమిరెడ్డి కుటుంబీకులు అన్ని వాహనాలకు రూ.కోట్లు వెచ్చించి బంగారువాహనాలను తయారు చేయించారు. దాంతో ఉత్సవాల్లో బంగారుతాపటం వాహనాలు ప్రత్యేకాకర్షణగా ఉంది. ప్రస్తుతం నెల్లూరు జిల్లాకు చెందిన మరో ప్రముఖులు శ్రీసిటి ఎండి రవీంద్ర సన్నారెడ్డి పంచ లోహ తొడుగును అందించారు.

**రవీంద్ర సన్నారెడ్డి ధాతృత్వం**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి తూర్పున కొండపై వెలసిన శివభక్తుడు భక్త కన్నప్ప పూజల్లో అగ్రతాంబూలం అందుకుం టున్నారు. ప్రతి శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటి పూజలు భక్త కన్నప్పకు అందించటం ఆనవాయితి. ఇటీవల శ్రీసిటి ఎండి దర్శనాలకు వచ్చినపుడు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయంలో చేప్డుతున్న పథకాలు, దాతల భాగస్వామ్యం గురించి వివరించారు. దాంతో ఆయన ధ్వజస్థంభంకు పంచలోహ తొడుగులను తయారు చేసారు.ఎన్నో సంవత్సరాలుగా ధ్వజస్థంభానికి తొడుగు లేకపోవటంతో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఉండేది. ఈ సమస్యను గుర్తించిన ధార్మిక భావం కల్గిన యువ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పలు అంశాలను గుర్తించారు. శ్రీ సిటి ఎండికి వివరించగా ఆయన వెంటనే తొడుగులు తయారు చేయించి అందించారని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన పలువురు అతి ధులు బంగారు,ఆభరణాలు ఇవ్వటానికి ముందుకు వస్తున్నారని వివరించారు. కొత్తగా శ్రీసిటి ఎండి రవీంద్ర సన్నారెడ్డి తయారు చేయించిన పంచలోహ తొడుగులను మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అలంకరింపజేస్తామని వివరించారు.ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటముని, పాలకమండలి సభ్యులు కొండూరు సునీత,లక్ష్మి,పాలమంగళం నీల, శ్రీదేవి, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



భక్తకన్నప్పకు పంచలోహ తొడుగులను తయారు చేయించిన రవీంద్ర సన్నారెడ్డి

## జెసిఐ జాతీయడైరెక్టర్‌గా హర్షవర్ధన్‌రెడ్డి

**తిరుపతి,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతికి చెందిన యువకుడు,సేవా కార్యక్రమాల్లో తనవంతుగా భాగస్వామ్యం వహించే, పై నిస్వార్థసేవలందిస్తున్న ఎవిడి హర్షవర్ధన్‌రెడ్డి జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ)జాతీయ డైరెక్టర్(శిక్షణ)గా నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షుడు జెఎఫ్ఎస్ రిత్విక్ కార్పొరేషన్ నియామక ఉత్తర్వులందించారు. ఈ పదవిలో ఏడాది కాలం ఉంటూ శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో మార్గదర్శనం చేస్తారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపారవేత్తలు, మహిళలకు అవసరమైన వివిధ శిక్షణ అంశాలపై వర్క్‌షాప్‌లు చేస్తారు. ఐఐఎం అహ్మదాబాద్ పూర్వ విద్యార్థియైన హర్షవర్ధన్‌రెడ్డికి శిక్షణ రంగంలో ఉన్న అనుభవం, నైపుణ్యాల వల్ల ఈ పదవి వరించింది. గతంలో ఆయన జెసిఐ తిరుపతి శాఖ, రాష్ట్ర మిటి అధ్యక్షుడు,జెసిఐ ఫౌండేషన్ డైరెక్టర్, జెసిఐఎసిపిసి డెవలప్‌మెంట్ కౌన్సిల్ అభివృద్ధి అధికారి తదితర బాధ్యతలు నిర్వహించారు. ఆయన రాయలసీమ నుంచి ఈ పదవిచేపట్టిన మొదటి వ్యక్తి కావడం విశేషం. హర్షవర్ధన్ నియామకం పట్ల పలువురు జెసిఐ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,ఫిబ్రవరి 3ప్రభాతవార్తప్రతినిధి:** అఖిల భారత ఆర్యవైశ్య వాసవి నిత్యాన్నదాన ట్రస్ట్ నిర్వాహకులు ఉమామహేశ్వర దంపతులు టిటిడి నిర్వహిస్తున్న ఎస్వీబిసి ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళం డిడిని అందజేశారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని కలసిన ఉమామహేశ్వర దంపతులు ఈ డిడిలను అందించారు. సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న ఆర్యవైశ్య నిత్యఅన్నదాన ట్రస్ట్ దాతలు విరాళాలివ్వడంతో ఇఒ ధర్మారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్ పాల్గొన్నారు.

### రాష్ట్ర చలనచిత్ర,నాటక రంగం, టీవీ అభివృద్ధి సంస్థల చైర్మన్‌గా

## పోసాని బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న పోసాని

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర చలనచిత్ర,నాటక రంగం. టీవీ అభివృద్ధి సంస్థల చైర్మన్‌గా పోసాని కృష్ణ మురళీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు అవగాహన ఉందన్నారు.వీటన్నింటిని సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజల సాదక బాధకాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ జనాల్లోంచి పుట్టిన నాయకుడు శ్రీ వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఆయనంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. నాటక,టీవీ రంగాల అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేసారు.మాజీ మంత్రి పేర్నినాని,తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి,ఏపీ సైబర్‌నెట్‌చైర్మన్ గౌతమ్‌రెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ, నిర్మాత సి.కల్యాణ్, ఎంఎల్‌సీ దొక్కా మాణిక్యవరప్రసాద్‌తడితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించడానికి ముందు పోసాని కళాతపస్వి కె.విశ్వనాథ్, దర్శకుడు సాగర్‌ల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఐఅండ్‌పీఆర్ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డి ఈ కార్యమ్రానికి అధ్యక్షత వహించారు. గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ షేక్ షజీల,శాసనసభ్యులు మల్లాది విష్ణు, సమాచారశాఖ అధికారులు స్వర్ణలత, కిరణ్‌కుమార్, కస్తూరి బాయ్ తేళ్ళ, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఒ మధుసూధన్,రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ కృష్ణారెడ్డి ,ఎఫ్‌డిసి జీఎం శేషసాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ జాతీయ ఆరోగ్యమిషన్, ఢిల్లీకి చెందిన ఎకో ఇండియా సంస్థతో అవగాహనా ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

## ఆరోగ్యమిషన్,ఎకో ఇండియా సంస్థతో అవగాహన

విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు,ఆరోగ్య కార్యకర్తల సామర్థ్యం పెంపుదల కార్యక్రమాల అమలుకు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ జాతీయ ఆరోగ్యమిషన్ ఢిల్లీకి చెందిన ఎకో ఇండియా సంస్థతో అవగాహనా పత్రం(ఎంవోయూ) సంతకాలు చేసింది. శుక్రవారం ఎపిఐఐసిలో రాష్ట్ర ఆరోగ్య కుటుంబం సంక్షేమ శాఖ కమీషనర్,ఎన్‌హెచ్‌ఎం మిషన్ డైరెక్టర్ జె,నివాస్, ప్రోగాం అధికారి డాక్టర్ ఎల్‌బిఎస్‌హెచ్ దేవి.ఎకో ఇ ండియా అసోషియేషన వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సందీప్ భల్లా, డిప్యూటీ జనరల్ మేనేజర్ దీపీ ఝా ఈ అవగాహన పత్రంపై సంతకాలు చేసారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సందీప్ బల్లా తెలి పారు.ఈ ఒప్పందం జరగడానికి ముందుపై ఈకో బృందం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబును కలిసారు, రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వంతో కలిసి పనిచే య దానికి వచ్చిన ఎకో బృందానికి కృష్ణబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## శివరాత్రికి ముస్తాబైన శ్రీకాళహస్తి



ఉత్సవ వాహనాలకు రంగులు దిద్దుతున్న కళాకారులు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తం** దక్షిణకైలాసంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆలయంలో అడుగుపెట్టిన వెంటనే సంప్రదాయాలకు పెద్దపీట వేసినట్లు రూపుదిద్దుతున్నారు.ఇప్పటికే నెల రోజుల నుంచి ఆలయం లోపల విద్యుత్ దీపా లంకరణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆలయం అంతా రంగు రంగుల ముగ్గుల మయం చేస్తున్నారు. ఇక విద్యుత్ దీపాలంకరణలో చూడటానికి వేయి కళ్ళు చాలవన్నట్లు మారింది. ఆలయంలో ఎటు చూసినా ముస్తాబులే ముస్తాబులు అన్నట్లు మారింది. ఇక బిక్షాల గాలిగోపురానికి అమర్చిన 'ఓం నమ: శివాయ'అనే నూయాన్ లైటింగ్ ఇటు తేరువీధి, అటు బజారువీధులను పాల వెలుగుల్లా మార్చే సింది. కృష్ణారెడ్డి మండపం వద్ద బస్సులు దిగే భక్తులకు ఆలయం ఎక్కడో మార్గదర్శక సూచకంగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి విద్యుత్ అలంకరణలకు ప్రాధాన్యత ఇచ్చా రు. ఊరంతా పండగ అన్నట్లు మారింది.ఆలయం నుంచి ఇటు కుమారస్వామి కొండ వరకు స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెనలపై నాలుగుమాడావీదుల్లో విద్యుత్ తోరణాలు పట్టణానికి ప్రత్యేకంగా ఉన్నాయి. ఈ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఇఒ వికె సాగర్‌బాబు సూచనల మేరకు ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించుకుంటూ శివరాత్రిని బ్రహ్మండంగా నిర్వహిం చుటకు చర్యలు తీసుకుంటున్నారు. **ఉత్సవాల తేదీలు ఇవే..** ఈనెల 13వ తేదీ భక్తకన్నప్ప ధ్వజారోహణంతో అంకురార్పణ కానుంది. 14వతేదీ స్వామివారి ధ్వజారోహణం, 15వతేదీ సూర్యప్రభ, చప్పరవాహనసేవ, రాత్రి భూత శుక వాహనసేవ, 16వ తేదీన ఉదయం హంస, యాళివాహనసేవ, రాత్రి రావణ మయూర వాహనసేవ, 17వ తేదీన ఉదయం హంస శుకవా హనసేవ, రాత్రి శేషవాహనం, యాళివాహనసేవ, 18వతేదీన మహాశివరాత్రి ఉదయం ఇంద్రవి మానం-చప్పరవాహనసేవ, రాత్రి నంది, సింహవా హనసేవ, 19న ఉదయం రథోత్సవం, రాత్రి నారదపుష్కరిణిలో స్వామి అమ్మవార్ల తెప్పోత్సవం, 20వతేదీన ఉదయం అధికారనంది, కామధేనువు వాహనసేవ, రాత్రి గజ, సింహవాహనసేవ, 21వ తేదీన ఉదయం రుద్రాక్ష అంబారి వాహనసేవ, రాత్రి సభాపతి కళ్యాణం, 22న ఉదయం బనాత అంబారి వాహనసేవ కైలాసగిరి ప్రదక్షిణ, రాత్రి అశ్వ సింహవానసేవ, 23వతేదీన ఉదయం తీర్థవారి ధ్వజావరోహణం, 24వ తేదీన రాత్రి స్వామి అమ్మవార్ల పల్లకీసేవ, 25న రాత్రి ఏకాంతసేవ, 26న స్వామిఅమ్మవార్ల శాంతి అభిషేకాలతో పూర్తవుతాయి.

### గృహ సారధులపై గురుతర బాధ్యత

## పార్టీని ఇంటింటికీ తీసుకువెళ్లాలి : డిప్యూటీ సీఎం కొట్టు

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త:** గృహ సారధులపై గురుతర బాధ్యత ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవ దాయ,ధర్మాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెం మండలానికి సంబంధించిన గృహ సారధులకు అవగాహన సదస్సును శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని వైకాపా కార్యాలయంలో నిర్వహించారు. దీనికి మండల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో ఇవాళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. ప్రతీ కుటుంబం, ప్రతీ ఒక్కరూ జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ది పొందారన్నారు. వైకాపాను ఇంటింటికీ తీసుకువెళ్లే విధంగా గృహ సారధులు నియామకం జరిగిందన్నారు. రానున్న 15 నెలలు చాలా కీలకమని, ఈ కాలంలో కన్వీనర్లు, గృహ సారధులు అత్యంత కీలకంగా పని చేయాలని సూచించారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. వైకాపా ప్రభుత్వం చేస్తున్న మేలుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నప్పటికీ ప్రతిపక్షాలు మాత్రం క్షుద్ర రాజకీయాలు చేస్తూ కుట్రలు పన్నుతున్నాయన్నారు. వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని మంత్రి కొట్టు సత్యనారాయణ గృహసారధులకు పిలుపునిచ్చారు. పద్నాలుగేళ్ల ముఖ్యమంత్రిగా, పదేళ్ల ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న చంద్రబాబుకు వయసు మీరి మతి భ్రమించి మాట్లాడుతున్నారని, కుట్రలు చేసి రాజకీయాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. కనీసం మాట్లాడడం కూడా చేతకాని లోకేష్ పాదయాత్రతో సిఎం అవ్వాలని ఆశ పడుతున్నాడన్నారు. వచ్చే ఎన్నికలు వంచనకు, వాస్తవానికీ మధ్య పోటీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకుడు మంచెం మైబాబు, జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపిపిలు తాడేపల్లి సూర్యకళ, పొనుకుమాటి శేషులత, సొసైటీ ఛైర్మన్లు వెలిశెట్టి నరేంద్రకుమార్, చిక్కాల సత్యనారాయణ, పరిమి తులసీదాస్, జడ్డు హరిబాబు, సీనియర్ సర్పంచ్‌లు చింతా వెంకట్రావు, పిచ్చుకల రాజారావు, ఎ.ఎం.సి. డైరెక్టర్ తమ్మిశెట్టి చుక్కయ్య, ముప్పిడి పెద్దబ్బ, గ్రామాల సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, కన్వీనర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.



శుక్రవారం గృహ సారధుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

## మండల్ కమిషన్-2 ఉద్యమం రావాలి

### బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో,రాష్ట్రంలో బీసీల తీరని అన్యా యం జరుగుతుందని ఏపీ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు ఆరో పించారు. ఓబీసీల జీవితాల్లో వెలుగులు చూడాలంటే మండల కమీషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు.కుల గణన చేయకుండా,పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు అమలు చేయకుండా బీసీలకు ఏమీన్యాయం చేస్తారని ప్రశ్నించారు.స్థానిక మీడియాతో ఓబీసీ ల కులగణాంకాలు 2021 జనభా లెక్కల ప్రకారం కొత్తగా గుర్తించాల్సి ఉందన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే మండల కమిషను సిఫార్సులు చేయాలంటూ గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయిలో ఉద్యమం జరగాలన్నారు. మన రాష్ట్రంలో బీసీలంతా మండల కమీషన్-2ఉద్యమం పేరిట గ్రామ,పట్టణ, జిల్లా,రాష్ట్ర స్థాయిలో ఇకపై ఉద్యమించాలన్నారు.సాధ్యమైనంత వరకు ప్రతి రోజు ఈ ఉద్యమం సాగాలన్నారు. బీసీలంతా పాలకవర్గాల బూటకపు వాగ్దానాలను విశ్వసించక సరైన న్యాయం కోసం ఉద్యమించాలన్నారు.

## వాసవి మాత ఆలయానికి శ్రీశైలం మల్లన్న తలపాగా



వాసవి మాత ఆలయంలో శ్రీశైలం మల్లన్న తలపాగా తయారీదారులను సత్కరిస్తున్న దృశ్యం

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:**మహా శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా శ్రీశైలం మల్లికార్జునస్వామికి సమర్పించే తలపాగాను పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన అందే సత్యం, కోటమ్మ దంపతులు తయారుచేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా శ్రీశైలం మల్లన్నకు తలపాగాను తయారు చేసారు. దీనిని తాడేపల్లిగూడెంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రానికి తీసుకువచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి ఆలయానికి తీసుకువచ్చిన సందర్భంగా మల్లన్న తలపాగాను పలువురు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వనాథ శివపీఠం స్వాములుపాల్గొన్నారు. తలపాగా తయారు చేసిన దంపతులుకు శాలువాలు, కండువాలతో సత్క రించారు. వారికి అమ్మవారి చీరసమర్పించారు. ఈ కార్యక్ర మంలో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు మండవల్లి చెన్న నాగేంద్రరావు, కోశాధికారి నున్న బాలత్రిపుర సుందరరావు, ఆలయ కార్యదర్శి కె.శ్యామ్, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ అచ్యుతలక్ష్మి, కార్యదర్శి పొన్నగంటి స్వర్ణకాంతి, కోశాధికారి రాణి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ శీమకుర్తి రాజా, కార్యదర్శి పసుమర్తి అనిల్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పులవర్తి రాంపండు, మల్లికార్జున్, పవన్ తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రింటింగ్, స్టేషనరీ మరియు స్టోర్స్ శాఖ
ఇ-టెండర్ ప్రకటన
నెం. 27/47/హెచ్/2022-23, తేది: 31.01.2023
ప్రభుత్వ ముద్రణ, స్టేషనరీ అండ్ స్టోర్స్ పర్చస్ డిపార్టుమెంటు, విజయవాడ వారు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్‌కు సంబంధించిన ఎపి నెట్ సుమారుగా మూడు లక్షల కాపీలు ముద్రించుటకు "ఎ" క్లాస్ ప్రింటర్స్ నుండి కేవలం ప్రింటింగ్ వారలు మాత్రమే కోటేషన్ ఇ-టెండర్ ద్వారా కోరబడుచున్నవి. షెడ్యూల్ 04.02.2023 నుండి లభించును. వివరాలను కమిషనర్ ఆఫ్ ప్రింటింగ్ విజయవాడ వారి కార్యాలయములో పొందగలరు.
DIPR.No. 7750/CL/Advt/1/1/2022-23 తేది: 03.02.2023 సం/-. కమిషనర్.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT-Tender Notice

| | | |
|---|---|---|
| 1 | Tender Notice No. | 658/22-23/Spl.Grant/SE to 676/22-23/Spl/Grant/SE |
| 2 | Scope of Work | Laying of CC Roads, Drains, Construction of Culverts Bridge & Laying of BT Roads under Special Grants, NCAP and works under General Funds. |
| 3 | Estimate Cost Ranging | Rs. 4.20 Lakhs to 192.00 Lakhs |

Note: The details of tender may be seen on e-procurement market place. available @ https://tender.apeprocurement.gov.in
Commissioner
Anantapuramu Municipal Corporation

వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు,
ఆశ్చర్యపరిచేవాడు.
-లా ఎస్ట్రేంజ్
-డేవిడ్ మెకాల్నే

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?

నిజం గెలిచే మాట వాస్తవమే కావచ్చు. కానీ గెలిచేదంతా నిజం అనుకోవడం పొరపాటు. అలాగే కళ్లముందు కన్పించేదంతా నిజం కాకపోవచ్చు. కొంతకాలం నిజమని నమ్మినా, నమ్మించినా కాలం గడిచేకొద్దీ వాస్తవాలు బయటకు రాక తప్పదు. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గతంలో ప్రజానేతలు ఎంతో క్రమశిక్షణతో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండేందుకు ప్రయత్నించేవారు. అవినీతి, ఆరోపణలు కానీ, బంధుప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ప్రయత్నించేవారు కాదు. అవకాశం ఇచ్చేవారు కాదు. ఒకవేళ కొన్ని సందర్భాల్లో వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలని కొందరు నేతలకు ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. ఎప్పుడూ తమను వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే భయం, జంకు ఆనాటి పాలకులకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రాజకీయాలకు ఒకేఒక అర్హతడబ్బు అని తేలిపోయిన తర్వాత ఈ వ్యాపారం, ఆ వ్యాపారం అనికాదు. ఎక్కడ లాభాలు ఉంటే అక్కడ తలదూరుస్తున్నారు. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అందుకే ప్రభువులు వ్యాపారులు అయితే ప్రజలు బికారులు అవుతారు. మన అర్థశాస్త్రం ద్వారా చంద్రగుప్తుడికి చాణక్యుడు ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీతదాటి ధరలను పెంచో, కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారం ఉన్న ప్రభువులే వారి వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతి ఏమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఆ ఆలోచనలతో ఆనాటి ప్రభువులు ఎవరూ వ్యాపారాలు చేసేవారుకాదు. తమ పక్కనున్న వారిని కూడా వ్యాపారం చేయనిచ్చేవారు కాదు. మన ఇతిహాసం, పురాణాల్లో చూసినా రాజులు వ్యాపారాలు చేసిన దాఖలాలు కన్పించవు. వారే కాదు వారి ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్న మంత్రులుకానీ, సైన్యాధ్యక్షులుకానీ, మరే ఇతర ఉద్యోగులు కూడా వ్యాపారాలు చేసేందుకు సాహసించేవారుకాదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులు అయిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో రాజకీయాల్లో కొన్ని విలువలు పాటించేవారు. పదవి వస్తే అదొక బాధ్యతగా భావించేవారు. ప్రజలకు ప్రజాసొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని విస్మరించేవారు కాదు. అందుకే ఎంతోమంది ప్రజాప్రతినిధులు రెండు, మూడుసార్లు మంత్రి పదవి నిర్వహించినా చివరకు తమ కంటూ ఏమీ మిగిల్చుకోకుండా కీర్తినే మిగిలించుకొని వెళ్లిపోయారు. ఇలాంటి నేతలు ఎందరో ఉండేవారు. జాతీయ స్థాయిలో సర్దార్‌వల్లభాయిపటేల్, లాల్‌బహాదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నంద లాంటి మహానుభావులు ఎందరో మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అంతటి స్థాయికాకపోయినా దామోదరం సంజీవయ్య, జువ్వాడి చొక్కారావు, వావిలాల గోపాలకృష్ణయ్య, తదితరులు ఎందరో ఉన్నారు. కానీ రానురాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. వ్యాపారులను నియంత్రించి అక్రమాలకు అడ్డుకట్ట వేసి ప్రజలుదోపిడీకి గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలున్న ప్రజాప్రతినిధులే వ్యాపారాల్లో కాలుమోపితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమనిబంధనలతో చట్టం రూపొందించారు. 1951 ప్రజాప్రాతినిధ్యం చట్టంప్రకారం ఆదాయం సమకూర్చే ఏ పోస్టులో కానీ, ఏ కాంట్రాక్టులో కానీ ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కారాదని, ఎన్నిక కాకముందే ఈ అర్హతలు ఉన్నవారికి పోటీలో అవకాశం ఇవ్వాలని నిబంధనలు విధించారు. ఈ నిబంధనలు నేటికీ అలాగే ఉన్నాయి. ప్రభుత్వ అధికారులు కూడా ఎలాంటి వ్యాపారాలు చేయకూడదనే నిబంధనలు ఉన్నాయి. కానీ ఇప్పుడు జరుగుతున్నది ఏమిటి? నిబంధనలోని లొసుగులను ఆధారంగా తీసుకొని తమ ఇష్టానుసారంగా వ్యాపారాలు చేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉంటే ముందుగా అక్కడ వాలిపోయేది కొందరు రాజకీయ నాయకులే. వారి జోలికి ఎవ్వరూ పోలేరు. తనిఖీలు ఉండవు. ఇష్టారాజ్యంగా మార్చుకుంటున్నారు. దీనికితోడు కీలకపదవుల్లో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వ్యాపారాల్లో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగా కాకపోయినా మిత్రులపేరుతోనో, సన్నిహిత బంధువుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. ఇది, అది అనే వ్యాపారమేకాదు. ఎక్కడ లాభాలు అధికంగా ఉన్నాయని భావిస్తే అవి దక్కించుకుంటున్నారు. గతంలో జరిగిన పెట్రోలు పంపుల కేటాయింపులు పరిశీలించండి. గ్యాస్ డీలర్‌షిప్‌ను తీసుకోండి, కాంట్రాక్టులను చూడండి, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లోకి కూడాచొచ్చుకుపోతున్నారు. చివరకు విద్య, మద్యం వ్యాపారాల్లో కూడాభాగస్వాములైపోతున్నారు. కన్‌స్ట్రక్షన్ కంపెనీల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఏ నాయకుడిదో బాహాటంగా ప్రజలకు తెలుసు. రికార్డులపరంగా రుజువు చేయలేకపోయినా ఏ కంపెనీదో ఎవరిదో జగమెరిగిన సత్యమే. రాజకీయ అధికార అండతో జరుగుతున్న ఈ వ్యాపారంలో సామాన్యులు ఎవరూ పోటీకి కాదుకదా ఆ ఛాయలకు కూడా వెళ్లలేకపోతున్నారు. వాటిలో ఎలాంటి అక్రమాలు జరుగుతున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేకపోతున్నారు. ఈ ధోరణి ఇలాగే పెరిగితే అసలు వ్యాపారస్తులు ఉంటారా? పోటీలో నిలబడగలు గుతారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? ప్రజాస్వామ్య వాదులు మనసుపెట్టి ఆలోచించాలి. చట్టాలు చేయడం కాదు ఆ చట్టాలు ఏమేరకు అమలు చేయగలుగుతామో ఆలోచించాలి. అవసరమైతే చట్టాన్ని మరింత పదును పెట్టేవిధంగా సవరించాలి.

తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కానీ దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

మనిషి విలువ అతని మాటలను బట్టి, చేతలను బట్టి కాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

# ప్రాణాలు తీస్తున్న మితిమీరిన వేగం

**కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా మాటలతో ఎంత ఊరట కల్పించినా వారి బాధ తీర్చలేం. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. చట్టానికి మరింత పదును పెట్టాలి. తప్ప తాగి వాహనం నడిపి మరణాలకు కారకులైన వాహనచోదకులపై హత్యానేరం లాంటి సెక్షన్లు నమోదు చేయడమే గాక వారు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా ఉండే విధంగా చట్టాలను సవరించాలి. అంతేకాని ఆదాయం వస్తుంది కదా అనుకొంటూ జరిమానాలతో సరిపెట్టుకొంటూ, ఇలానే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యువు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు. వేలాది మంది జీవితాలు అర్ధాంతరంగా ముగియక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

మానవుని సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖంకోసం అభివృద్ధిమార్గాలనుఅన్వేషిస్తాం. రోడ్ల అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. కానీ ఆ సోపానాలే మృత్యువుకు మార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులు అయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది. యేటా దాదాపు లక్షాయాభైవేల మందికిపైగా మృతులతో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తున్నది. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన చైనా, బ్రెజిల్ దేశాల రోడ్డు ప్రమాదాల మృతులను కలిపి లెక్కించినా వారి సంఖ్యలక్షలోపే ఉందంటే మన దేశంలో ప్రమాదాలు ఏస్థాయిలో ఉన్నాయో అర్థమౌతుంది. భారత్‌లో నడిచే వాహనాల సంఖ్య మొత్తం ప్రపంచ వాహనాల్లో కేవలం ఒకశాతం మాత్రమే. కానీ దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో మొత్తం ప్రపంచ రోడ్డుప్రమాదాల్లో పదకొండు శాతాన్ని ఆక్రమిస్తున్నాయి. భారత్‌లో అతిపెద్ద రహదారి వ్యవస్థ ఉన్నట్లు పేరు ప్రతిష్టలున్నా రోడ్ల నిర్మాణాలు, డిజైన్లు, లోపభూయిష్టంగా ఉన్నాయనే విమర్శలు ఏనాటి నుంచో ఉన్నాయి. ఇక ప్రపంచ వ్యాప్తంగా రోజూ రహదారి ప్రమాదాల్లో మూడువేల ఏడువందల మంది మరణిస్తుండగా, యేటా ఐదుకోట్ల మంది క్షతగాత్రులవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. దేశంలో 2021లో మొత్తం నాలుగులక్షల పన్నెండువేల నాలుగువందల ముప్పైరెండు రహదారి ప్రమాదాలు చోటుచేసుకోగా వీటిలో లక్షాయాభైమూడు వేల తొమ్మిదివందల డెబ్భైరెండు మంది మరణించారు. మరో మూడులక్షల ఎనభైనాలుగువేల మందికిపైగా గాయపడినట్లు జాతీయ నేరగణాంక సంస్థ తాజాగా వెల్లడించింది. మృతుల్లో దాదాపు డెబ్భైవేల మంది ద్విచక్ర వాహనదారులేకాగా, కారు ప్రమాదాల్లో ఇరవైఐదువేల ఐదువందల మందికిపైగా మరణించారు. లారీ వంటి భారీ వాహనాల ప్రమాదాల్లో పద్నాలుగువేల ఆరువందల ఇరవైరెండు మందికిపైగా మృతిచెందారు. అయితే ప్రమాదాల సంఖ్య కొన్నిసంవత్సరాల్లో కొంతమేరకు తగ్గుతున్నట్టు కన్పించినా మరణాలు, క్షతగాత్రుల సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నా, అధికారులను నియమిస్తున్నా, జరిమానాలు విపరీతంగా పెంచినా ఈ మారణహోమం ఆగడం లేదు. ముఖ్యంగా మితిమీరిన వేగమే ఈ ప్రమాదాలకు కారణమవుతుందనే విషయం ఎన్నోసార్లు బయటపడింది. 2021 సంవత్సరంలో డెబ్భైనాలుగుశాతం ప్రమాదాలకు, అలాగే డెబ్భైరెండు శాతం మరణాలకు అతివేగమే కారణమని కేంద్రప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీటిని నివారించేందుకు మోటారు వాహన చట్టంలోని 136-ఎను పటిష్టంగా అమలు పరచాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా ఆదేశించింది. అందుకోసం రవాణా కార్యదర్శితో కలిసి విధివిధానాలు రూపొందించాలని సుప్రీం మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎఎం సప్రే నేతృత్వంలో ఏర్పాటు అయిన కమిటీ సూచించింది. ఇప్పుడే కాదు గతంలో కూడా ఈ ప్రమాదాల నివారణ విషయంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం ఎన్నోసార్లు హెచ్చరికలతోపాటు మరెన్నో సూచనలు చేసింది. కేంద్రప్రభుత్వం కూడా చట్టాలు తీసుకువస్తున్నది. వాటికి సవరణలు చేస్తున్నది. అయినా ఇవి ఆగడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో 2021లో జరిగిన 21వేల556 రోడ్డుప్రమాదాల్లో ఎనిమిదివేల మందికిపైగా మరణించారు. తెలంగాణలో జరిగిన 21వేల315ప్రమాదాల్లో ఏడున్నర వేలమంది ప్రాణాలుపోయాయి. మృతులపరంగా ఏపి, తెలంగాణలో వరుసగా ఏడు, తొమ్మిది స్థానాల్లో నిలుస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్రాలు తొలిమూడుస్థానాల్లో ఉన్నాయి. వేగం పెరిగేకొద్దీ అంతకురెట్టింపు స్థాయిలోప్రమాదాల సంఖ్యపెరిగిపోతున్నది. ప్రముఖులు ప్రమాదాల్లో చనిపోయినప్పుడో, లేక పెద్దఎత్తున నిరుపేదలు ప్రమాదాల్లో మరణించినప్పుడో అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు పాలకులు ప్రకటించడం, ఆ తరువాత మరిచిపోవడం ఆనవాయితీగా మారిపోయింది. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కార్యదర్శి సీనియర్ ఐఎఎస్ అధికారి రాఘవేంద్రరావు విజయవాడలో స్కూటర్‌పై వెళ్తుండగా సిటీబస్సు ఢీ కొనడంతో

ఒక్క మాట

అక్కడికక్కడే మరణించారు. ఎన్టీఆర్ చలించిపోయారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే విజయవాడకు తరలివెళ్లింది. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలగురించి చర్చోపచర్చలు జరిగాయి. ఆ తర్వాత ఎన్నోకమిటీలు వేశారు. అధ్యయనాలు చేయించారు. అందులో భాగంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ సేఫ్టీ అథారిటీని ఏర్పాటు చేశారు. డిజిపి స్థాయి అధికారులను నియమించారు. కానీ సిబ్బందిని నియమించలేదు. పనిలేకుండా ప్రతియేటా లక్షలాది రూపాయలు జీతభత్యాల కింద చెల్లిస్తున్నారు. తమ మాట వినని అధికారులను, తమకు ఇష్టంలేని అధికారులను పనిష్మెంట్ కింద అక్కడ పోస్టుచేసి ఏళ్లతరబడి పనిలేకుండా కూర్చోబెడుతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో ఇలాగే కొనసాగుతుండడం దురదృష్టకరం. రహదారి భద్రతలో వేగంకన్నా ప్రాణంమిన్న అన్న ప్రధాన సూత్రాన్ని ప్రచారం చేస్తున్నారు. రోడ్డు భద్రతకు సంబంధించి అటుకేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. కోట్లాది రూపాయలు గుమ్మరిస్తున్నాయి. మరోకపక్క గంటకు రెండువందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారు చేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించి అనేక జాగ్రత్తలు తీసుకొని రూపొందిస్తున్నారు. మరోకపక్క ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఎప్పటికప్పుడు ప్రకటనలు ఇస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. అయినా ప్రమాదాలు జరగనిరోజంటూ ఉండదు. ఎందరో మరణిస్తున్నారు. అటువంటి సందర్భాల్లో కానిస్టేబుల్స్ వస్తారు. పంచనామాలు చేసి మృతదేహాలను సమీప బంధువులకు అప్పగిస్తారు. కనీసం కడసారి చూపులకు అయినా ఇంటికి తీసుకువెళ్లాలని మనసులో ఉన్నా ఆర్థిక పరిమితుల దృష్ట్యా ఎందరో ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లోనే ఖననం చేసి వెళ్లిపోతున్నారు. ఒంటరిగా ప్రయాణం చేస్తూ ఏ ఆధారం లేక, గుర్తింపునకు నోచుకోని వారివి అనాథ శవాలుగా మిగిలిపోతున్నాయి. కొన్ని ప్రమాదాలు వెలుగు చూడ కుండా పోలీసు రికార్డులకు ఎక్కకుండానే కనుమరుగు అవుతు న్నాయి. కొన్నిసందర్భాల్లో ప్రమాదాలు జరిగిన వెంటనే కొందరు దళారులు రంగప్రవేశం చేసి రాజీ పథకాన్ని ప్రవేశపెడుతున్నారు. మరణించినవారు ఎలాగో తిరిగిరారు, డ్రైవర్‌ను కానీ, వాహన యజమానిని కానీ ఇబ్బందిపెడితే వచ్చేది ఏమీలేదని డబ్బు ఎర చూపి కేసులు వెలుగుచూడకుండా చేయగలుగుతున్నారు. పోలీసు స్టేషన్ వరకు వెళ్తున్న కేసుల్లో కూడా దళారుల ప్రమేయం పెరిగి పోతుండడంతో నిండుప్రాణాలు బలికొన్న వాహనాలు మరుసటి రోజు నుంచే అదే దారిలో, అదే నిర్లక్ష్యంతో తిరుగుతున్నాయి. ప్రమాదాలకు ఎన్నోకారణాలున్నా మద్యం కీలకపాత్ర వహిస్తు న్నది. ఇది నిపుణుల అధ్యయనంలో కూడా బయటపడింది. ఆత్మాహు తికి సిద్ధపడే ఉగ్రవాది ఎంతటి విధ్వంసకారుడో తప్పతాగి వాహ నం నడిపేవారు అంతటి ప్రమాదకారులని గతంలో ఢిల్లీ న్యాయ స్థానం వ్యాఖ్యానించింది. మద్యం మత్తులో కన్నుమిన్నుకానని వాహనచోదకులు రహదారులపై రక్తపుటేరులు పారిస్తున్నారు. రహదారుల పక్కన మద్యం షాపులు పెట్టించి అమ్మేందుకు ప్రభుత్వాలు కూడా ప్రోత్సహించడం అత్యంత దురదృష్టకరం. దీనివల్ల ప్రభుత్వ ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం బాధాకరం. 2021లో మద్యం తాగి వాహనాన్ని నడుపుతున్న అభియోగంపై ఒక్క హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో అరవైఐదు వేల కేసులకుపైగా నమోదు అయ్యాయి. దేశంలో ఇదేపరిస్థితి కొనసాగితే ఈ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒకరేమిటి గత పదేళ్లలో దాదాపు పదిహేను లక్షలకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా మాటలతో ఎంత ఊరట కల్పించినా వారిబాధ తీర్చలేం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. చట్టానికి మరింత పదును పెట్టాలి. తప్పతాగి వాహనం నడిపి మరణాలకు కారకులైన వాహనచోదకులపై హత్యానేరం లాంటి సెక్షన్లు నమోదు చేయడమే గాక వారు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా ఉండేవిధంగా చట్టాలను సవరించాలి. అంతేకాని ఆదాయం వస్తుంది కదా అనుకొంటూ జరిమానాలతో సరిపెట్టు కొంటూ, ఇలానే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యువు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు. వేలాది మంది జీవితాలు అర్ధాంతరంగా ముగియక తప్పదు. ●

# ఉపాధికి హామీలేని బడ్జెట్!


డాక్టర్ తిరునహరి శేషు

ఏడు ప్రాధాన్యతా అంశాలతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ కొవిడ్ అనంతరం దేశం ఎదుర్కొంటున్న అత్యంతప్రధానమైన సమస్యలైన ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకి స్వయంఉపాధికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఆశ్చర్యమేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న ఆర్థిక మందగమన పరిస్థితులలో వేలాదిమంది ఉద్యోగులు ఉపాధి కోల్పోతున్న తరుణంలో బడ్జెట్‌లో ఉపాధి ఉద్యోగాల కల్పనకి చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. 2006 నుండి దేశవ్యాప్తంగా విస్తృతంగా అమలవుతున్న మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రామ్‌కి గత మూడు బడ్జెట్లో వరుసగా నిధులు కోతపెట్టడం వలన పథకంలక్ష్యం నీరుగారిపోయే ప్రమాదం ఏర్పడింది. 113.7 మిలియన్ కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఈ పథకానికి 2021-22బడ్జెట్‌లో 98వేల కోట్ల రూపాయలు 2022-23బడ్జెట్‌లో 75వేల కోట్లరూపాయలు 2023-24బడ్జెట్‌లో కేవలం 60వేలకోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. అంటే ఈ బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి21.6 శాతం నిధులను తగ్గించారు. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుచేసి గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యంలేని వారికి వంద రోజుల పనిదినాలు కల్పించడానికి 2.72 లక్షల కోట్ల రూపాయలు అవసరమవుతుంది. కానీ ఈ బడ్జెట్‌లో ఉపాధి హామీపథకానికి కేవలం60వేల కోట్లరూపాయలు కేటాయించడంతో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికిహామీ దొరకదేమో అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిధులలేమితో పథకంఅమలుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయనేది వాస్తవం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీప్రకారంగా భారతదేశంలో నిరుద్యోగం 8.3గా ఉన్నది. దీనిలో గ్రామీణప్రాంతాలలో నిరుద్యోగం 9 శాతం కంటే ఎక్కువగా ఉన్నదని సర్వేసంస్థ తననివేదికలో వెల్లడిచేసిన తరుణంలోఉపాధిహామీ పథకానికి నిధులు తగ్గించడంతో నిరుద్యోగం మరింత పెరిగేప్రమాదం లేకపోదు. 2021- 22బడ్జెట్ పెడుతున్న సమయంలో ఎన్నికలున్న కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అసొంరాష్ట్రాలకు పెద్దఎత్తున నిధులు కేటాయించినట్లుగానే తొమ్మిది రాష్ట్రాలకి జరుగుతున్న శాసనసభ ఎన్నికలను 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని రైతులు మహిళలు వేతనజీవులు గిరిజనులపైన ఈ బడ్జెట్‌లోవరాలజల్లు కురిపించినట్లుగా కనిపిస్తుంది. నాగాలాండ్ మేఘాలయ, త్రిపుర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గిరిజనుల ప్రాబల్యం ఎక్కువ కాబట్టి ఆ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపుకోసం గిరిజన సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట వేసారనే చెప్పాలి. వ్యవసాయరంగంలో సంస్కరణలు కేటాయింపులు రుణపరిమితి లక్ష్యం పెంపు (20లక్షల కోట్లు) వేతన జీవులకు వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితి పెంపు ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ అన్న యోజనపథకంద్వారా 80కోట్ల పేదలకు ఉచిత బియ్యంపంపిణీ ప్రధానమంత్రి ఆవాస్‌యోజన ఇళ్ల నిర్మాణ పథకానికి 70వేల కోట్లరూపాయల కేటాయింపులు ఆహ్వానించదగినవే రైల్వేలకి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణానికి నిధులు కేటాయించిన విధంగానే విద్య, ఆరోగ్యరంగాలకు మరిన్నినిధులుకేటాయిస్తే బాగుండేది. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో కూడా తెలంగాణ రాష్ట్రానికి నిరాశఎదురైందనే చెప్పాలి. విభజన చట్టంలో పొందుపరిచిన హామీల ప్రస్తావన లేకుండా రైల్వే ప్రాజెక్టులు నీటిపారుదల ప్రాజెక్టుల నిధులప్రస్తావన లేకుండాజాతీయహోదా ప్రస్తావన లేకుండా జాతీయ విద్యాసంస్థల కేటాయింపులేకుండా మరొకసారి కేంద్రబడ్జెట్ నిరాశ పరిచిందనే చెప్పాలి. 45 లక్షల కోట్లరూపాయల బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగానే ఉన్నాయి. కానీ కేటాయింపులు పూర్తిస్థాయిలో ఖర్చుచేసి లక్ష్యాలను సాధించినప్పుడే విజన్ ఫర్ అమృత్‌కాల్‌కి సార్థకత చేకూరుతుంది. ●

# కేన్సర్ గురించి అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

కేన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ఫిబ్రవరి 4న ప్రపంచ కేన్సర్ రోజుగా గుర్తిస్తారు. 'ఇంటర్నేషనల్ యూనియన్ ఎగెనెస్ట్ కేన్సర్ సంస్థ ప్రతియేటా ఫిబ్రవరి 4న కేన్సర్ దినోత్సవంగా జరిపి ప్రజలలోకి కేన్సర్ అవగాహనను తీసుకెళ్లేందుకు కృషి ప్రారంభించింది. ఆ సంస్థలో మొత్తం 100 దేశాలు కేన్సర్‌వ్యాధి మీద యుద్ధంచేస్తున్న 350సంస్థలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. వీరందరూ మీడియా ద్వారా కేన్సర్ వ్యాధి ప్రమాదాన్ని ప్రచారం చేయాలని పాలనా విధానాలలో కేన్సర్ వ్యతిరేక చర్యలు చేపట్టేలా ప్రభుత్వాలమీద ఒత్తిడి తేవడం కూడా వారు చేస్తున్నపని. 2006 నుండి ఫిబ్రవరి 4 కేన్సర్ డేగా జరుపుతూ తగిన చర్యలు చేపట్టారు. అసలు కేన్సర్ అంటే ఏమిటి? సాధారణంగా మన శరీరంలో కణవిభజనలు ఒక క్రమపద్ధతిలో నియంత్రించబడతాయి. కొన్ని సందర్భాల్లో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణసమూహాలను ఏర్పరుస్తాయి. ఈ కణ సమూహాలను 'కంతి' (ట్యూమర్) అంటారు. అటువంటి కొన్ని ప్రమాదకరమైన వాటిని కేన్సర్ అని వ్యవహరిస్తారు. ఈ రకమైన పెరుగుదలకు ఒక స్పష్టమైన విధి ఉండదు. కేన్సర్ గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'ఆంకాలజీ' అంటారు. కేన్సర్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వ్యాధి. కేన్సర్ మహమ్మారి యేటా రూ. 41,17,000 కోట్లు హరిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మూడింట రెండొంతుల కేన్సర్ మరణాలు పేద, మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తున్నాయి. అందులో ఎక్కువ భాగం ముందుగా గుర్తించి చికిత్సఅందించడం ద్వారా నయం చేయవచ్చని డబ్ల్యుహెచ్‌ఒ వెల్లడించింది. కేన్సర్ అనేది ఏ వయస్సు వారికైనా రావచ్చు. ఆడవారికి, మగవారికి కూడా రావచ్చు. శరీరంలో నోరు, గొంతు, ఎముకలు, రొమ్ము, చర్మం మున్నగు ఏ భాగానికి అయినా రావచ్చు. శరీరంలో ఏదైనా అవయవానికి కేన్సర్ సోకితే తొలిదశలో లక్షణాలు అంతగా కనిపించవు. వ్యాధి సోకిన అవయవాన్ని బట్టి దీని నిర్ధరణ పరీక్షలు కూడా వేర్వేరుగా ఉంటాయి. కొన్ని రకాల కేన్సర్లనూ ఒకే విధమైన పరీక్షతో తెలుసుకోవడం సాధ్యంకాదు. కేన్సర్ అంటువ్యాధి కాదు. అలాగే వంశపారంపర్యంగా వచ్చే అవకాశం కూడా తక్కువే. అయితే రొమ్ము, థైరాయిడ్, పెద్దపేగు, పాంక్రియాస్ కేన్సర్లు జన్యుపరంగా సంక్రమిస్తాయి. కుటుంబంలో ఎవరికైనా ఈ కేన్సర్లు వస్తే వచ్చే ప్రమాదం ఉంది. కేన్సర్లను తొలిదశలో గుర్తించకపోతే ఇతర భాగాలకూ వ్యాపించి, చికిత్సకు సైతం ఏమాత్రం తగ్గుముఖం పట్టవు. కాబట్టి దీనిపై అవగాహనతో ఎదుర్కోవాలి. కేన్సర్‌కు కారణాల్లో ఆధునిక జీవన శైలి ప్రధానమైంది. మద్యం, పొగతాగడం, ఆహార పదార్థాల్లో రంగులు వినియోగం, రసాయనాలు వాడటం, హార్మోన్లు అధికంగా వాడటం, అధిక బరువు,




నేడు ప్రపంచ కేన్సర్ దినోత్సవం

కాలుష్యం, క్రిమిసంహారకాలు, చికిత్సలో భాగంగా లేదా ప్రమాదవశాత్తు రేడియేషన్‌కు గురికావడం, తరచూ వేధించే ఇన్ఫెక్షన్లు, ఇవన్నీ కేన్సర్‌కు కారకాలు. కొన్ని రకాల కేన్సర్లను రాకుండా వ్యాక్సిన్ వేసుకోవచ్చు. వాటిలో గర్భాశయ ముఖద్వారా కేన్సర్‌కు ప్రధాన కారణం హెచ్‌ఐవి వైరస్. కాబట్టి దీనికి వ్యాక్సిన్ వేసుకుని నివారించవచ్చు. 9ఏళ్ల పైబడిన బాలిక నుంచి 40ఏళ్ల మహిళల వరకు ఈ వ్యాక్సిన్ వేయించుకోవచ్చు. అలాగే అండాశయం, గొంతు కేన్సర్ రాకుండా కూడా ఇది అడ్డుకుంటుంది. కేన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటుంది. కేన్సర్‌ను తొలిదశలోనే గుర్తించడం, దానికి ఇతర అవయవాలకు విస్తరించే గుణం ఉందా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. సర్జరీ, మందులు, థెరపీలు కూడా దీనిపైనే ఆధారపడి ఉంటాయి. కేన్సర్‌ను జయించడం, త్వరగా గుర్తించడంతోపాటు ఆ కణితుల పరిమాణం, దశ, గ్రేడింగ్ కూడా చాలా ముఖ్యం. కేన్సర్‌కు వయసుతో సంబంధం లేదు. అన్ని వయసుల వారూ దీనిబారిన పడే అవకాశాలు మెండుగా ఉంటాయి. కానీ చిన్నపిల్లల్లో వచ్చే కేన్సర్లను చాలా వరకు పూర్తిగా నయం చేయగలిగినవే. అయితే వయస్సు పెరిగే కొద్దీ కేన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ఈ సమయంలో వచ్చే కేన్సర్ల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే కేన్సర్ చికిత్సను కూడా వయస్సును బట్టి నిర్ధారిస్తారు. కేన్సర్ కణాలను నిర్వీర్యం చేయడానికి కీమోథెరపీ, రేడియో థెరపీలతోపాటు ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో చేసే కీహోల్ సర్జరీలు కూడా నేడు అందుబాటులో ఉన్నాయి. సర్జరీ తర్వాత రేడియో, కీమో, హార్మోన్ థెరపీ లాంటివి చేసినా, లేక థెరపీల తర్వాత సర్జరీచేసినా చికిత్స అంతటితో అయిపోయిందని భావించరాదు. క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలి. కేన్సర్‌కణం శరీరంలో ఎక్కడుందనే విషయం తెలుసుకోవడం కష్టం. ఏ అవయవానికి సోకిందనే అనుమానం ఉంటేదానికి సంబంధించిన పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. ప్రభుత్వాలు చర్యలలో భాగంగా పొగాకు వాడకంపై యుద్ధం ప్రకటించడం, సిగరెట్ తయారీ కంపెనీలు వ్యాపార ప్రకటనలు ఇవ్వడాన్ని నిషేధించాయి. అదేవిధంగా బీడీకట్టల మీద పుర్రె గుర్తు ముద్రణతో కేన్సర్ భయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లగలిగారు. మత్తుపానీయ ప్రకటనల మీద నిషేధం తీసుకువచ్చారు. మనదేశంలో నోటికేన్సర్ కేసులు అధికంగా నమోదవడానికి కారణం గుట్కా వాడకమే. భారతదేశంలో 80 శాతం మందికి కేన్సర్ ముందుగా గుర్తుపట్టలేకపోతున్నారు. కేన్సర్‌పై అవగాహన పెరగాలి. లేటు వయస్సు వారికి ఎక్కువగా కేన్సర్ వస్తున్నది. కేన్సర్ కష్టనష్టాల గురించి ప్రజలకు తెలియచేసి అవగాహన కల్పించాలి. కేన్సర్ వ్యాధిని నయం చేయడానికి శస్త్రచికిత్స, రేడియేషన్, కీమోథెరపీ అవసరం. ఆరోగ్యపు అలవాట్లను, ఆహారపు అలవాట్లను 30 నుంచి 40 ఏళ్ల వయస్సు నుంచే ప్రారంభించాలి. తొలిదశలోనే కేన్సరును గుర్తించి చికిత్స పొందాలి. ధూమపానం, సురాపానం, గుట్కా, జర్దాకిల్లీలు మానాలి. పండ్లు, కూరగాయలు పీచు పదార్థం ఎక్కువగానూ, కొవ్వు తక్కువగానూ ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. కేన్సరు బారి నుండి శరీరాన్ని రక్షించుకోవాలి. స్క్రీనింగ్ పరీక్షలు జరపాలి. ●

# ప్రజావాక్కు



## బస్ షెల్టర్లు నిర్మించాలి

హైదరాబాద్ నగరం దినదినాభివృద్ధి చెందుతూ విశ్వనగరంగా ప్రపంచపటంలో పేరుగాంచుతుంది. అలాగే ప్రజలకు జనాభా తగ్గట్టుగా రవాణా సౌకర్యాలు మెరుగుపర్చేందుకు బస్, సబర్బన్ రైళ్లు, మెట్రో సౌకర్యాలు మెరుగుపడుతున్నవి. ముఖ్యంగా హైదరాబాద్ చుట్టూ జాతీయరహదారులు ఉన్నందువల్ల వాహనాల రాకపోకలు అధికం. ఈమధ్యకాలంలో రవాణా సౌకర్యాల కొరకు నగరంలో ఎక్కడ చూసినా ఫ్లైఓవర్లు, స్కై వాక్ వంతెనలు నిర్మించడం అభినందనీయం. అలాగే రహదారులను కూడావిస్తరించడంలో భాగంగా బస్‌ప్రయాణీకుల బస్ షెల్టర్లు తొలగించి తరువాత రహదారులు వెడల్పు చేసిన తరువాత మరల షెల్టర్లు నిర్మించడంలో అధికారులు విస్మరిస్తున్నారు. దీనివలన పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు, స్త్రీలు, రోడ్డుపై నిలబడి బస్సుల కొరకు ఎదురుచూడవలసిన పరిస్థితి నెలకొని ఉంది. కావున రోడ్డు విస్తరించిన తరువాత వెంటనే తొలగించిన అత్యాధునిక బస్ షెల్టర్లు నిర్మించాలి.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## ఆశా వర్కర్స్ అవసరం

భారతదేశంలో 10 లక్షలకుపైగా ఆశావర్కర్స్ పనిచేస్తున్నారు. ఆశా అనగా అక్రెడిటేడ్ షోషల్ హెల్త్ యాక్టివిస్ట్ అని అర్థం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్యసిబ్బందిని నియమించడం జరుగుతుంది. అదేవిధంగా ఆశావర్కర్లను కూడా నియమించాలి. కరోనా వైరస్‌కాలంలో దాదాపుగా గత మూడు సంవత్సరాల కాలంనుండి ఆశా వర్కర్లు ఫ్రంట్‌లైన్ వారియర్లుగా వైద్య సేవలుఅందిస్తున్నారు. గ్రామగ్రామాన నూతనంగా ఆశావర్కర్లను నియమించాలి. వీరికి ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యుహెచ్‌ఒ సేవలందించిన వారికి గ్లోబల్ హెల్త్‌లీడర్ అవార్డులను ప్రకటించడం జరుగుతుంది. వీరి సేవలను మెరుగుపరచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ఉచితాలు ఎందుకు?

ఇటీవల కాలంలో మనదేశంలో కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజలకు అన్ని ఉచితంగా ఇస్తామంటున్నారు. ఇస్తున్నారు. ఇందువలన కొన్నిరోజులకు దేశ ఆర్థిక వ్యవస్థ చితికిపోతుంది. తాగునీరు, సాగునీరు ఇస్తే సరిపోతుంది. ప్రజలకుఅన్నవస్త్రాలకు లోటులేకుండా చేస్తే సరిపోతుంది. కాని అన్ని రకాల ఉచితాలు వద్దు. ఇందువలన శ్రీలంక పరిస్థితి మనకు వచ్చే అవకాశం ఉంది. జనాభాకు తగ్గట్టు వనరులు పెంపొందింపచేయాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

## టిఎస్‌పిఎస్‌సి నిర్ణయం సరికాదు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 మెయిన్స్ ప్రధాన పరీక్షలను ఒక్క హైదరాబాద్‌లోనే నిర్వహించాలని అనుకోవడం సరికాదు. ఈ నిర్ణయంవల్ల రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు రాసే వేల అభ్యర్థులు ఇబ్బందులు పడాల్సివస్తుంది. వారంరోజులు వివిధ హాస్టళ్లలో, హోటళ్లలో ఉంటూ పరీక్షలు రాయడం అనేదిఆర్థికంగానేకాక, మానసిక, శారీరక, సర్దుబాటు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీనివల్ల అందరి అభ్యర్థుల సమాన అవకాశాలు దెబ్బతింటాయి. యుపిఎస్‌సి మెయిన్స్, జెఇఇ మెయిన్స్ పరీక్షలు దేశవ్యాప్తంగా అనేక రోజులు జరుగుతుండగా టిఎస్‌పిఎస్‌సి కేవలం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు నిర్వహించలేదా? ఇంతకుముందు ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో ఎపిపిఎస్‌సి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు అనేక నగరాల్లో ప్రశాంతంగా నిర్వహించింది. మొన్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా జరుగగా హైదరాబాద్‌లోనే సమస్యలు తలెత్తాయి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

## ఛార్జీలు తగ్గించాలి

వందే భారత్ రైలు 130 కిలోమీటర్ల వేగంతో అత్యంత వేగంగా గమ్యానికి చేరుస్తుండడం మన ప్రయాణీకులకు ఒక గొప్ప వరం. వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్యవిషయం ఏమిటంటే సికింద్రాబాద్‌నుంచి విజయవాడకు 905రూపాయల ఛార్జీకాగా నాలుగు గంటల సమయంపడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండడంతోఅవి ధనికులరైళ్లుగా మారేప్రమాదం ఉంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని వందే భారత్ రైళ్ల ఛార్జీలు తగ్గించి వాటిని మధ్యతరగతి ప్రయాణీకులకు అందుబాటులో తేవాలి.


-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మత్తులో యువత

గంజాయి మత్తు యువత జీవితాలను నాశనం చేస్తుంది. మొదట ఫ్యాషన్‌గా ప్రారంభించి చివరికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి లభ్యత విపరీతంగా పెరిగింది. రాష్ట్రంలో గజాయి నిరోధక ప్రత్యేక పోలీసు ఫోర్స్‌ని ఏర్పాటు చేసి గంజాయి ముఠాపై ఉక్కుపాదం మోపాలి.

-ఎస్.రామారావు, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# విజయవాడ వార్త



'జగనన్న విదేశీ విద్యాదీవెన'

# రాష్ట్రచరిత్రలో సువర్ణ అధ్యాయం

- పేదవిద్యార్థులు ప్రపంచంలోనే టాప్ వర్సిటీల్లో చదువుకునే అవకాశం
- మీకు అక్కడ ఎలాంటి ఇబ్బందున్నా ఒక్క ఫోన్‌కాల్ దూరంలో నేనుంటా
- టాప్ 200 విదేశీ వర్సిటీల్లో 213 మంది విద్యార్థులకు అడ్మిషన్లు
- 213 మంది విద్యార్థులకు తొలి విడతగా రూ.19.95కోట్ల సాయం విడుదల







**అమరావతి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్న విదేశీ విద్యా దీవెన రాష్ట్ర చరిత్రలోసువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది.. ప్రతిభ ఉండి గొప్పగొప్ప యూనివర్సిటీల్లో సీట్లు సాధించి ఫీజులు కట్టలేక వెనకడుగు వేస్తున్న మన పిల్లలకు ఈ ప్రభుత్వం అండగా నిలబడుతోంది.. మన పిల్లలు బాగాచదువుకోవాలి.. ప్రపంచ వేదికపై మన ఆంధ్ర రాష్ట్ర జెండా ఎగురవేయాలి.. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ద్వారా గరిష్టంగా రూ.1.25 కోట్లులు చెల్లిస్తున్నాం.,. టాప్ 200 యూనివర్సిటీల్లో సీట్లు సాధించిన 213 మంది మన పిల్లలకు తొలిసారిగా 19.95 కోట్ల సాయం అందిస్తున్నాం.

# పేదవిద్యార్థులకు 'జగనన్న విదేశీ విద్యాదీవెన' చేయూత

**గుంటూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పేద విద్యార్థులు ప్రపంచంలోనే అత్యున్నత యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పించే లక్ష్యంతో సిఎంవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ద్వారా ఆర్థికాసయం అందిస్తున్నారని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డొక్కామాణిక్యవరప్రసాదరావు అన్నారు. శుక్రవారం తాడేపల్లిలోనిసిఎం క్యాంపు కార్యాలయం నుంచి సిఎంవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విదేశీ విద్యాదీవెన పథకంను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా టాప్ 200 యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందిన రాష్ట్రంలోని 213 మంది విద్యార్థులకు మొదటి విడత ఆర్థికసాయం రూ.19.95 కోట్లను సిఎం కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు ఆన్‌లైన్‌లోజమచేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాదరావు, జిల్లా కలెక్టర్ఎం. వేణుగోపాల్‌రెడ్డి,రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావుపాల్గొన్నారు.. జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంకు అర్హతం పొందిన 21 మంది విద్యార్థులకు మంజూరు చేసిన మొదటి విడత ఆర్థికసాయం 1,21,01,304 చెక్కును లబ్దిదారులకు అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా జిల్లాలో 21 మంది విద్యార్థులు విదేశాల్లో విద్యను అభ్యసించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పథకంపై గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించి క్యూఎస్ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా ఏటా కనీసం 1000 మంది విద్యార్థులు విదేశాల్లోవిద్యను అభ్యసించేందుకు అవసరమైన శిక్షణపై



జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కార్యక్రమంలో కలెక్టరేట్ వీసీ హాలు నుంచి పాల్గొన్న ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాదరావు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

సంబంధిత శాఖ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యావిప్లవంలో భాగంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోకొత్త పథకం జగనన్న విదేశీ విద్యాదీవెన పథకంకు శ్రీకారంచుట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనారిటీ, ఈబీసీ, కాపు విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తారన్నారు. ఏడాది ఆదాయంరూ.8లక్షల లోపు ఉండి, 35 సంవత్సరాల లోపుఉన్నవారు ఈ పథకానికి అర్హులని అన్నారు. సచివాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలోరాష్ట్ర శాలివాహన, కుమ్మరి కార్పొరేషన్ చైర్మన్‌మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవానీ మణికంఠ, రాష్ట్ర ఎస్ఆర్ఈడీసి డైరెక్టర్ కొత్త చిన్నప్పరెడ్డి, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మధుసూదనరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమంలో 11 ఫిర్యాదులు

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా 11 మంది నుండి ఫోన్‌లో వారి సమస్యలను ఆలకించారు. వీటిలో ట్రాఫిక్,అసాంఘిక శక్తులు,కుటుంబ కలహాలు,ఆర్థిక నేరాలు,స్థలం తగాదాలకు సంబంధించినవి ఉన్నాయి. వీటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## టైల్స్ పగులకుండా జాగ్రత్తగా వేయాలి

### : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త**

రామవరప్పాడు,ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న ఎయిర్‌పోర్ట్ కారిడార్ పేల్లో నూతనంగా మోడల్ మ్యాన్‌హోల్స్ ఫ్రేమ్స్‌లను ఏర్పాటు చేఊయడం,అవి ఫ్లోరింగ్ టైల్స్‌లో కలిసిపోయే విధంగా చేసిన పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ టైల్స్‌ను పగులకుండా జాగ్రత్తగా చూసి వేయాలని పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్‌పోర్ట్ కారిడార్ పనుల నాణ్యత విషయంలో ఏ విధమైన రాజీ లేకుండా ఎప్పటికప్పుడు నాణ్యతా ప్రమాణాలు స్వయంగా పరిశీలించి,పనుల వివరాలడిగి తెలుసుకొని పలు సూచనలిచ్చారు. కారిడార్ పనులను వాటి వివరాలను,ఎటువంటి ఇబ్బందులున్నాయో అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఇంకా రామవరప్పాడు రింగు నుండి నిడమానూరు జంక్షన్ వరకు 3.5 కిలోమీటర్ల మేరకు జరగాల్సిన పనులను 15 రోజుల లోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏఎస్ఎన్ ప్రసాద్,నారాయణమూర్తి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వేబ్రిడ్జి వరకు బిటి రోడ్డు వేయాలి

### : మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్


**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 3,ప్రభాతవార్త**ఎక్సెల్ ప్లాంట్ ప్రవేశ ద్వారం నుండి వే బ్రిడ్జి వరకు ఉన్న మార్గాన్ని బిటి రోడ్డు వేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్,ఐకానిక్ పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించి అధికారులకు పలు సూచలు చేశారు. పనులు త్వరగా పూర్తిచేయాలని ప్రవేశ ద్వారం వద్ద సెక్యూరిటీ గార్డు రూం,ప్లాంట్ ఆవరణలో జరుగుతున్న రోడ ఒడ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఐకానిక్ పార్క్ ప్రహరీగోడ నిర్మాణ పనులను,పార్కు ఆవరణలో చేపట్టిన ప్లాంటేషన్ పనులు వేగవంతం చేసి త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,ఏడిహెచ్ శ్రీనివాస్,శానిటరీ ఇనస్పెక్టరుల ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## క్యాన్సర్ రోగులకు కేశదానంతో మద్దతు

**విజయవాడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయవాడ హెచ్‌సిజీ క్యాన్సర్ సెంటర్ ప్రచారంలో భాగంగా హైయిర్ డొనేషన్ డ్రైవ్, స్టాండ్స్ ఆఫ్ హోప్‌కు నాయకత్వం వహించింది. శుక్రవారం హెచ్‌సిజీ క్యాన్సర్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో




ఆయన మాట్లాడుతూ హెచ్‌సిజి వైద్యులు, ఇతర సహాయక సిబ్బంది పాల్గొన్న మెగా ఈవెంట్ ద్వారా పెద్ద సంఖ్యలో క్యాన్సర్‌తో పోరాడుతున్న వారికి జుట్టును దానం చేయడానికి, క్యాన్సర్ రోగుల ఆత్మ విశ్వాసం, ఆత్మగౌరవాన్ని పెంపొందించాన్ని లక్ష్యంగా తీసుకొని, ప్రపంచ కాన్సర్ దినోత్సవం థీమ్‌తో వైద్యరంగంలో ముందడుగు చర్య తీసుకోవడమేనన్నారు. దానంతో వచ్చిన జుట్టును రోగుల విగ్గుకు ఉపయోగిస్తామని విజయవాడ హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తెర్గి యువకిషోర్ మాట్లాడుతూ డొనేషన్ డ్రైవ్‌ను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. అనంతరం పలు మహిళలకు సర్టిఫికెట్స్ మొమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ రేడియాలజిస్ట్ వివిఎన్ రావు, కె.రవికిరణ్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, బి.సీత రామిరెడ్డి, సాయి భార్గవ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

ఏలూరు రోడ్ బ్రాంచ్, విజయవాడ

**డిమాండ్ కమ్ పునః స్వాధీనత - జప్తు నోటీసు**

దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) అంగీకరించిన నియమాల ప్రకారం ఋణ సదుపాయం యొక్క అసలు వడ్డీని తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు పై సదరు ఋణ సదుపాయాలకు సంబంధించి ఖాతాల యొక్క ఆపరేషన్ నిర్వహణ క్రమరాహిత్యంగా ఉందని ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఋణగ్రహీత/లు డిఫాల్ట్‌కు పాల్పడినందున, గ్యారంటర్లు వారిచే అమలు చేయబడిన లెటర్ ఆఫ్ గ్యారంటీ ప్రకారం బ్యాంక్‌కు బకాయి మొత్తాన్ని చెల్లించవలసి ఉంది. తదనుగుణంగా, **తేది:27-12-2022** తేదీ గల డిమాండ్ నోటీసు/లు చివరిగా తెలిపిన వారి చిరునామాలకు జారీ చేయబడినవి. కానీ సదరు నోటీసులు అందకుండా తిరిగి వచ్చినవి మరియు అందువలన బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయబడుతుంది.

| క్ర. సం. | ఋణగ్రహీత పేరు & చిరునామా | తాకట్టు పెట్టిన చిరాస్తి వివరాలు | బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి) |
|---|---|---|---|
| 1. | శ్రీ దొడ్డపనేని మోహిత్ వంశీ, డి.నెం. 4-27-8, రాయప్పరాజు వీధి, చిట్టి నగర్, విజయవాడ, పిన్‌కోడ్ - 520001. లోన్ ఖాతా నెం. : 58990600000173 లోను స్వభావం : బరోడా ఆటో లోన్ (టెర్మ్‌లోన్) | వెహికల్ మేక్ కంపెనీ: MARUTI SUZUKI INDIA LTD; వెహికల్ మోడల్ : MARUTI SWIFT ZDI AMT; వెహికల్: రిజిస్ట్రేషన్ నెం. AP16 FB 1189; నోటీసు తేది: 27.12.2022 | రూ.8,30,000/- (అక్షరాల ఎనిమిది లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) దానిపై వ్యయాలు, ఛార్జీలతో పాటు అంగీకరించిన రేట్ల వంతున తేది:19-02-2018 నుండి వర్తింపుతో దానిపై తదుపరి వర్తించని వడ్డీ |

చెల్లింపు లేదా రాబట్టుకొనే వరకు వ్యయాలు, ఛార్జీలు, ఇతర మనీలతో పాటు అంగీకరించిన రేట్ల వంతున **తేది:19-02-2018** నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి పడినారు. మరియు మీ అందరిచే అది చెల్లించబడాలి. అందువలన బ్యాంక్ ఆఫ్ బరోడా అయిన మేము ఈ నోటీసు తేదీ నుండి 15 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీ అందరినీ సంయుక్తగా మరియు విడివిడిగా కోరుతున్నాము. చెల్లించుటలో మీరు విఫలమైతే, ఋణం/తాకట్టు అగ్రిమెంట్/లులో లభించే అధికారాల ప్రకారం సహాయం తీసుకొనేందుకు మరియు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా తాకట్టు పెట్టిన చరాస్తిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు (జప్తు చేయుటకు మరియు వాటిని విక్రయించి మీరు బకాయి పడిన మొత్తం నిమిత్తం అమ్మకం రాబడులను సర్దుబాటు చేసేందుకు మాకు తప్పనిసరి అవుతుంది. అమ్మకం రాబడులు సర్దుబాటు చేసిన తర్వాత ఏదైనా మొత్తం తగ్గితే, మేము సమర్థ న్యాయస్థానంలో మీ అందరిపై సివిల్, క్రిమినల్ మరియు ఇతర మిసిలేనియస్ ప్రొసీడింగ్స్ తీసుకుంటాము మరియు అట్టి సందర్భంలో మీరు అన్ని వ్యయాలు, నష్టాలు మరియు పరిణామాలకు పూర్తిగా బాధ్యులు అవుతారు.

తేది: 03-02-2023, ప్రదేశం: విజయవాడ సం/- బ్రాంచి మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

ఏలూరు రోడ్డు బ్రాంచ్, విజయవాడ

**డిమాండ్ కమ్ పునః స్వాధీనత - జప్తు నోటీసు**

దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) అంగీకరించిన నియమాల ప్రకారం ఋణ సదుపాయం యొక్క అసలు వడ్డీని తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు పై సదరు ఋణ సదుపాయాలకు సంబంధించి ఖాతాల యొక్క ఆపరేషన్ నిర్వహణ క్రమరాహిత్యంగా ఉందని ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఋణగ్రహీత/లు డిఫాల్ట్‌కు పాల్పడినందున, గ్యారంటర్లు వారిచే అమలు చేయబడిన లెటర్ ఆఫ్ గ్యారంటీ ప్రకారం బ్యాంక్‌కు బకాయి మొత్తాన్ని చెల్లించవలసి ఉంది. తదనుగుణంగా, **తేది:16-12-2022** తేదీ గల డిమాండ్ నోటీసు/లు చివరిగా తెలిపిన వారి చిరునామాలకు జారీ చేయబడినవి. కానీ సదరు నోటీసులు అందకుండా తిరిగి వచ్చినవి మరియు అందువలన బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయబడుతుంది.

| క్ర. సం. | ఋణగ్రహీత పేరు & చిరునామా | తాకట్టు పెట్టిన చిరాస్తి వివరాలు | బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి) |
|---|---|---|---|
| 1. | భవనం చంద్ర శేఖర్ రెడ్డి, డి.నెం.6-172, అన్నపూర్ణ రెసిడెన్సీ రోడ్డు, కరెన్సీ నగర్, మోర్ షాప్ దగ్గర, విజయవాడ లోన్ ఖాతా నెం. : 58990600000416 లోను స్వభావం : ఆటో లోన్ | వెహికల్ మేక్ కంపెనీ: TATA SAFARI STORME EX4X2, 7S; వెహికల్ మోడల్ : 2018; వెహికల్: రిజిస్ట్రేషన్ నెం. AP07EF7797; నోటీసు తేది: 16.12.2022 | రూ.14,76,145.81 పై. (అక్షరాల పద్నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల నూట నలభై అయిదు రూపాయల ఎనభై ఒక పైసలు మాత్రమే) దానిపై వ్యయాలు, ఛార్జీలతో పాటు అంగీకరించిన రేట్ల వంతున తేది:06-09-2022 నుండి కాంట్రాక్చువల్ రేట్ ప్రకారం వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు. |

చెల్లింపు లేదా రాబట్టుకొనే వరకు వ్యయాలు, ఛార్జీలు, ఇతర మనీలతో పాటు అంగీకరించిన రేట్ల వంతున **తేది: 06-09-2022** నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి పడినారు. మరియు మీ అందరిచే అది చెల్లించబడాలి. అందువలన బ్యాంక్ ఆఫ్ బరోడా అయిన మేము ఈ నోటీసు తేదీ నుండి 15 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీ అందరినీ సంయుక్తగా మరియు విడివిడిగా కోరుతున్నాము. చెల్లించుటలో మీరు విఫలమైతే, ఋణం/తాకట్టు అగ్రిమెంట్/లులో లభించే అధికారాల ప్రకారం సహాయం తీసుకొనేందుకు మరియు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా తాకట్టు పెట్టిన చరాస్తిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు (జప్తు చేయుటకు మరియు వాటిని విక్రయించి మీరు బకాయి పడిన మొత్తం నిమిత్తం అమ్మకం రాబడులను సర్దుబాటు చేసేందుకు మాకు తప్పనిసరి అవుతుంది. అమ్మకం రాబడులు సర్దుబాటు చేసిన తర్వాత ఏదైనా మొత్తం తగ్గితే, మేము సమర్థ న్యాయస్థానంలో మీ అందరిపై సివిల్, క్రిమినల్ మరియు ఇతర మిసిలేనియస్ ప్రొసీడింగ్స్ తీసుకుంటాము మరియు అట్టి సందర్భంలో మీరు అన్ని వ్యయాలు, నష్టాలు మరియు పరిణామాలకు పూర్తిగా బాధ్యులు అవుతారు.

తేది: 03-02-2023, ప్రదేశం: విజయవాడ సం/- బ్రాంచి మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

ఏలూరు రోడ్ బ్రాంచ్, విజయవాడ

**డిమాండ్ కమ్ పునః స్వాధీనత - జప్తు నోటీసు**

దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) అంగీకరించిన నియమాల ప్రకారం ఋణ సదుపాయం యొక్క అసలు వడ్డీని తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు పై సదరు ఋణ సదుపాయాలకు సంబంధించి ఖాతాల యొక్క ఆపరేషన్ నిర్వహణ క్రమరాహిత్యంగా ఉందని ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఋణగ్రహీత/లు డిఫాల్ట్‌కు పాల్పడినందున, గ్యారంటర్లు వారిచే అమలు చేయబడిన లెటర్ ఆఫ్ గ్యారంటీ ప్రకారం బ్యాంక్‌కు బకాయి మొత్తాన్ని చెల్లించవలసి ఉంది. తదనుగుణంగా, **తేది:27-12-2022** తేదీ గల డిమాండ్ నోటీసు/లు చివరిగా తెలిపిన వారి చిరునామాలకు జారీ చేయబడినవి. కానీ సదరు నోటీసులు అందకుండా తిరిగి వచ్చినవి మరియు అందువలన బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయబడుతుంది.

| క్ర. సం. | ఋణగ్రహీత పేరు & చిరునామా | తాకట్టు పెట్టిన చిరాస్తి వివరాలు | బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి) |
|---|---|---|---|
| 1. | శ్రీ యర్రభనేని శంకరరాజు, డి.నెం.44-14/3-17/3, తుంగం రాములు వీధి, అంజనేయస్వామి గుడి దగ్గర, మధురానగర్, విజయవాడ - 520011. లోన్ ఖాతా నెం. : 58990600000160 లోను స్వభావం : బరోడా ఆటో లోన్ (టెర్మ్‌లోన్) | వెహికల్ మేక్ కంపెనీ: MARUTI SUZUKI INDIA LTD; వెహికల్ మోడల్ : MARUTI DIZIRE ZDI+; వెహికల్: రిజిస్ట్రేషన్ నెం. AP16ER1216; నోటీసు తేది: 27.12.2022 | రూ.9,34,000/- (అక్షరాల తొమ్మిది లక్షల ముప్పై నాలుగు వేల రూపాయలు మాత్రమే) దానిపై వ్యయాలు, ఛార్జీలతో పాటు అంగీకరించిన రేట్ల వంతున తేది:30-01-2018 నుండి వర్తింపుతో దానిపై తదుపరి వర్తించని వడ్డీ |

చెల్లింపు లేదా రాబట్టుకొనే వరకు వ్యయాలు, ఛార్జీలు, ఇతర మనీలతో పాటు అంగీకరించిన రేట్ల వంతున **తేది:30-01-2018** నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి పడినారు. మరియు మీ అందరిచే అది చెల్లించబడాలి. అందువలన బ్యాంక్ ఆఫ్ బరోడా అయిన మేము ఈ నోటీసు తేదీ నుండి 15 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీ అందరినీ సంయుక్తగా మరియు విడివిడిగా కోరుతున్నాము. చెల్లించుటలో మీరు విఫలమైతే, ఋణం/తాకట్టు అగ్రిమెంట్/లులో లభించే అధికారాల ప్రకారం సహాయం తీసుకొనేందుకు మరియు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా తాకట్టు పెట్టిన చరాస్తిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు (జప్తు చేయుటకు మరియు వాటిని విక్రయించి మీరు బకాయి పడిన మొత్తం నిమిత్తం అమ్మకం రాబడులను సర్దుబాటు చేసేందుకు మాకు తప్పనిసరి అవుతుంది. అమ్మకం రాబడులు సర్దుబాటు చేసిన తర్వాత ఏదైనా మొత్తం తగ్గితే, మేము సమర్థ న్యాయస్థానంలో మీ అందరిపై సివిల్, క్రిమినల్ మరియు ఇతర మిసిలేనియస్ ప్రొసీడింగ్స్ తీసుకుంటాము మరియు అట్టి సందర్భంలో మీరు అన్ని వ్యయాలు, నష్టాలు మరియు పరిణామాలకు పూర్తిగా బాధ్యులు అవుతారు.

తేది: 03-02-2023, ప్రదేశం: విజయవాడ సం/- బ్రాంచి మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

ఏలూరు రోడ్ బ్రాంచ్, విజయవాడ

**డిమాండ్ కమ్ పునః స్వాధీనత - జప్తు నోటీసు**

దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) అంగీకరించిన నియమాల ప్రకారం ఋణ సదుపాయం యొక్క అసలు వడ్డీని తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు పై సదరు ఋణ సదుపాయాలకు సంబంధించి ఖాతాల యొక్క ఆపరేషన్ నిర్వహణ క్రమరాహిత్యంగా ఉందని ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఋణగ్రహీత/లు డిఫాల్ట్‌కు పాల్పడినందున, గ్యారంటర్లు వారిచే అమలు చేయబడిన లెటర్ ఆఫ్ గ్యారంటీ ప్రకారం బ్యాంక్‌కు బకాయి మొత్తాన్ని చెల్లించవలసి ఉంది. తదనుగుణంగా, **తేది:21-01-2023** తేదీ గల డిమాండ్ నోటీసు/లు చివరిగా తెలిపిన వారి చిరునామాలకు జారీ చేయబడినవి. కానీ సదరు నోటీసులు అందకుండా తిరిగి వచ్చినవి మరియు అందువలన బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయబడుతుంది.

| క్ర. సం. | ఋణగ్రహీత పేరు & చిరునామా | తాకట్టు పెట్టిన చిరాస్తి వివరాలు | బకాయి మొత్తం (నోటీసు తేది నాటికి) |
|---|---|---|---|
| 1. | శ్రీ నరేంద్ర కుమార్ ముత్యాల, డి.నెం.76-8/8-17/2, భద్రయ్యగారి వీధి, జ్యోతి కాన్వెంట్, భవానిపురం, విజయవాడ - 520012. లోన్ ఖాతా నెం. : 58990600000477 లోను స్వభావం : బరోడా ఆటో లోన్ (టెర్మ్‌లోన్) | వెహికల్ మేక్ కంపెనీ: TATA MOTORS; వెహికల్ మోడల్ : TATA NEXON XM 1.5 RTQ BS4; వెహికల్: రిజిస్ట్రేషన్ నెం. AP39AD9358; నోటీసు తేది: 21.01.2023 | రూ.9,42,000/- (అక్షరాల తొమ్మిది లక్షల నలభై రెండు వేల రూపాయలు మాత్రమే) దానిపై వ్యయాలు, ఛార్జీలతో పాటు అంగీకరించిన రేట్ల వంతున తేది:05-03-2019 నుండి వర్తింపుతో దానిపై తదుపరి వర్తించని వడ్డీ |

చెల్లింపు లేదా రాబట్టుకొనే వరకు వ్యయాలు, ఛార్జీలు, ఇతర మనీలతో పాటు అంగీకరించిన రేట్ల వంతున **తేది:05-03-2019** నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని పైన తెలిపిన ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి పడినారు. మరియు మీ అందరిచే అది చెల్లించబడాలి. అందువలన బ్యాంక్ ఆఫ్ బరోడా అయిన మేము ఈ నోటీసు తేదీ నుండి 15 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీ అందరినీ సంయుక్తగా మరియు విడివిడిగా కోరుతున్నాము. చెల్లించుటలో మీరు విఫలమైతే, ఋణం/తాకట్టు అగ్రిమెంట్/లులో లభించే అధికారాల ప్రకారం సహాయం తీసుకొనేందుకు మరియు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా తాకట్టు పెట్టిన చరాస్తిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు (జప్తు చేయుటకు మరియు వాటిని విక్రయించి మీరు బకాయి పడిన మొత్తం నిమిత్తం అమ్మకం రాబడులను సర్దుబాటు చేసేందుకు మాకు తప్పనిసరి అవుతుంది. అమ్మకం రాబడులు సర్దుబాటు చేసిన తర్వాత ఏదైనా మొత్తం తగ్గితే, మేము సమర్థ న్యాయస్థానంలో మీ అందరిపై సివిల్, క్రిమినల్ మరియు ఇతర మిసిలేనియస్ ప్రొసీడింగ్స్ తీసుకుంటాము మరియు అట్టి సందర్భంలో మీరు అన్ని వ్యయాలు, నష్టాలు మరియు పరిణామాలకు పూర్తిగా బాధ్యులు అవుతారు.

తేది: 03-02-2023, ప్రదేశం: విజయవాడ సం/- బ్రాంచి మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

## పాఠశాల, సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

**యడ్లపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో ఉన్న సచివాలయాన్ని మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేకాధికారి మరియు డిఎల్‌డివో వెంకటరెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీనిర్వహించారు. తొలుత గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అక్కడ నాడు నేడు క్రింద సుమారు 90లక్షల రూపాయలతో నిర్మిత మవుతున్న అదనపు గదుల నిర్మాణాలను పరిశీలించి పనులకు సంబంధించిన వివరాలు అడిగి తెల్సుకున్నారు. తదుపరి పదవతరగతి విద్యార్థుల వివరాలు తెల్సుకొని వారికి అదనపు క్లాసులు ఏర్పాటుచేసి నూరు శాతం ఉత్తీర్ణత వచ్చేవిధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. అనంతరం విద్యార్ధులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్ధులతో కలసి సహపంతి భోజన ం చేసి తగుసూచనలు అందజేయటం జరిగింది. తదుపరి గ్రామంలోని సచివాలయాన్ని పరిశీలించారు. సచివాలయంలో సిబ్బంది హాజరు మరియు అయుష్మాన్ భవ సర్వే మరియు లబ్దిదారులకు సంబంధించి నివేశనా స్దలాల గురించి అడిగి తెల్సుకుని అధికారులకు పలు సూచనలు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడివో హనుమారెడ్డి, ఎమ్ఇవో అబ్బరాజు శ్రీనివాస్, పిఎస్ కె సాంబశివరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## 3నుంచి 6వరకు ఆర్టీసీ ప్రదర్శన

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**
ఈనెల 3నుంచి 6వ తేదివరకు మలబార్‌లో ఆర్టిస్ట్రీ షోని నిర్వహిస్తున్నట్లు స్టోర్ హెడ్ నదీర్ తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా కుమార్తె షేక్ నూరి ఫాతిమా, ప్రజాప్రతినిధి డాక్టర్ యేలూరి మానస, డాక్టర్ ఈదర ప్రజ్వాంజలి మరియు పెద్ది రమణరావు, అధ్యాత్మికవేత్త చే, మరియు వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రదర్శన ప్రారంభించారు. ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణగా "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటిని సామాజిక సంస్థాగత బాధ్యత రూపంలో ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహనిర్మాణం, మహిళా సాధికారిత, ఇంకా పర్యావరణ రక్షణ విభాగాల్లో తమవంతు సామాజిక బాధ్యతతో మలబార్ ముందుకు వెళుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ గోపికిరణ్, స్టోర్ మేనేజర్లు సిబ్బంది, పాల్గొన్నారు.



## ఇప్పుడున్న పరిస్థితుల్లో విశాఖపట్నం రాజధాని అంటూ ప్రకటించడం సరైందికాదు

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** రాజధాని అంశం దేశసర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పటికీ విశాఖపట్నం త్వరలో రాష్ట్ర రాజధాని కాబోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించడం సరైందికాదని, ఇది ఆలోచన లేకుండా ఇచ్చిన ప్రకటన అని అవగాహన సంస్థ సమావేశం విమర్శిస్తు ంది. అవగాహన కార్యాలయంలో రాజధానిపై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన పర్యవసానాలు అంశంపై పాల్గొన్నవారు చర్చించా రు. కార్యక్రమంలో సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ డిప్లమాటిక్ అలయన్స్ మీట్‌లో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అనుకూల రాష్ట్రమని, దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉందని, సుదీర్ఘమైన తీరప్రాంతం గురించి విమానాశ్రయాల గురించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చెప్పటంలో తప్పులేదన్నారు. అయితే త్వరలో విశాఖపట్నం రాజధానిగా ఉండబోతుందని, తాను కూడా అక్కడకు మారుతున్నానని చెప్పటమే ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఉందన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ విశాఖను రాజధానిగా ప్రకటించినంతమాత్రాన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, కొంతమంది సంపన్నులకు లబ్ది చేకూరుతుందే తప్ప సామాన్య ప్రజలకు, రాష్ట్రానికి ఒరిగేదేమి ఉండదన్నారు. చర్చలో ఏపి లాయర్ల ఫోరం కన్వీనర్ అవధానుల హరి, తదితరులు ప్రసంగించారు.




## 5న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**
అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ప్రతిఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈ ఆదివారం దంత సమస్యలు, ఫిజియోథెరపీలపై అవగాహన సభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 5న ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ టి.హర్షవర్ధన్‌రెడ్డి, సీనియర్ ఫిజియోథెరపిస్టు డాక్టర్ ఎం.లక్ష్మీలావణ్యలు వక్తలుగా పాల్గొంటారన్నారు. దంత వైద్యంలో నూతన వైద్యవిధానాల గురించి డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి, సైడ్‌ఎఫెక్ట్స్ లేని శారీరక చికిత్స ఫిజియోథెరఫి గురించి డాక్టర్ లక్ష్మీలావణ్య ఆరోగ్యసభలో వివరిస్తారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## ఘనంగా ఆర్‌సిఎం చర్చి 30వ వార్షికోత్సవం

**పెదనందిపాడు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**
అబ్బినేని గుంటపాలెం విచారణ గురువు పెదనందిపాడు మండలం రావిపాడు గ్రామంలోని 30సంవత్సరాల నుండి పునీత చిన్న తేరిజమ్మ పండుగను గ్రామంలో అందరూకలసి ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. ముఖ్యఅతిధిగా ఫాదర్ రేపూడి రాయప్ప, విచారణ గురువు ఫాదర్ రాజు, దేవుని మాటలు భక్తులకు సందేశ పూర్వకంగా ప్రజలకు తెలియపరిచారు. ముఖ్యఅతిధిగా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అద్దేపల్లి గణపతి పాల్గొన్నారు. సంఘ పెద్దలు, సంఘస్తులు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.

## గుంటూరు సిటీలో 82వార్డు వాలంటీర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**గుంటూరు నగరపాలక సంస్థ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 207వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 82వార్డు వాలంటీర్ల పోస్టులను భర్తీచేయుటకు అర్హుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు వాలంటీరు పోస్టుకు ధరఖాస్తుదారుడు 10వ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై (ఆధార్‌కార్డులోని పుట్టిన తేది మరియు 10వ తరగతి సర్టిఫికేట్‌లోని పుట్టిన తేది ఒకటై ఉండవలెను), 31జనవరి 2023నాటికి 18సంవత్సరాలు నిండినవారై ఉండి, 35సంవత్సరాలు మించని వారై ఉండాలన్నారు. దరఖాస్తుదారుని ఆధార్‌కార్డు చిరునామా నగరపాలక సంస్థ పరిధిలోనే ఉండాలని, ఫిబ్రవరి 6నుంచి 9వరకు ఆన్‌లైన్ ద్వారా ://40.81.241.107/తిశిజువీలిగివిగినినిళి20/ 090420201049. వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 10న ఆన్‌లైన్ లో అందిన ధరఖాస్తులను పరిశీలించి, 14,15తేదీల్లో మౌఖిక పరీక్షలు నిర్వహించి ఎంపిక చేయబడునని తెలిపారు. ఎంపికాబడిన వార్డు వాలంటీర్లు ఈనెల 17నుండి విధుల్లో చేరాల్సివుండునని తెలిపారు.

## నాగార్జునతో "ఆమ్ వాలీ దిల్‌దారీ" ప్రచారం

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** స్టార్‌డమ్ ఉన్న ప్రముఖ సినీనటులు అక్కినేని నాగార్జున తన తాజా ప్రచారంలో వెటరన్ నటుడు అమితాబ్ బచ్చన్, సుప్రసిద్ధ నటి పూజాహెగ్డేతో పాటుగా దక్షిణాది సూపర్‌స్టార్ నాగార్జున కూడా కనిపించనున్నారు. ఇటీవలనే ఆయన మజా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## మూడవ విడత జగనన్న చేదోడు రూ.70.90లక్షలు పంపిణీ

### ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త :**
నవరత్నాల్లో భాగమైన జగనన్న చేదోడు పథకం ద్వారా తెనాలి పురపాలక సంఘ పరిధిలో 709మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున మూడు విడతగా పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో శుక్రవారం మూడవ విడత జగనన్న చేదోడు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ పరిధిలోని గుర్తించిన రజక, నాయిబ్రాహ్మణ, దర్జీలకు జగనన్న చేదోడు ద్వారా ఒక్కొక్కరికి పదివేలు పంపిణీకి మొత్తం 709మంది లబ్ధిదారులకు 70.90లక్షల చెక్కును ఎమ్మెల్యే శివకుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, కమీషనర్ ఎం.జస్వంతరావు, వైసిపి నాయకులు తాడిబోయిన రమేష్, సిబ్బంది, పార్టీ శ్రేణులు లబ్ధిదారులు పాల్గొన్నారు.




## తెదేపాని అధికారంలోకి తీసుకురావాలి

### మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర, పిబ్రవరి 2 ప్రభాతవార్త:** టీడీపీని అధికారంలోకి తీసుకురావటానికి అందరూ కలసికట్టుగా పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పిడపర్తిపాలెంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలపాటి ప్రసంగిస్తూ ఆర్‌బికె ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వలన సొంతపార్టీ వారికే లబ్ధిచేకూరినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మోసపూరిత విధానాలతో రైతులను అన్ని విధాల మోసం చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మండల పరిధిలోని జెముదుబాడు పాలెం గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి ఈ ప్రభుత్వ వైఫల్యాలకు సంభందించిన కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు..అక్రమాలు..దౌర్జన్యాలు..దోపిడీలపై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమాలలో మండల టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, జిల్లాపార్టీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు, ఆళ్ళ వీరారెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, కొల్లి కోటిరెడ్డి, బొల్లు యోగానందచటర్జీ, కనపాల రవి, షేక్ ఇర్ఫాన్, షేక్ రఫీ, చింతల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అవసరం మేరకే యూరియా వాడాలి

**కొల్లిపర, పిబ్రవరి 3 ప్రభాతవార్త:** రైతులు యూరియాను ఎక్కువుగా వాడటం వలన దిగుబడులు తగ్గే అవకాశం ఉందని ఏడిఏ వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చివలూరు, కొల్లిపర, బొమ్మువాని పాలెం గ్రామాల్లో ఏడిఏ వెంకట్రావు వ్యవసాయ విస్తరకణాధికారులతో కలసి మొక్కజొన్న, జొన్న పంటలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ రైతులు నీటి తడులు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రాజేంద్ర, రాజేష్, రైతులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

### ఎంజెఎఫ్ లైన్ ఆకుల సాంబశివరావు

**పొన్నూరు, పిబ్రవరి 3 ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు జరుగుతుందని ఎంజెఎఫ్ లైన్ ఆకుల సాంబశివరావు అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ పొన్నూరు స్వర్ణపురి మహిళ లయన్స్ క్లబ్ ఆఫ్ పొన్నూరు ప్రెండ్లీ వాకర్స్ ఆద్వర్యంలో శ్రీసాయి ఆదర్శ హైస్కూల్ పొన్నూరు నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో కన్ను, శ్వాసకోశ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు వివిధ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో లయన్ పరుచూరి గోపీచంద్, కావూరి విజయచంద్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ యూనివర్సిటీలో విశ్వనాధ్‌కు ఘన నివాళులు

**పొన్నూరు, పిబ్రవరి 3 ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ యాజమాన్యం, విద్యార్థులందరూ కలసి ప్రముఖ సినీ దర్శకుడు, కళాతపస్వి కె.విశ్వనాధ్‌కు శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ తెలు సంస్కృతికి, భారతీయ కళలకు తన సినిమాల ద్వారా గొప్ప గుర్తింపు తీసుకు రావటంలో విశ్వనాధ్ చాలా కృషి చేసారన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సులర్ ప్రొఫెసర్ పి.నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాధన్ అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు అత్యవసర సేవలకు ప్రభుత్వం సంచార వాహనాలు ఏర్పాటు

**పొన్నూరు, పిబ్రవరి 3 ప్రభాతవార్త:** పశువులకు అత్యవసర సేవలకు గాను ప్రభుత్వం సంచార వాహనాలను ఏర్పాటు చేయటం జరిగిందని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే రోశయ్య, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రోశయ్య మాట్లాడుతూ ప్రాథమిక వైద్య సేవలతో పాటు పశువులు, మేకలు, గొర్రెలు, పెంపుడు జంతువులకు మైనర్ సర్జరీలు చేసేందుకు వీలుగా వాహనాల రూపకల్పన చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జె.పి వెంకటేశ్వర్లు, సంభంధిత అధికారులు, మొబైల్ వాహన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత వ్యక్తిత్వమే ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దుతుంది

**బాపట్లరూరల్, జనవరి3, ప్రభాతవార్త :** వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవడంలో వ్యవసాయ విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీయస్సీ విద్యార్థినీ విద్యార్థులకు గత మూడు రోజులపాటు వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమాన్ని బివినాద్ ఆడిటోరియంలో శుక్రవారం ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వ్యక్తిత్వమే తనను ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దుతుందనే సూక్ష్మ విషయాన్ని గమనించడం ద్వారా విద్యతో పాటు ఉత్తమ విలువలను పెంపోందించుకునేందుకు కృషి చేయాలన్నారు. వ్యవసాయ కళాశాలలో ఫిబ్రవరి 1 వ తేది నుంచి 3 రోజుల పాటు విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అలోచనా జ్ఞానాన్ని విస్తరించటం పొందిన జ్ఞానాన్ని అచరించెందుకు శ్రమించటం చాలా ముఖ్యమన్నారు. పాజిటీవ్ దృక్పదంతో సాగితే శక్తి వంతులుగా తయారవుతారన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న బెంగుళూరుకు చెందిన రాధా శంకర్ నారాయణ మాట్లాడుతూ యువత తమ లక్ష్యాల పట్ల స్పష్టత కల్గి ఉండాలన్నారు. సమయపాలన పట్ల దృష్టి పెట్టాలన్నారు. శిక్షణ స్వీయ క్రమశిక్షణ, సమాచార నైపుణ్యాల, ప్రదర్శన, నైపుణ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. లక్ష్యాన్ని ఎంచుకున్న తరువాత దాన్ని మద్యలో విడిచిపెట్టకూడదన్నారు. దేనిని ప్రేమించారో దానిని సాదించె వరకు విడకూడదన్నారు. అంతేకాకుండా జీవితం పట్ల బాధ్యత వహించాలన్నారు. భాధ్యతాయుతమైన సమిష్టి సాధన అసమూహాన్ని విజయపథంలో నడిపిస్తుందన్నారు. అనంతరం విద ఆయర్ధులకు శిక్షణ శిభిరంలో వారు నేర్చుకున్న విజ్ఞానానికి సంబందించిన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కె.చంద్రశేర్, బి.రత్నకుమారి, వి.సీతారాంబాబు, పాల్గొన్నారు.




## జగనన్న విదేశీ విద్యాదీవెనకు యర్రబాలెం విద్యార్థి ఎంపిక

### --జగనన్న విదేశీ విద్యాదీవెన కింద రూ.64లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**తాడేపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** జగనన్న విదేశీ విద్యాదీవెనకు యర్రబాలెం విద్యార్థి బండి గణశ్యామ్ ఎంపికయ్యారు. గణశ్యామ్ అమెరికాలోని న్యూయార్క్ యూనివర్సిటీలో గతేడాది అడ్మిషన్ పొంది ఎంఎస్ డేటా సైన్స్ విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద విద్యార్థి గణశ్యామ్‌కు రూ.64లక్షలను మంజూరుచేయగా శుక్రవారం సీఎం జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా బటన్ నొక్కి తొలివిడతగా సుమారు రూ.16లక్షలను ఖాతాకు జమ చేశారు. కుమారుడు గణశ్యామ్ ఉన్నత చదువుల నిమిత్తం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం అందించిన సీఎం జగన్మోహనరెడ్డికి తండ్రి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. అందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ను విద్యార్థి తండ్రి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువు మాత్రమేనని, బాగా చదివించాలని ఎమ్మెల్యే సూచించారు. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకానికి గుంటూరు జిల్లా నుండి నలుగురు విద్యార్థులు ఎంపి కాగా వారిలో మంగళగిరి నియోజకవర్గం పరిధి యర్రబాలెంకు చెందిన విద్యార్థి గణశ్యామ్ ఎంపిక కావడం ఎంతైనా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుండాల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



## తాడేపల్లిలో కాంగ్రెస్ పాదయాత్రలు

**తాడేపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** తాడేపల్లి మహానాడులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును వ్యతిరేకిస్తూ ఏఐసిసి పిలుపుమేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పాదయాత్రలు నిర్వహించారు. నాయకులు మహానాడు నుండి ప్రారంభించి సీతానగరం, ఉండవల్లి సెంటర్, పోలకంపాడు రోడ్డుల్లో పాదయాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి షేక్ సలీం, నాయకులు జీవన్‌సాగర్, శామ్యూల్, కొప్పాల శ్రీరామ్మూర్తి, గోలి సాంబశివరావు, కృష్ణచౌదరి, గుంటూరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## కళాతపస్వికి అక్షర నివాళి

**తెనాలి, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త :** తెనాలి కళాత్మక చిత్రాల ద్వారా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న కె.విశ్వనాధ్ మృతి పట్ల, కళలకు నెలవైన తెనాలి కళాభిమానులు తమదైన విధానంలో శుక్రవారం కళాతపస్వికి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన ఉపాధ్యాయులుగా ఉన్న పణిదపు వెంకట కృష్ణ, తనదైన పద్ధతిలో కళాతపస్వి విశ్వనాధ్‌కు నివాళి అర్పించారు. తెలుగు చిత్రసీమకు విశ్వనాధ్ దర్శకత్వంలో అందించిన ఆణిముత్యాల వంటి చిత్రాల పేర్లతో విశ్వనాధ్ చిత్రాన్ని తీర్చిదిద్ది, చిత్రసీమ కళాతపస్వికి తన చిత్రలేఖనం ద్వారా తన వంతుగా నివాళి సమర్పించారు.



## బెస్ట్ యూత్ రెడ్‌క్రాస్‌గా అవార్డు పొందిన ఎఎస్ఎన్ ఫార్మశీ విద్యార్థులు

**తెనాలి, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త :** స్వామి వివేకానంద 160వ జయంతి వేళ తెలంగాణాలో, ఇంటలెక్చుల్ ఫోరం అనే సేవా సంస్థ నిర్వహించిన వివేకానంద జయంతోత్సవాల్లో పాల్గొన్న ఎఎస్ఎన్ ఫార్మశీ బెస్ట్ యూత్ రెడ్‌క్రాస్ అవార్డును అందుకోగా శుక్రవారం కళాశాల కరస్పాండెంట్ స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ కళాశాల టీమ్‌కు అభినందనలు తెలిపారు.




## ప్రముఖ కళాకారుడు కూనపరెడ్డి బైరాగికి సత్కారం

**తెనాలి, ఫిబ్రవరి 3, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలోని పెమ్మసాని థియేటర్‌లో సంవత్సరం పాటు జరుగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలలో భాగంగా శుక్రవారం తోడూ నీడ చిత్రం ప్రదర్శింపబడినది. ప్రేక్షకులు షుమారు 250మంది పైగానే హాజరయ్యారు. శత జయంతి సత్కారాల పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయకుడు, భజన సంకీర్తనాపరులు, కళాకారుడు కూనపరెడ్డి బైరాగిని థియేటర్ కమిటీ వారి ఆధ్వర్యంలో కళాతపస్వి కె.విశ్వనాధ్ అకాల మరణాన్ని చింతిస్తూ వారికి శ్రద్దాంజలి ఘటించి అనంతరం సంగంజాగర్లమూడి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలవరపు జనార్ధన్, వీరమాచనేని వెంకట సుబ్బారావు, చిరువెళ్ళ సుబ్రహ్మణ్యం, రాంశెట్టి శివశంకర్, భోగ్యం శ్రీనివాసరావు, కూనపరెడ్డి ఉమామహేశ్వరరావులు సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దాచేపల్లి నగరపంచాయితీ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన

### వైకాపా అభ్యర్ధి కొప్పుల సుబ్బమ్మసాంబయ్య

**దాచేపల్లి, పిబ్రవరి 3, ప్రభాతవార్త:** దాచేపల్లి నగపంచాయితీ మొట్టమొదటి మహిళా చైర్‌పర్సన్ మునగా రమాదేవి అనారోగ్యంతో నవంబర్ మాసంలో తనపదవికి రాజీనామా అనంతరం మృతి చెందగా తాత్కాలికంగా ఇన్‌చార్జ్ ఛైర్మగా షేక్ మస్తాన్‌బి భాదర్‌భాషా వుండగా ఎన్నికల కమీషన్ ఛైర్మన్ పదవికి నోటిఫికేషన్ విడుదల చేయగా ఛైర్‌పర్సన్ ఎన్నిక శుక్రవారం 11గంటలకు దాచేపల్లి



నగరపంచాయితీ కార్యాయలంలో ప్రారంభమైంది. ఈ ఎన్నికలలో ఎన్నికల అధికారులుగా గురజాల ఆర్‌డిఓ అద్దయ్య, ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి, నగరపంచాయితీ కమీషనర్ అనిశెట్టి శ్రీవిద్య, తహాశీల్దార్ మీసాల దానియేలు పాల్గొన్నారు. దాచేపల్లి నగరపంచాయితీలో మొత్తం 20వార్డులు వుండగా 11మంది వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఇందులో 10 వైసిపి కౌన్సిలర్లు, ఒక ఇండిపెండెంటు అభ్యర్ధి హాజరయ్యారు. 7గురు తెలుగుదేశం కౌన్సిలర్లు, ఒకరు జనసేనవార్డు కైన్సిలర్ ఎన్నికలకు పాల్గొనలేదు. వైసిపి 10వార్డు కౌన్సిలర్ కొప్పల సుబ్బమ్మ సాంబయ్య ఛైర్‌పర్సన్ అభ్యర్ధిగా బరిలో నిలువగా 1వార్డు కౌన్సిలర్, 9వ వార్డు కైన్సిలర్ ఛైర్‌పర్సన్ అభ్యర్ధి కొప్పల సుబ్బమ్మసాంబయ్యను బలపరచగా 14వవార్డు ఇండిపెండెంట్ అభ్యర్ధి కొప్పల సుబ్బమ్మకే తన మద్దతు తెలియజేసారు. వైసిపి అభ్యర్ధి 10వార్డు కౌన్సిలర్ కొప్పల సుబ్బమ్మసాంబయ్యను ఏకగ్రీవంగా ఛైర్‌పర్సన్‌గా ఎన్నుకొన్నారు. అనంతరం గురజాల శాసనసభ్యులు కాసుమహేష్‌రెడ్డి, ఆర్‌డిఓ అద్దయ్య చేతుల మీదుగా కొప్పల సుబ్బమ్మసాంబయ్యను దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్ పర్సన్‌గా అనౌన్సు చేసి నియామకపత్రాన్ని అందజేసారు. అనంతరం ఛైర్‌పర్సన్ కొప్పల సుబ్బమ్మసాంబయ్య చేత ప్రమాణం చేయించారు. ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్దానిక సిఐ బిలాలుద్దీన్ నేతృత్యంలో భారీ పోటీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. అనంతరం స్దానిక బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి భారీ ఉరేగింపుతో పూల వర్షంతో బాణా సంచాతో పురవీధులలో ఉరేగింపు కార్యాక్రమం చేపట్టారు. పట్టణంలోని శ్రీవీర్ల అంకమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో భారీగా వైకాపా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాచేపల్లి నగరపంచాయితీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది

**దాచేపల్లి, పిబ్రవరి 3, ప్రభాతవార్త:** దాచేపల్లి నగరపంచాయితీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా ఆయన పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ దాచేపల్లి నగరంపచాయితీ మొట్టమొదటి ఛైర్మన్ మునగా రమావేవి రెండున్నర సంవత్సరాలు, కొప్పల సుబ్బమ్మ రెండున్నల సంవత్సరాలు కొనసాగుతారని ఎన్నికలకు ముందు అనడం జరిగిందని, దేవుడు చిన్నచూపు వల్ల దురదుష్టవశాత్తు అనారోగ్యంతో మునగా రమాదేవి రాజీనామా అనంతరం మృతి చెందారని, రెండవ ఛైర్‌పర్సన్‌గా కొప్పల సుబ్బయ్యసాంబయ్యను వైపిపి అభ్యర్ధులు, ఇండిపెంటెంట్ అభ్యర్ధు ఛైర్‌పర్సన్‌గా కొప్పుల సుబ్బమ్మసాంబయ్యను ఎన్నకోవడం జరిగిందని, మునగా రమావేవి ఛైర్‌పర్సన్గఅ వున్నప్పుడు ఒకప్పుడు చంద్రబాబు ముఖ్యమ ంత్రి గా వుండి చేయలేని కాత్రేడువాగును నిర్మించడం, ముప్పై నలభై సంవత్సాల కొట్లబాజారు వెడల్పు చేయడం, ముత్యాలంపాడు రోడ్డు వెడల్పు చేసారనిఒక్క దాచేపల్లి నగరపంచాయితీకి 16కోట్ల రపాయలతో కృష్ణవాటర్ అన్ని ఇండ్లకు పైపులైన్ల ద్వారా తీసుకొస్తామని, అలాడే నడికూడి రోడ్డు త్వరలో ప్రారంభం అవుతుందని, ఇరికేపల్లి మెయిన్‌రోడ్డుకు టెండర్లు వస్తామని, ఇలా రెండు మూడు రోజులలో దాచేపల్లిని అన్నివిధలా అభివృద్ధి చేసి చూపిస్తామని, ప్రతిపక్ష కౌన్సిలర్లు ఎన్నికలకు ఎందుకు రాలేదు కాని వచ్చివుంటే బావుండేదని, ప్రతిపక్ష కౌన్సిలర్ల వార్డులలో కూడా అందరికి అన్ని పథకాలు అందేలా చేస్తునామని, రాబోయే రోజులలో దాచేపల్లి నగరపంచాయితీని ఛైర్‌పర్సన్ కొప్పల సుబ్బమ్మసాంబయ్య కౌన్సిలర్లు అందరితో కలసి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.

# మండల ప్రత్యేకాధికారి గబ్రూనాయక్ విస్తృత పర్యటన

**మాచర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తః** మండల ప్రత్యేకాధికారి గబ్రూనాయక్ శుక్రవారం మండల పరిధిలో విస్తృతంగా పర్యటించారు. పలు చోట్ల సచివాలయాలు, పాఠశాలలను తనిఖీ చేశారు. విజయపురిసౌత్‌లోని పీటీజీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. సచివాలయాల్లో సిబ్బంది తప్పనిసరిగా యూనిఫాం ధరించాలన్నారు. అలాగే హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలించి మాట్లాడుతూ గతంలో గ్రామీణ అవాస్ యోజన పథకం కింద మంజూరైన గృహాలను ప్రస్తుతం అర్బన్ హెల్త్ అథారిటీ కింద అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో కోటేశ్వరరావు, ఎంఈవో నాగయ్య, ఏఈలు శ్రీనివాసరావు, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి తదితరులు ఉన్నారు.



# నేడు మాచర్ల మంత్రి ఆదిమూలపు పర్యటన

**మాచర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్తః**

మాచర్ల పట్టణంలో రూ. 485.70 కోట్లతో నిర్వహించనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలకు శనివారం రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ మాచర్ల పట్టణానికి విచ్చేయనున్నారు. ఈయన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.

# రాష్ట్రాభివృద్ధి సిఎం తోనే సాధ్యం

**దుర్గి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

రాష్ట్రాభివృద్ధి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని మాచర్ల శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 3వ రోజు అడిగొప్పలలో శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించటం జరుగుతుందన్నారు. అర్హులైవుండి ప్రభుత్వ పథకాలు అందనివారు తమ దృష్టికి తీసుకొస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందరివాడన్నారు. రాబోయే రోజుల్లో మరలా జగనన్నే ప్రభుత్వ ఏర్పాటుకు మన మందరం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, నలబోతు వెంకటేశ్వర్లు(చిన్నబ్బాయి), ఉన్నం వెంకటేశ్వర్లు, కొనకొంచి బాబు, కటకం చిన్నవెంకటయ్య, తోటా వాసు, హుస్సేన్, నాగుల్‌మీరా, నాళి రామయ్య, మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు చల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దుర్గి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని దుర్గిలో నూతన స్తంభాల ఏర్పాటు, లైన్ల మరమ్మత్తుల దృష్ట్య శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఎఈ యం.రాంబాబు, లైన్‌మెన్ గోపాల్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా విద్యుత్ సప్లయ్‌ను నిలిపివేయబడుతుందన్నారు. వినియోగదారులు ఇది గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ప్రజా సమస్యల పరిష్కారమే టిడిపి పార్టీ ధ్యేయం

### : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే టిడిపి పార్టీ ధ్యేయమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం 11వ వార్డు విద్యానగర్‌లో తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన అత్యంత దారుణంగా ఉందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏ గ్రామంలోనూ, పట్టణంలోనూ ప్రశాంతత లేదన్నారు. ఎటువైపు చూసినా దాడులు, హత్యలు, ప్రశ్నించిన వారిపై పోలీస్ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. సంక్షేమం పేరుతో నిత్యం ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. కుప్పలు తెప్పలుగా అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. పాలన మారకపోతే భవిష్యత్తు తరాలకు నష్టం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలుగుదేశంపార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు.



# ఈ పేద కుటుంబాలకు ఆర్ధిక సహాయం

**నరసరావుపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు ఆర్ధిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శుక్రవారం అందజేశారు. పొన్నపాటి పేరిరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి పొన్నపాటి ఈశ్వరరెడ్డి, విజయ్‌కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పాల్గొన్నారు. పేరిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఈ సందర్భంగా నివాళులర్పించారు. అదే విధంగా మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.7 వేలు విరాళాన్ని అందించారు. దీంతో పాటు ఆంజనేయస్వామి దేవస్థానానికి రూ.7 వేలు అందించారు. ఇద్దరు వికలాంగులకు ట్రై సైకిల్‌ను అందించారు. అదే విధంగా మరో వికలాంగుడు శ్రీనివాసరావుకు రూ.3వేలు పొన్నపాటి ఈశ్వరరెడ్డి అందజేశారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ప్రభకు ప్రత్యేక పూజలు

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మున్సిపల్ ప్రభకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర ప్రత్యేక పూజలు చేశారు. పూజాధి కార్యక్రమాల్లో మున్సిపల్ ఎం.ఇ. శ్రీనివాసరావు, డి.ఇ.శ్రీనివాసరావు, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ డి.రవీంద్ర మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ళకు ప్రతి ఏడాది సాంప్రదాయంగా పురపాలక సంఘం ప్రభను తరలించడం జరుగుతుందన్నారు. మొక్కుబడి ప్రభగా త్రికోటేశ్వరస్వామి చెంతకు తరలివెళ్ళే ప్రభకు ప్రత్యేక పూజలు, టెంకాయలు కొట్టి సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. పట్టణ ప్రజలకు ఆ త్రికోటేశ్వరస్వామి దీవెనలు అందించాలని, సుఖశాంతులతో ప్రజలు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు కమిషనర్ డి.రవీంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ కమిషనర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# మున్సిపల్‌శాఖామంత్రికి స్వాగతం పలికిన కమిషనర్లు

**నరసరావుపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**

మున్సిపల్‌శాఖామంత్రి ఆదిమూలపు సురేష్‌కు నరసరావుపేట, వినుకొండ కమిషనర్లు డి.రవీంద్ర, బి.శ్రీనివాసరావులు శుక్రవారం ఘనంగా స్వాగతం పలికారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు వచ్చిన మంత్రి సురేష్‌కు ఘనంగా స్వాగతం లభించింది. పూడా ఛైర్మన్‌గా మిట్టపల్లి రమేష్ ప్రమాణ స్వీకారం నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో ఇరువురు కమిషనర్లతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు. మర్యాదపూర్వకంగా ఆయనను కలిసినట్లు కమిషనర్ డి.రవీంద్ర ఈ సందర్భంగా తెలియజేశారు.



# ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రంగాచార్యులు

**విజయపురిసౌత్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ స్థానిక ప్రభుత్వ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జి.రంగాచార్యులు ఉద్యోగ బాధ్యతలను శుక్రవారం చేపట్టారు. ఇప్పటివరకు కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్న చందు ఆంజనేయులను ప్రిన్సిపాల్ స్థానం నుండి తొలగించి ఆ స్థానంలో కళాశాలలో సంస్కృత లెక్చరర్‌గా పని చేస్తున్న రంగాచార్యులకు గురుకుల రాష్ట్ర కార్యాలయ ప్రధాన కార్యదర్శి కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా రంగాచార్యులు మాట్లాడుతూ నిజాయితీగా నిబద్ధతతో సేవలందిస్తానన్నారు. ఎటువంటి అవాంతరాలు లేకుండా విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రంగాచార్యులు తెలియజేశారు.



# కమ్మవారి సేవాసమితి ఆధ్వర్యంలో బీద కమ్మ విద్యార్థులకు ప్రోత్సాహం

**చిలకలూరిపేట, పిబ్రవరి3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ఆదాయం కలిగి విద్యనభ్యసించే స్థోమత లేని బీద కమ్మ విద్యార్ధిని, విద్యార్థులకు కమ్మసేవాసమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ విద్యా ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో వెనుకబడిన బీద బాల, బాలికలకు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత వసతి భోజన సదుపాయాలతో పెనమలూరు, కోటప్పకొండ, వినుకొండ, మరియు శ్రీశైలంలలో నిర్వహించబడుతున్న వసతి గృహములలో 200మంది పైగా విద్యార్ధిని, విద్యార్థులు చదువుకొంటున్నారన్నారు. వీరందరిని దగ్గరలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో చేర్పించి వసతి గృహమునందు చదువు, క్రమశిక్షణ నేర్పించడంతో పాటు మంచి మార్కులు సాధించేవిధంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. వినూత్న పద్దతులతో యూట్యూబ్ ద్వారా పాఠాలు కూడా నేర్పుతున్నామన్నారు. జాతీయ స్థాయి పరీక్ష పత్రాలు సేకరించి పోటీ పరిక్షలకు తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. జాతీయ స్దాయిలో విజయం సాధించిన విద్యార్థులకు నెలకు వెయ్యి రూపాయిలు స్కాలర్‌షిప్ 9,10 మరియు ఇంటర్మీడియెట్ రెండు సంవత్సరాలకి ఇస్తున్నట్లు తెలిపారు. విధ్యాభ్యాసానికి సంబందించి ప్రముఖ కళాశాలలో వీరికి ఐఐటి ఎన్‌ఐఐటిలాంటి ప్రొఫెషనల్ కోర్సులలో ప్రవేశం కొరకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. బీద బాలబాలికలను వసతి గృహములో 7మరియు, 8వ తరగతులలో చేర్చేందుకు పెనమలూరు వసతిగృహానికి సంబందించి 8125840373, 9848167271, కోటప్పకొండ 6362645506, వినుకొండ 7569697849, శ్రీశైలం 8500721330 సెల్‌ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి ప్రధాన కార్యదర్శి దండా గోపి శుక్రవారం తెలిపారు.

# 6న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

**వినుకొండ, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:** అధికార వైకాపా ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అఖిల పక్షం ఆధ్వర్యంలో ఈ నెల 6న కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శివయ్య భవన్‌లో జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. జగనన్న కాలనీ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం రూ. 5లక్షలు ఇవ్వాలని, రాష్ట్రంలో పూర్తయిన టిడ్కో గృహాలు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీసీఐ, సీపీఎం, యువజన, విద్యార్థి, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.



# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**నూజెండ్ల, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:**

మండలంలోని పాత ఉప్పలపాడు గ్రామంలోని బీ.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అబిల్ కలామ్ థెరిస్సా సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా ఇంగ్లీస్ మీడియం స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార ్యక్రమం శుక్రవారం జరిగింది. సొసైటీ నిర్వాహకులు చందోలు నాగమణి మాట్లాడుతూ పదో తరగతి ప్రతి విద్యార్థికి ఎంతో కీలకమని శ్రద్ధగా చదువుకొని మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. కార ్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేశ్వరమ్మ, వైస్. యు లలిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు రవ్వారం శ్రీకొండగురునాధస్వామికి మెట్ల పూజ

**నూజెండ్ల, ఫిబ్రవరి3, ప్రభాతవార్త:**

మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండగురునాధస్వామి తిరునాళ్ళ ఈ నెల 5వ తేది ఆదివారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించనున్నారు. తిరునాళ్ళలో భాగంగా ముందు రోజు శనివారం స్వామివారికి మెట్ల పూజా కార ్యక్రమం జరుగును. రవ్వారం గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, ప్రకాశం, గుంటూరు తదితర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామికి మెట్ల పూజ నిర్వహించనున్నారు. స్వామికి పొంగల్‌లు పెట్టుకొని మొక్కులు తీర్చుకోనున్నారు. అనంతరం మరుసటి రోజు తిరునాళ్ళకు ప్రభలు కట్టి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కొండ సన్నిధిలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన సత్రాలలో అన్నదాన కార్యక్రమాలు జరగనున్నాయి.



# వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉచిత అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉచిత అన్న క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నారు. అన్న క్యాంటీన్ శుక్రవారం 129వ రోజుకు చేరింది. ఎన్టీఆర్ భవన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఉచిత అన్న క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సుగాలి కాలనీ జెడ్పీ స్కూల్ నందు శుక్రవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు క్విజ్ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. 28 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వెంకటరమణ, శ్రీనివాసనాయక్, షేక్.అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరాధన మహోత్సవాలు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** సత్తెనపల్లి ఫిరోజి రుచేంద్రుల ఆరాధన మహోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఛత్రపతి కళా పరిషత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. వివిధ రంగాలలో సత్కారం పొందిన కె.రామకృష్ణ, కె.రంజిత్ కుమార్, పి.మారుతీ రమేష్, పి.రోజారాణి, బి.రాంబాబు తదితరులను ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. పరిషత్ నిర్వహణలో ఒకరైనటువంటి పులహరి భానూజీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.



# ఫర్టిలైజర్ షాపుల్లో అధికారులు తనిఖీలు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. అధికారులు జె.వాసంతి, షేక్.సైదులు పర్యవేక్షణలో దాడులు జరిగాయి. ఎరువుల షాపుల్లో యూరియా ఎంఆర్‌పి ధర కంటే అధిక ధరలకు అమ్ముతున్నారనే వార్తలతో వ్యవసాయశాఖ తనిఖీలు నిర్వహించింది. రూ.266.50 పైసలకు అమ్మవలసిన యూరియా బస్తాను అధిక ధరకు అమ్ముతున్నట్లు గుర్తించారు. వారిపై 6ఏ కేసు నమోదు చేశారు. జాయింట్ కలెక్టర్‌కు నివేదికను అందించారు. అదే విధంగా ఎరువుల అమ్మకాల విలువ తేడా ఉండటంతో నోటీసులు ఇచ్చారు. తనిఖీలలో అధికారులు ఎస్.శ్రీధర్‌రెడ్డి, స్దానిక సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా రైతులకు అండగా..



**బ్యాంకువాళ్లు ఇచ్చిన లోన్ కాగితాలని ఎక్కడా తడబడకుండా చకచకా పూర్తిచేసింది బిబిజాన్. తనపక్కన చదువురాక ఆ కాగితాలు నింపడానికి ఇబ్బంది పడుతున్న తోటి ఆడవాళ్లకీ సాయం చేసింది. రెండేళ్లక్రితం వరకూ బ్యాంకు రుణాలపై ఏమాత్రం అవగాహన లేని ఈ గ్రామీణ మహిళ ఇప్పుడు వెయ్యిమంది రైతులకు అండగా నిలిచిన ఓ అగ్రిప్రెన్యూర్ అంటే ఆశ్చర్యంగానే ఉంటుంది.**

దార్వాడ్ జిల్లాలోని.. కందగోళ్ తాలూకాలోని తీర్థగ్రామం 38 ఏళ్ల బిబి జాన్ స్వస్థలం. నాలుగేళ్ల క్రితం స్వయం సహాయక బృందంలో సభ్యురాలిగా చేరే అవకాశం ఉందని తెలిసి దరఖాస్తు చేసుకుందామనుకుంది. అత్తమామలు, భర్త ఒప్పుకోలేదు. 'ఇలాంటివి మన ఇంటావంటా లేవు. గడప దాటకూడద'న్నారు. ఎంతో శ్రమపడి వాళ్లని ఒప్పించింది. త్వరలోనే ఆ బృందానికి నాయకురాలిగా మారింది. పద్నాలుగు మంది సభ్యులున్న ఆ స్వయం సహాయక బృందాన్ని నడిపిస్తూ.. చిరుధాన్యాలని ప్రాసెస్ చేసే ఒక యూనిట్‌ని నడిపిస్తోంది. ఇందుకు కావాల్సిన చిరుధాన్యాలని వెయ్యిమంది రైతుల నుంచి సేకరిస్తూ వారికీ ఉపాధి కల్పిస్తోంది. 'నేను బిఎ చదివా. మా ఊర్లో చాలామంది ఆడవాళ్లు హైస్కూల్ కూడా దాటని వాళ్లే. వీళ్లలో చాలామంది వ్యవసాయ కూలీలుగా ఉండేవారు. సాగు లాభ సాటిగా లేకపోవడంతో.. వస్త్ర పరిశ్రమల్లో రోజు కూలీలుగా కుదిరారు. వ్యవసాయ పనులకు దూరమైన అలాంటి వాళ్లందర్నీ ఏకం చేసి.. సహజ సమృద్ధ అనే స్వచ్ఛంద సంస్థ. సహజ వనరుల్ని వాడుకుని ఉపాధి పొందేలా, సొంతంగా తమకాళ్లపై తాము నిలడేలా శిక్షణ ఇచ్చింది. ఆ సంస్థే పెట్టుబడి పెట్టి చిరు ధాన్యాలని ప్రాసెస్ చేసే యూనిట్ ఏర్పాటు చేసింది. ఇది పూర్తిగా సౌరశక్తితో నడుస్తుంది. విద్యుత్ వినియోగం తక్కువ. మొదట మూడొందల మంది రైతుల నుంచి చిరుధాన్యాలని కొని ప్రాసెస్ చేసి వివిధ రకాల ఉత్పత్తులు తయారు చేసేవాళ్లం. తర్వాత మాతో కలిసి పనిచేయాలనుకొనే రైతుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. విత్తనాల కోసం మరొకరిపై ఆధారపడకుండా సొంతంగా ఒక సీడ్ బ్యాంకుని ఏర్పాటు చేసి రైతులకు సాయంగా ఉంటున్నాం. మా నాన్న ఆడపిల్లలకు చదువు ముఖ్యమని భావించారు. అందుకే బిఏ వరకూ చదివించారు కానీ పెళ్లైన తర్వాత నా చదువు ఎక్కడా అక్కరకు రాలేదు. గ్రూపులో చేరిన తర్వాత మళ్లీ బుక్ కీపింగ్, లెక్కలు వంటి వన్నీ సొంతంగా నేర్చుకున్నా. మొదట్లో వద్దన్న మావారు ఇప్పుడు నా సామర్థ్యం చూసి మెచ్చుకుంటున్నారు. నాలానే ఎంత మంది అమ్మాయిలు ఇంటికే పరిమితం అయ్యారు. వాళ్లూ బయటకు రావాలి. సొంతగా ఉపాధి బాట పట్టించాలనేది నా లక్ష్యం' అంటోంది బిబి జాన్.



# ఈ కాలంలో ఇలా తాగండి..



చలికాలంలో సహజంగానే దప్పికుండదు. అలాగని వదిలేస్తే శరీరానికి కావాల్సిన నీరు అందదు. ఫలితమే దేనిమీదా ఆసక్తి లేకపోవడం, అలసట.. కొన్నిసార్లు చర్మ, అనారోగ్య సమస్యలకు దారితీయొచ్చు. వాటన్నింటి నుంచీ తప్పించుకోవాలి?

- టీ.. ఈ కాలం బోర్ కొట్టనిది ఏదైనా ఉందంటే టీనే! వెచ్చగా తాగుతోంటే ఉత్సాహమొచ్చినట్లు అనిపిస్తుందని ఎన్ని సార్లైనా తాగేస్తుంటాం. కెఫిన్ శరీరంలోకి అధికంగా చేరినా సమస్యే! బదులుగా చామంతి టీని తాగండి. ఒళ్లు నొప్పులు, నిద్రలేమి, ఆందోళన, కడుపుబ్బరం వంటివి దూరమై చక్కని నిద్రా దరి చేరుతుంది.
- ఇంట్లో వాళ్లకి జలుబు చేసినప్పుడు పాలల్లో పసుపు వేసిస్తుంటాం. ఈ బామ్మల చిట్కా నలతగా ఉన్నప్పుడే కాదు. రోజూ ప్రయత్నించొచ్చు. శరీరానికి వెచ్చదనాన్ని ఇవ్వడమే కాదు జలుబు లక్షణాలను దూరం చేయడం, చక్కని నిద్ర పట్టేలా చేయడంలోనూ సాయపడుతుంది. పాలు శరీరాన్ని హైడ్రేట్ చేస్తే.. పసుపు ఆరోగ్యాన్నిస్తుంది.
- శీతకాలం ఆహారం త్వరగా జీర్ణమవదు. కాబట్టి. నీటితోపాటు పోషకాలు, ఫైబర్ వంటివీ అందేలా చూసుకోవాలి. క్యారెట్, బీట్‌రూట్, టొమాటో.. వంటి వెజిటబుల్ జ్యూసులు, తాజా ప ండ్ల రసాలకు పుదీనా, కొత్తిమీర వంటివి చేర్చి తీసుకోండి శరీరానికే కాదు. ముఖానికీ' తేమ అందుతుంది.
- చలి గాలికి నోటికి తిండి సహించదు.. పిల్లలూ వద్దని మారం చేస్తుంటారు. అందుకే ఓ పూట సూప్‌ని తప్పని సరి చేయండి. జీర్ణప్రక్రియ మెరుగుపడుతుంది. ❑

# అందమైన పూల లాకెట్స్



నెక్లెసులూ హారాలు కంటెలూ గుండ్ల గొలుసులూ ఇలా నగల్లో చాలారకాలే ఉన్నా పెండెంట్ లేదా లాకెట్టు గొలుసులకో ప్రత్యేక స్థానం ఉంది. మిగిలినవన్నీ వేడుకల సమయంలోనే ధరిస్తే పెండెంట్‌తో కూడిన చెయిన్లను రోజువారీ వేసుకుంటుంటారు. పూలబొకేల్నీ బుట్టల్నీ కూడా పూలు విరిసాయా అన్నంత అందంగా తయారు చేస్తున్నారు. వీటిల్లో కూడా గులాబీలు చామంతలూ లిల్లీలూ ఇలా అన్ని రకాల పూలనూ చొప్పించడంతో అవి మన వాళ్లకీ తెగ నచ్చేయడంతో నయా ఫ్యాషన్‌గా మారి పోయాయి. బుట్టల లాకెట్లలా చేయించుకుని మెడలో వేసుకుంటున్నారు. అదే



మంటే పూలను చూస్తే కలిగే ఆనందమే వేరు. అవి ఆశావాదానికీ సంకేతాలు. అందుకే ఎవరికైనా శుభాకాంక్షలు చెప్పేటప్పుడూ ఆరోగ్యం బాగా లేనప్పుడూ పూలనే కానుకలుగా అందిస్తుంటాం. అలాంటి పూలు మన మెడలోనే నిత్యం కళ్లముందు ఉండే మనకీ వాటిని చూసేవాళ్లకీ కూడా ఆనందంగా ఉంటుంది అంటూ భారీ విరవణే ఇస్తున్నారు. అనడమే కాదు, వజ్రాలూ పచ్చలూ నీలాలూ వంటి రత్నాలూ ముత్యాలూ పగడాలతో పొదిగిన అందమైన లాకెట్ల వేసుకుని కొత్త ఫ్యాషన్ కనిపెట్టినట్లు తెగ పోజు కొడుతున్నారు. అప్పట్లో వీటిని లిటిల్ గార్డెన్ డిజైన్ అనేవారట. ఎక్కువగా బ్రూచ్‌ల్లోనూ పెండెంట్ల లోనూ ఈ బొకేలూ బుట్టలూ కనిపించేది. మొదట్లో వీటిని బంగారపు పూత పూసిన వెండితోనే అందంగా చెక్కేవారట. ఆ తర్వాత గాజురాళ్లూ, రైన్ స్టోన్సూ పొదగడంతోబాటు పూరేకుల కోసం ఎనామిల్ పూత పూసే వారు. ఆపై రంగులరాళ్లూ ముఖ్యంగా కోరల్, జడ్, ముత్యాలూ పచ్చలూ నీలాలూ వంటి రత్నాల్నీ వజ్రాల్నీ పొదిగి నిజంగానే అల్లికేకాదు, పూరేకుల సొగసు సైతం స్పష్టంగా అందంగా కనిపించేలా చెక్కు తుండటంతో వాటిమీద నుంచి చూపు తిప్పుకోవడం ఎవరికైనా కష్టమే. అందు కే ఈ పూలబొకేలూ బుట్టలూ అమ్మాయిలకు తెగ నచ్చేస్తున్నాయి. ❑





## చెలి చిట్కా



దోమల బెడద ఎక్కువగా ఉందా.. ఓ గ్లాసు నీటిలో నాలుగు టీస్పూన్ల ఆవనూనె కలపండి దీనిని పడక గదిలో ఓ మూల ఉంచండి. ❑

# అతి మంచిది కాదు..

**అతి వద్దు**

**పిల్లలకు మంచి చెడులు నేర్పాలి. అంతమాత్రాన.. వారు చేసే ప్రతి పనినీ గమనించడం, చేయిపట్టి చేయించడం, వారి ప్రతి నిర్ణయానికీ షరతులు విధించడం వంటివి సరికాదంటారు మనస్తత్వ నిపుణులు.** ఓవర్ పేరెంటింగ్‌గా పిలిచే ఈ విధానంతో భవిష్యత్తులో సొంతంగా ఆలోచించే శక్తికీ, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలకూ దూరమవుతారని హెచ్చరిస్తున్నారు.



పిల్లలను పట్టించుకోకుండా ఉండే పెంపకంవల్ల కలిగినట్టే, ఓవర్ పేరెంటింగ్‌తోనూ నష్టం ఉంటుందంటున్నారు నిపుణులు. చిన్నారులకు ప్రతి విషయంలో తల్లిదండ్రులు చేదోడువాదోడుగా ఉండాల్సిన అవసరమెంతో ఉంది. అయితే ఎదుగుతున్నప్పుడూ.. అదే అనుసరిస్తే అది వారి కెరియర్‌కు ప్రతిబంధకంగా మారుతుంది. తోడుగా ఉంటూనే, వారికి సంబంధించిన అంశాల్లో ఛాయిస్ తీసుకోవడానికి అవకాశమివ్వాలి. చిన్నచిన్న సమస్యలకు పరిష్కారాలను వారినే ప్రయత్నించమని చెప్పాలి. అలా కాకుండా వారికెదురయ్యే ప్రతి సమస్యకూ.. పెద్ద వాళ్లే ఆలోచిస్తే ముమ్ముందు సొంతంగా నిర్ణయం తీసుకోవడానికి ధైర్యం చేయలేరు. వేసే అడుగులో పొరపాట్లు దొర్లినప్పుడు దానిపై అవగాహన కలిగించి సరిదిద్దుకోవడమెలాగో నేర్పాలి. అలా కాక పెద్దవాళ్ల మాటలు వినకపోతే ఇలాగే జరుగుతుందంటూ విమర్శలు మొదలుపెడితే వైఫల్యాన్ని విజయాలుగా మార్చుకోవడమెలాగో ఎప్పటికీ తెలుసుకో లేరు. కొత్త ప్రయత్నాలు చేయడానికీ వెనుకాడతారు. ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోలేని స్థాయికొ రతారు.

**సహనంగా..** సరైన నిర్ణయం తీసుకోక తప్పటడుగు వేస్తారేమో అని ముందుగానే భయంతో అడ్డుపడకుండా, సహనంగా పిల్లలను ప్రోత్సహించాలి. పెద్దవాళ్లు చెప్పే పాఠాలుకన్నా, వైఫల్యాల నుంచి మరింత తేలికగా సరైన మార్గాన్ని ఎంచుకోవడానికి అవకాశం ఉందంటున్నారు నిపుణులు. సైకిల్ నేర్చుకొంటే కింద పడిపోతావని పూర్తిగా దానికి దూరంగా ఉంచితే ఏమవుతుంది? ఎప్పటికీ నేర్చుకోలేరు. అలా కాకుండా, పిల్లలు కింద పడకుండా తొక్కడం నేర్పే శిక్షకుడిలా పెద్దవాళ్లు మారాలి. వారికి సంబంధించిన ప్రతి చిన్న అంశాన్ని అనుసరించి నీడలా వెంటాడటం కన్నా.. స్వేచ్ఛనిచ్చి చూడాలి. అది సొంత నిర్ణయాలు తీసు కోవడం నేర్పుతుంది. ప్రతి విషయానికీ ముందుకు ముందే సలహాలివ్వకూడదు. అప్పుడే వారికి ఆలోచించడమెలాగో తెలుస్తుంది. అవసరమైనప్పుడు మాత్రం సూచనలిస్తూ.. పిల్లలకు తల్లిదండ్రులు స్ఫూర్తిగానూ నిలిస్తే చాలు భవిష్యత్తుకు కావాల్సిన నైపుణ్యాలను వారే అందుకొంటారు. ❑



# కేన్సర్‌పై విజయం

**నేడు వరల్డ్ కేన్సర్ డే**

కేన్సర్‌ను జయించిన వారు, కేన్సర్ మహమ్మారి చేతుల్లో అంతమై పోయిన వారూ.. ఇద్దరూ ఉంటున్నా రు, ఈ వ్యాధి పట్ల అందరిలో ఎంతో కొంత అయోమయం, భయం, సందేహాలు నెలకొని ఉంటున్నాయి. తొలి దశలో గుర్తిస్తే ఈ వ్యాధిని చికిత్సతో లొంగదీయవచ్చు. కేన్సర్ సోకిన అవయాన్ని బట్టి లక్షణాలు మారతాయి. అన్ని రకాల కేన్సర్‌లలో సాధారణ లక్షణాలన్నీ ఒకే తీరులో ఉంటాయి. అవి.. తీవ్రమైన అలసట, జ్వరం, అకారణంగా బరువు.. రోగనిరోధక శక్తి.. ఆకలి తగ్గడం, వాంతులు, విరోచనాలు, రక్తహీనత.

**కేన్సర్‌ను ముందుగానే కనిపెట్టవచ్చా?** లేదు. కేన్సర్ సోకిన అవయవాన్ని బట్టి బయప్సీ, ఎఫ్ఎన్ఎ టెస్ట్ బ్లడ్ మార్కర్స్, ఎక్స్ రే, సిటిస్కాన్.. ఇలా పరీక్షలు ఉంటాయి. సర్వికల్ కేన్సర్‌ను పాప్ స్మియర్‌పరీక్ష ద్వారా ముందుగానే గుర్తించే వీలుంది.

**కేన్సర్ టీకా ..** గర్భాశయ ముఖద్వార కేన్సర్ సోకకుండా మాత్రం టీకా అందు బాటులో ఉంది. 9 ఏళ్ల వయసు నుంచి పెళ్లీడు వచ్చేవరకూ ఉన్న (లైంగిక జీవితం ప్రారంభానికి ముందు) అమ్మాయిలు ఈ టీకా వేయించుకోవాలి.

**కేన్సర్ నివారణ మన చేతుల్లో....** సర్వికల్ కేన్సర్ మినహా మరే ఇతర కేన్సర్‌లకు కచ్చితమైన కారణం తెలియదు కాబట్టి నివారణ మన చేతుల్లో లేనట్లే! అయితే పీచు పదార్థాలు ఉంటే పదార్థాలు ఉండే ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, కాలుష్యం, రసాయనాలు, ధూమపానం, మద్యపానా లకు దూరంగా ఉండడం, ఇన్‌ఫెక్షన్లు సోకకుండా చూసుకోవడం ద్వారా కొంత మేరకు రక్షణ పొందవచ్చు.

**కేన్సర్ వంశపారంపర్యమా?** మిగతా కేన్సర్‌లకంటే రొమ్ము కేన్సర్ రక్త సంబంధీకుల్లో ఉంటే, సంక్రమించే అవకాశాలు ఎక్కువ పరీక్షల ద్వారా ఈ కేన్సర్ వచ్చే ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టవచ్చు అయితే వంశంలో రొమ్ము కేన్సర్ చరిత్ర లేకపోయినా, మహిళలకు సోకుతోంది కాబట్టి ప్రతి మహిళా 20 ఏళ్ల వయసు మొదలుకుని అప్రమత్తంగా వ్యవహరించాలి. రుతుక్రమం మొదలైన ఏడో రోజు వేళ్లతో గడ్డల కోసం రొమ్ములను పరీక్షించుకోవాలి. 30 లేదా 40 ఏళ్ల వయసు నుంచి మమోగ్రామ్ ఏడాదికోసారి చేయించుకుంటే రొమ్ము కేన్సర్‌ను ముందే కనిపెట్టవచ్చు.

**కేన్సర్‌పై జయోపజయాలు! ....** కేన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ప్రవర్తిసుంది. కేన్సర్‌ను కనుగొన్న దశ, కేన్సర్ గడ్డ స్వభావం, దశ, అది ఒక చోటకే పరిమితమైంది? వేరే చోటికి పాకిందా? అనే అంశాల మీద చికిత్స ఫలితం ఆధారపడి ఉంటుంది. సర్జరీ, మందులు, థెరపీలు కూడా ఇవే అంశాల మీద ఆధారపడి ఉంటాయి. గ్రేడింగ్ కూడా కీలకమే!

**కేన్సర్ చికిత్స ..** కేన్సర్ చికిత్సలో దుష్ప్రభావాల తీవ్రత పూర్వంతో పోల్చుకుంటే తగ్గింది. వైద్య సలహాలు పాటించడం, అన్ని సదు పాయాలూ ఉన్న అనుభవజ్ఞులైన వైద్యులను కలవడం, మనోధైర్యం పెంపొందించు కోవడం, యోగా, ధ్యానం సాధన చేయడం లాంటి నియమాలు అనుసరించాలి. అలాగే ఎటువంటి పత్యం పాటించ కుండా పౌష్టికా హారం తీసు కోవాలి. కీమో థెరపీ, రేడియో థెరపీలతో పాటు ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో చేసే కీ హోల్ సర్జరీలు కూడా కేన్సర్ చికిత్సలో అను సరిస్తున్నారు. సర్జరీ కీమో, రేడియేషన్ తర్వాత కూడా క్రమం తప్పకుండా చెకప్స్‌కు వెళ్తూ, పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. అలా జాగ్రత్తలు పాటిస్తూ చికిత్స తర్వాత మొదటి ఐదేళ్లలో కేన్సర్ తిరగబెట్టకపోతే భవిష్యత్తులో మరోసారి కేన్సర్ వచ్చే ప్రమాదం తక్కువ. అయినప్పటికీ ఇరవై ఏళ్ల విరామంతో కేన్సర్ తిరగబెట్టిన సందర్భాలూ ఉన్నాయి కాబట్టి కేన్సర్ అదుపులో ఉంది అనుకోవాలి. అంతేగానీ కేన్సర్ మీద విజయం సాధించాం అనుకోకూడదు. ❑



# ఇందులో పోషకాలు.. మెండు

పుట్టగొడుగుల్లో కెలొరీలు, పిండి, కొవ్వు పదార్థాలు తక్కువ. ఇందులో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయులు అదుపులో ఉంచి గుండెనిఆరోగ్యంగా ఉంచు తాయి. బరువు తాగ్గాలనుకునే వారు వీటిని తినడం మంచిది.


- మష్రూమ్స్‌లో విటమిన్- సి అధికంగా ఉం టుంది. ఇది శరీరంలోని హాని కలిగించే ఫ్రీ రాడి కల్స్‌ను తొలగించడంలో సహాయ పడు తుంది. వీటిని తినడం వల్ల మధుమేహం మచ్చే ముప్పు తక్కువగా ఉంటుంది.



- పొటాషియం, మెగ్నీయం ఖనిజాలు పుట్టగొడుగుల్లో ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును క్రమబద్ధీ కరించి, ఎముకలు బలంగా మారడానికి ఉపయోగపడతాయి.
- ఇందులో సెలీనియం సమృద్ధిగా ఉండడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగు తుంది. అంతేకాకుండా ఇది థైరాయిడ్ గ్రంథి పని తీరునూ మెరుగుపరు స్తుంది.
- పుట్ట గొడుగుల్లోని కాపర్ ఎర్ర రక్తకణాలు పెరగడానికి తోడ్పడుతుంది. రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తుంది. ❑

# తీవ్ర భావం

'అమ్మ దర్శనం పొందలేదని తీవ్రంగా బాధపడుతున్నాను. ఆ దారుణ వ్యధ మెలిపెట్టి తడిబట్టను పిండేట్లు నా హృదయాన్ని పిండివేయ సాగింది. ఈ జన్మలో నాకు ఆమె సాక్షాత్కార భాగ్యం లభించదేమో అన్న ఘోర అశాంతీ, భయమూ నన్ను క్రమ్ముకొన్నాయి. వియోగతాపం దుర్భరమైంది. ఎందుకు ఈ బ్రతుకు అనిపించింది. హఠాత్తుగా నా దృష్టి గుళ్లోని ఖడ్గం మీద పడింది. జీవితం అంతంచేసుకో నిశ్చయించుకొని, పిచ్చివాడిలా అక్కడకు పరుగెత్తి ఖడ్గం పుచ్చు కొన్నాను. అకస్మాత్తు గా అమ్మ అద్భుత దర్శనం కలిగింది'. కాళికాదేవి భక్తుడైన రామకృష్ణ పరమహంస మాటలు ఇవి. భోధి ధర్మ గోడవైపు ముఖంపెట్టి మాట్లాడేవాడు. ఒకసారి ఆయన మాటలు వినదలచి ఒక వ్యక్తి వచ్చాడు. బోధిధర్మ అతనితోకూడా అలాగే గోడవైపుకు చూస్తూ పన్నెండు గంటలు మాట్లాడాడు. అంత మధురమైన బోధను వినిన ఆ వ్యక్తికి బోధి ధర్మ ముఖారవిందాన్ని చూడాలనిపించింది. కానీ బోధి ధర్మ అంత సులభంగా ఉత్తుత్తి మాటలకు లొంగేవాడుకాదని గ్రహించి తన ఒక చేతిని నరికి బోధి ధర్మముం ఉకువేసి, గురువుగారూ! మీరు ఇటువైపు, నా వైపు తిరిగి మీ ముఖాన్ని చూపకపోతే నా తలను నరికి వేసుకొంటాను అన్నాడు. అప్పుడు బోధిధర్మ, వద్దు, నీవు చేసిందే చాలు శ్రద్ధను తెలుపటానికి అంటూ అతనివైపు తిరిగి అతనితో సంభాషించి అతని సందేహాలను తీర్చాడు ఆ వ్యక్తికున్న తీవ్ర జజ్ఞాసను తెలుపుతుంది ఈ సంఘటన. ఆంగ్లేయులు కుమర్‌సింగ్ వెంటబడ్డారు. కుమర్‌సింగ్ గంగానది వరకు సాగివెళ్లాడు. ఈ జాతీయ వీరుడు నదీ మధ్యములో ఉండగా శత్రువులు ఆ వృద్ధుడు దానిని కూడా లక్ష్యపెట్టలేదు. మణికట్టు వేలాడుతూ అడ్డంగా ఉండేసరికి రెండవ చేత కత్తి ధరించి మోచేతి వరకు తెగనరికి 'అమ్మా, గంగా భవానీ' నీ ప్రియసుతుని ఈ ఆఖరి కానుకను స్వీకరించు, అంటూ నదిలో వదిలాడు. ఇది కుమర్ సింగ్ తీవ్రదేవ భక్తిని సూచిస్తుంది. ధైర్యాన్ని, సహనాన్ని సూచిస్తుంది.



- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం

# అల్లంతో ముంజేతుల మెరుపు

వేళ్లకు ఉంగరాలు, నఖ సౌందర్యానికి రంగులు వేసినంత మాత్రాన చేతికి అందం రాదు. ముంజేనతులు మెరుపులీనితేనే. మిగతావన్నీ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వంటింటి పదార్థాలతోనే ముంజేతులను తళుక్కుమనేలా చేసుకోవచ్చంటున్నారు చర్మసౌందర్య నిపుణులు.

**విటమిన్ ఈ....** చర్మంపై పేరుకొన్న మృత కణాలను తొలగించడానికి విటమిన్ ఈ మసాజ్ మంచి ప్రయోజనాన్నిస్తుంది. రెండు చెంచాల బ్రౌన్ షుగర్‌కు అయిదారు చుక్కల విటమిన్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని రాసి 2,3 నిమిషాలు స్క్రబ్ చేసికడిగితే చాలు. చర్మం కాంతులీనుతుంది.



**చక్కెరతో....** చెంచా చొప్పున కొబ్బరినూనె, తేనె కలిపిన మిశ్రమానికి పావ కప్పు చొప్పున చక్కెర, సీసాల్ట్, అయిదారు చుక్కల నిమ్మరంస వేయాలి. మరోసారి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని ముంజేతులకు రాసి మూడునాలుగు నిమిషాల తర్వాత శుభ్రం చేయాలి. పొడారి, నల్లబడిన చర్మం మృదువుగా, మెరిసేలా మారుతుంది.

**కాఫీపొడితో...** చర్మాన్ని పూర్వపుస్థితికి తీసుకొచ్చి మెరిసేలా కాఫీపొడి చేయగలదు. మూడు చెంచాల కాఫీ పొడి, రెండు చెంచాల కొబ్బరినూనె, చెంచా చక్కెర కలిపిన మిశ్రమాన్ని ముంజేతులకు రాసి మృదువుగా రుద్దాలి. ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగితేచాలు. చేతుల చర్మంపై చేరే మురికిని ఎప్పటికప్పుడు తొలగించకపోతే ముంజేతులు, వేళ్ల కణుపుల వద్ద నలుపు దనంతోపాటు పొడిబారినట్లు మారుతుంది. ఈ మురికిని స్క్రబ్బింగ్‌తో పోగొట్టొచ్చు. దీని కోసం.. కప్పుఎప్సమ్ సాల్ట్‌లో కప్పు ఆలివ్ లేదా గ్రేప్ సీడ్ ఆయిల్‌నుకలిపిన మిశ్రమాన్ని ముంజేతులకు రాసి రెండుమూడు నిమిషాలు మృదువుగా స్క్రబ్ చేసి కడిగితేచాలు. చర్మమంతా మృదువుగా, మెరుపులీనుతుంది.

**అల్లంతో......** 100 గ్రాముల అల్లంను చెంచా కొబ్బరినూనె కలిపిన పావుకప్పు నీటిలో వేసి బాగా మరిగించి చల్లార్చి వడకట్టాలి. నీటిలో నానబెట్టి మిక్సీలో వేసిన 3.4 బాదం పప్పుల మిశ్రమాన్ని ముందుగా వడకట్టి ఉంచిన అల్లం నీటికి కలపాలి. ఇందులో చెంచా చెక్కరవేసి ముంజేతులకు రాసి స్క్రబ్ చేసి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చాలు చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. ❑

# జమ్ముకాశ్మీర్‌లో 37 ప్రాంతాల్లో సిబిఐ సోదాలు

**శ్రీనగర్, ఫిబ్రవరి 3:** జమ్ముకాశ్మీర్‌లో నియామకాల పరీక్షల్లో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేపట్టిన సిబిఐ బృందాలు శుక్రవారం ఏకంగదా 37 ప్రాంతాల్లో తనిఖీలుచేసాయి. ఆర్థికశాఖపరిధిలో అకౌంట్స్ అసిస్టెంట్ల నియామకానికి సంబంధించి జరిగిన పరీక్షల్లో అనేకఅవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు రావడంతో కేంద్రపాలితప్రాంతం అయిన జమ్ముకాశ్మీర్‌లో సిబిఐ దర్యాప్తునకు లెఫ్టినెంట్ గవర్నర్ సిఫారసుచేసారు. దీనితో ఇపుడు మొత్తం ఈ వ్యవహారాలపై సిబిఐ దర్యాప్తును ముమ్మరంచేసింది. గత ఏడాది మార్చి 16వ తేదీ ఈ పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షల్లో కీలకంగా వ్యవహరించిన మధ్యవర్తులు, ఇతర నిందులపై 30 ప్రాంతాల్లో జమ్ము, ఆరెస్‌పురల్లోను, కరన్‌బంగ్, ఇతర అనేక ప్రాంతాల్లో శుక్రవారం ఉదయంనుంచి సోదాలు ముమ్మరంచేసారు. అలాగే ఇతర జిల్లాలయిన ఉధంపూర్, రాజౌరి, రైజీ, దోడా ప్రాంతాల్లోకూడా సిబిఐ సోదాలునిర్వహించింది. ఎంపికప్రక్రియలో ఈ మధ్యవర్తులు అనేకమంది అభ్యర్థులకు సహకరించారని అందువల్లనే వీరందరిపైని నిఘా పెంచినట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబరులోనే సిబిఐ కేసునమోదుచేసింది. జమ్ముకాశ్మీర్ సర్వీసెస్ సెలక్షన్‌బోర్డు ఆధ్వర్యంలోజరిగిన ఈపరీక్షల్లో అనేకఅవకతవకలు వెల్లువెత్తడంతో వాటిపైనే సిబిఐ ప్రధానంగా ఫోకస్‌పెట్టింది. మొత్తం 20 మందిపై ఈకేసునమోదుచేసింది. జెకెఎస్ఎస్‌బి మాజీ సభ్యుడు నీలమ్ ఖజూరియా, సెక్షన్ అధికారి అంచు రైనా, కర్నయిల్‌సింగ్ బిఎస్ఎఫ్ ఫ్రాంటియర్ కేంద్ర కార్యాలయంలోసింగ్ అప్పట్లో మెడికల్ అధికారిగాపనిచేసారు. జెకె ఎస్ఐ రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్ కుంభకోణం కేసులో కూడా ఆయన నిందితుడుగా ఉన్నాడు. ఇపుడు అకౌంట్స్ అసిస్టెంట్‌పరీక్షలను గత ఏడాది మార్చి 6వ తేదీనిర్వహించారు. ఏప్రిల్ 21వ తేదీ వాటిఫలితాలనుప్రకటించారు. జమ్ము, కతువా, రైజీ జిల్లాల అభ్యర్థులకు ఎక్కువ పర్సంటేజీ వచ్చింది. దీనితో పేపర్‌లీక్, ఇతర అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. పరీక్షల్లో కూడా మాల్‌ప్రాక్టీస్ జరిగిందని ఇందుపై రాష్ట్రప్రభుత్వం ఒక విచారణకమిటీని కూడా నియమించిందన్నారు.


బెంగళూరుకేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రైవేటు కంపెనీలో జెకెఎస్ఎస్‌బి కుమ్మక్కయిందని విచారణకమిటీ నివేదిక ఇచ్చింది. ఈ అవకతవకలు జరిగాయన్న నివేదికలతో సిబిఐ గత ఏడాది నవంబరు 28వ తేదీ కేసునమోదుచేసింది. జెకెఎస్ఎస్‌బి నిబంధనలు ఉల్లంఘించిందని, బెంగళూరు కేంద్రంగా ఉన్న ప్రైవేటు కంపెనీకి ప్రశ్నాపత్రాలు సెట్‌చేసే బాధ్యతలు అప్పగించడం నిబంధనలకు విరుద్ధమని సిబిఐభావించింది.

# బిబిసి డాక్యుమెంటరీని నిషేధించడంపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ప్రధాని నరేంద్ర మోడీపై ఆరోపణలున్నట్లు భావిస్తున్న బిబిసి డాక్యుమెంటరీపై నిషేధం విధించడంపై వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీస్ జారీ చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లు జరిగిన సమయంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న మోడీపై బిబిసి డాక్యుమెంటరీలో విమర్శ లుండటం వివాదాస్పదంగా మారింది. దాంతో, ఆ డాక్యుమెంటరీపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. ఆ నిషేధాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది బిబిసి డాక్యుమెంటరీని చూస్తున్న పౌరులను ప్రభుత్వం అరెస్ట్ చేస్తోందని, దానిపై నిషేధం విధించడం భావప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధమని పేర్కొంటూ సీనియర్ జర్నలిస్ట్ ఎన్.రామ్, టిఎంసి ఎంపి మహువా మెయిత్రా, న్యాయవాదులు ప్రశాంత్‌భూషణ్, ఎంఎల్ శర్మ సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. వాటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కేంద్రంతోపాటు మరికొందరికి నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ వరకెల్లా ఆ డాక్యుమెంటరీపై విధించిన నిషేధానికి సంబంధించిన ఒరిజినల్ రికార్డులను సమర్పించాలని స్పష్టం చేసింది. 'ఇండియా ద మోడీ క్వశ్చన్' పేరుతో బిబిసి రూపొందించిన డాక్యుమెంట్‌ను యూట్యూబ్, ట్విట్టర్‌లాంటి సామాజిక మాధ్యమాలు నెటిజన్లకు అందు బాటులో ఉంచా యి. దాంతో, ఆ లింకులను వెంటనే తొలగించా లని ఆయా సామాజిక మాధ్యమాలను జనవరి 21న కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.


# బాల్య వివాహాలపై ఉక్కుపాదం.. ఏకంగా 18 వందల మంది అరెస్టు!



**డిస్పూర్, ఫిబ్రవరి 3:** బాల్యవివాహాలపై ఉక్కుపాదం మోపింది అస్సోం ప్రభుత్వం. ఈ బాల్యవివాహాలను పూర్తిగా అణచివేయాలని అస్సోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ పిలుపునిచ్చారు. ఈ విషయంలో పోలీసులు ఓపికతో వ్యవహరించొద్దని చెప్పారు. జీరో టోలరెన్సే లక్ష్యంగా ఈ బాల్యవివాహాలకు చెక్‌పెట్టేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అలాగే బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అరెస్టులు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు ఈ విషయమై అస్సోంవ్యాప్తంగా సుమారు 1800 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి బిస్వా ట్విట్టర్‌లో "బాల్య వివాహాలను అంతం చేయాలనే సంకల్పంలో అస్సోం ప్రభుత్వం చాలా దృఢంగా ఉంది. రాబోయే రోజుల్లో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉందని అందుకు అందరూ సహకరించాల్సిందిగా కోరుతున్నా. ఈ పక్షం రోజుల్లోనే అస్సోంలో దాదాపు 4వేల కేసులు నమోదయ్యాయి. ఫిబ్రవరి 3 నుంచి ఆ కేసులపై చర్యలు తీసుకుంటాం"అని చెప్పారు. ఈ బాల్య వివాహాల విషయంలో నిందితుల పట్ల దయాదాక్షిణ్యాలు చూపించవద్దని నొక్కి చెప్పారు. దీనిపై యుద్ధం సెక్యులర్‌గా ఉంటుందని, ఏ ఒక్క వర్గాన్ని లక్ష్యంగా చేసుకోబోమని వెల్లడించారు. అంతేకాకుండా ఈ విషయాలను ప్రోత్సహించే మత పెద్దలు, పురోహితులపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదీగాక అస్సోం మంత్రి వర్గం 14యేళ్లలోపు పిల్లలను పెళ్లి చేసుకున్న వ్యక్తులప పోస్కో చట్టం, బాల్య వివాహాల చట్టం కింద అభియోగాలు మోపి అరెస్టు చేయాలని అస్సోం మంత్రి వర్గం గట్టిగా నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి ఈ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. వాస్తవానికి అస్సోంలో మాతా, శిశు మరణాల రేటు ఎక్కువగా ఉంది. దీనికి బాల్యవివాహాలు ప్రధాన కారణం. అదీగాక రాష్ట్రంలో సగటున 31శాతం మందికి చిన్న వయసులోనే వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం.

# అమెరికా అణు స్థావరంపై చైనా నిఘా బెలూన్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 3:** అమెరికాలోని అణు స్థావరంపై చైనా వదిలిన హై అల్టిట్యూడ్ నిఘా బెలూన్‌ను గుర్తించారు. ఈ విషయాన్ని పెంటగాన్ స్వయంగా వెల్లడించింది. ఈ బెలూన్‌ను అమెరికా నిఘా వర్గాలు కొంతకాలంగా గమనిస్తున్నాయి. వాణిజ్య విమానాలు ప్రయాణించే ఎత్తుకన్నా పై గగనతలంలో అది ప్రయాణించడాన్ని గుర్తించారు. ఉత్తర అమెరికా గగనతలంపై దానిని గుర్తించినట్లు పెంటగాన్ ప్రతినిధి ప్యాట్రిక్ రైడర్ తెలిపారు. దానిని కూల్చేస్తే శకలాలు ప్రజలపై పడే అవకాశమున్నదని సీనియర్ అధికారులు అధ్యక్షుడు జోబైడెన్‌కు సూచించారు. ఈ బెలూన్ అమెరికాలోని అత్యంత కీలక ప్రదేశాల మీదుగా ఎగురుతోందని రక్షణశాఖ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, దీనిద్వారా తమ రహస్యాలు లీక్ కాకపోవచ్చని కూడా ఆ వర్గాలు తెలిపాయి. బుధవారం ఈ బెలూన్‌ను మోంటానా రాష్ట్ర గగనతలంపై గర్తించారు. ఆ తర్వాత అది కెనడా మీదుగా అలస్కా గగనతలంపై ఎగిరింది. వైట్‌హౌస్ నుంచి ఆదేశాలు రాగానే దానిని కూల్చేందుకు ఇప్పటికే ఎఫ్ 22సహా ఇతర ఫైటర్ జెట్లను సిద్ధం చేశారు. అమెరికాలోని మూడు భగర్భ అణు క్షిపణి స్థావరాల్లో మోంటానా ఒకటి. అక్కడే మాల్మ్‌స్ట్రోమ్ వైమానిక స్థావరం కూడా ఉంది. ఈ నిఘా బెలూన్ దానిపై ఎగిరి ఉంటుందని భావిస్తున్నామని అమెరికా రక్షణశాఖ పేర్కొన్నది.



## విశ్వనాథ్ సినీ ప్రపంచంలోనే ఒక దిగ్గజం : ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ప్రముఖ సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ మృతి పట్ల ప్రధాని మోడీ విచారాన్ని వ్యక్తం చేశారు. సినీ ప్రపంచంలో విశ్వనాథ్ ఒక దిగ్గజమని కొనియాడారు. సృజనాత్మక దర్శకుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా సినీ లోకంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని అన్నారు. వివిధ ఇతివృత్తాలతో తీసిన ఆయన సినిమాలు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరించాయని చెప్పారు. ఆయన కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నానని అన్నారు. ఈ మేరకు మోడీ తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ట్వీట్ చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 99
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,122

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 99 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,122కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,617 మంది కోలుకోగా 1764 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,741కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,172కి చేరగా,79,88,678 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,778కి చేరింది.అందులో 67,57,006మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,965 చేరింది.అందులో 40,32,523మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు.

## గగనతలంలో ఇంజిన్‌లో మంటలు

**అబుదాబీ, ఫిబ్రవరి 3:** అబుదాబీ నుంచి భారత్‌కు వస్తున్న ఓ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానానికి పెను ప్రమాదం తప్పింది. ఇంజిన్‌లో మంటలు రావడంతో అప్రమత్తమైన పైలట్ వెంటనే విమానాన్ని వెనక్కి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం ఉదయం అబుదాబీ నుంచి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం కాలికట్ (కోజికోడ్) బయల్దేరింది. అయితే టేకాఫ్ అయి విమానం 1000 అడుగుల ఎత్తులో ఉండగా ఒక ఇంజిన్‌లో సాంకేతిక సమస్య ఏర్పడి మంటలు చెలరేగాయి. దీన్ని గుర్తించి పైలట్ వెంటనే విమానాన్ని అబుదాబీ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు డిజిసిఎ వెల్లడించింది. ఘటన సమయంలో విమానంలో 184 మంది ప్రయాణికులున్నారు.

# నిర్మలమ్మ బడ్జెట్‌ను మెచ్చుకున్న తాలిబన్లు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్లు మెచ్చుకుంటున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ బాగుందని అంటున్నారు. ఈ బడ్జెట్‌లో ఆఫ్ఘనిస్థాన్‌కు సాయం ప్రకటించడాన్ని తాలిబన్ పాలకులు స్వాగతించారు. భారత ప్రభుత్వ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం తాలిబన్ ప్రతినిధి సుహైల్ షాహీన్ మాట్లాడారు. ఆఫ్ఘనిస్థాన్ అభివృద్ధికి భారత ప్రభుత్వం నిధులు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నట్లు షాహీన్ చెప్పారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. బుధవారం బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆఫ్ఘనిస్థాన్ అభివృద్ధికి రూ.200 కోట్ల సాయం ప్రకటించారు. ఆఫ్ఘనిస్థాన్ ప్రజలను ఆదుకునేందుకు, అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు భారత ప్రభుత్వం తరపున సాయంగా ఈ మొత్తాన్ని అందించనున్నట్లు మంత్రి తెలిపారు. కాగా 2021లో ఆఫ్ఘనిస్థాన్‌ను తాలిబన్లు ఆక్రమించుకున్న విషయం విదితమే. ప్రస్తుతం ఆ దేశాన్ని తాలిబన్ ప్రభుత్వమే పాలిస్తోంది. ఈ ఆక్రమణ తర్వాత ప్రపంచ దేశాల నుంచి ఆఫ్ఘనిస్థాన్‌కు సాయం నిలిచిపోయింది. ఐక్యరాజ్య సమితితో పాటు పలు దేశాలు చేపట్టిన ప్రాజెక్టులు అర్ధాంతంగా నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం కూడా ఆఫ్ఘనిస్థాన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. తాలిబన్ల ఆక్రమణ కారణంగా నిలిచిన ఆయా ప్రాజెక్టులు మళ్లీ మొదలుపెడితే భారత్, ఆఫ్ఘన్ దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని తాలిబన్ ప్రతినిధి ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య పరస్పరం నమ్మకం, విశ్వాసం పెంపొందుతయని పేర్కొన్నారు.

# ఒక్క దెబ్బకు రెండు పిట్టలు
## చైనా.. భారత్‌ల పట్ల అమెరికా వ్యూహం: గ్లోబల్ టైమ్స్

**బీజింగ్, ఫిబ్రవరి 3:** ఒక్క దెబ్బకు రెండు పిట్టల్ని కొట్టాలన్నది అమెరికా వ్యూహమని చైనా అధికారిక పత్రిక గ్లోబల్ టైమ్స్ ఓ కథనంలో విశ్లేషించింది. భారత్‌ను తన మిత్ర దేశంగా చేసుకోవడం ద్వారా తన ప్రయోజనాలను సాధించగలనని అమెరికా యోచిస్తున్నదని ఆ కథనంలో పేర్కొన్నారు. భారత్‌ను తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవడం ద్వారా చైనా వృద్ధిని దెబ్బతీయవచ్చునన్నది అమెరికా వ్యూహమని పేర్కొంది. భారత్..అమెరికాల మధ్య అత్యంత కీలకమైనదిగా భావిస్తున్న ఐసిఇటి (ఇనీషియేటివ్ ఆన్ క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ)పైనా ఆ కథనంలో విమర్శలు గుప్పించింది. అయితే, అమెరికాకు భారత్ వంతపాడే అవకాశాలు తక్కువని కూడా ఆ కథనంలో పేర్కొన్నారు. భారత్ అలీన విధానం అనుసరించే దేశమని గ్లోబల్ టైమ్స్ గుర్తు చేసింది. అంతర్జాతీయ నిపుణులు కూడా అమెరికాను ఒకింత దూరంగా ఉంచి చైనాతో సహకార దృక్పథంతో వ్యవహరించాలని భారత్‌కు సూచిస్తున్నారని పేర్కొంది. ఈ రెండు దేశాల పరిస్థితుల్లో పోలికలున్నందున ప్రాంతీయ ఆర్థిక వృద్ధిలో కలిసి పని చేయడం శ్రేయస్కరమని నిపుణులు సూచిస్తున్నారని తెలిపింది.

# పంజాబ్ సరిహద్దుల్లో పాక్‌డ్రోన్ కూల్చివేత



**అమృత్‌సర్, ఫిబ్రవరి 3:** భారత్‌లోకి పాకిస్తాన్‌వైపు చొరబడుతున్న ఒక డ్రోన్‌ఖు పంజాబ్‌పోలీసులు సరిహద్దు గస్తీ బృందాలు నేలకూల్చాయి. సరిహద్దుభద్రతా దళం సిబ్బంది పాక్‌మీదుగా ఒక డ్రోన్ వస్తున్నట్లు గుర్తించారు. తెల్లవారుఝామున 2.30 గంటలకు అమృత్‌సర్ సెక్టార్‌లోని రేర్‌కక్కర్ పోస్టువద్ద ఈ డ్రోన్‌ను గుర్తించారు. సరిహద్దుపరిశీలన పోస్టు వద్దకు వచ్చీరావడంతోనే బిఎస్ఎఫ్ జవాన్లు అప్రమత్తం అయ్యారు. నిషేధిత మత్తు ఉత్పత్తులతో ఉన్న ఒక ప్యాకెట్‌ఖు ఈడ్రోన్‌నుంచి సిబ్బంది స్వాధీనంచేసుకున్నారు. సరిహద్దు కంచె, జీరోలైన్ మధ్యలో ఈ డ్రోన్ కుప్పకూలింది. అంతకుముందురోజు కూడా బిఎస్ఎఫ్‌సిబ్బంది డ్రోన్ కదలికలను గుర్తించారు. ముంబేకే గ్రామంలో ఫాజిల్కా జిల్లాలో ఈ డ్రోన్లు సంచరిస్తున్నట్లు గుర్తించి నిఘా పెంచారు. ఈ డ్రోన్‌నుంచి 2.622 కిలోల గంజాయిని స్వాధీనంచేసుకున్నారు. డ్రోన్‌ను తుపాకులతో పేల్చి కూల్చివేసారు. ఈనెల ఒకటవ తేదీ కూడా రాత్రి వేళల్లో బిఎస్ఎఫ్ సిబ్బంది సరిహద్దుల్లో కొంత శబ్దాలు వస్తున్నట్లు గుర్తించారు. అలాగే ఎర్రటి లైటు వెలుగుతూ ఆరుతూ కనిపించింది. దీన్నిబట్టి ఒక డ్రోన్ పాకిస్థాన్‌వైపునుంచి వస్తున్నట్లు అనుమానించారు. ఫాజిల్లా జిల్లాలోనిముంబేకె గ్రామానికి సరిహద్దులో ఈ డ్రోన్ రావడం గుర్తించి వెంటనే అప్రమత్తం అయ్యారు. డ్రోన్‌నుంచి 2.622 కిలోల గంజాయిని పట్టుకోవడంతోపాటు పరిసరప్రాంతాల్లోతనిఖీల్లో మరో 2.612 కిలోల హెరాయిన్‌ను స్వాధీనంచేసుకున్నారు. మొత్తంగా బరువు 5.234 కిలోలు ఉంది. రెండు బ్లింకర్ పరికరాలు కూడా కనిపించాయి. వీటికి రెండు బ్యాటరీలను కూడా అమర్చి తాము వస్తున్నట్లు ఎదుటి వ్యక్తులకు సంకేతాలిచ్చేందుకు వినియోగించారని దర్యాప్తు అధికారులు చెపుతున్నారు.



# విఐటీలో కరుణానిధి హాస్టల్, పెరల్ రీసెర్చ్ పార్క్ ప్రారంభించిన సిఎం స్టాలిన్

**చెన్నై, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** వేలూరులోని 'వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ' (వీఐటీ) ప్రాంగణంలో నిర్మించిన కరుణానిధి హాస్టల్, పెరల్ రీసెర్చ్ పార్క్‌లను తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.స్టాలిన్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ నేటి యువత విద్య, జ్ఞానం, ఆలోచనా సామర్థ్యం, విశిష్ట నైపుణ్యాలతో అత్యుత్తమ వ్యక్తులుగా ఎదగడానికి ఇలాంటి పరిశోధానా పార్కులు, కళాశాలలు, హాస్టళ్లు ఎంతో అవసరమని సీఎం తెలిపారు. విద్యా రంగంలో పరిశోధనలకు పెద్దపీట వేస్తామని, పరిశోధనలే కొత్త ఆవిష్కరణలకు ప్రాణం పోస్తాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వేలూరును క్యాపిటల్ ఆఫ్ రీసెర్చ్ స్టడీస్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. వీఐటీ దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని అభినందించారు. అంత గొప్ప యూనివర్శిటీలో తన తండ్రి కరుణానిధి పేరుతో హాస్టల్ బ్లాక్ నిర్మించడం గర్వించదగ్గ విషయమన్నారు. తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కరుణానిధితో వీఐటీ వ్యవస్థాపకుడు డాక్టర్ విశ్వనాథన్‌కు చిరకాల బంధముందని గుర్తు చేసుకున్నారు. 1986లో 180 మంది విద్యార్థులతో ప్రారంభమైన వీఐటీ నేను 80 వేల మందికి విద్య అందిస్తుండటం సామాన్యమైన వషయం కాదన్నారు. భారతదేశానికి మార్గనిర్దేశం చేయగలిగేలా తమ పాలన పురోగతిలో ఉందని, ఈ విషయం గ్రహించిన అనేకమంది పారిశ్రామికవేత్తలు పెట్టుబడి పెట్టేందుకు రాష్ట్రానికి వస్తున్నారన్నారు. కార్యక్రమంలో వీఐటీ ఛాన్స్‌లర్ జి.విశ్వనాథన్ మాట్లాడుతూ తమ యూనివర్శిటీకి వచ్చిన తొలి ముఖ్యమంత్రి కరుణానిధి కాగా, రెండో ముఖ్యమంత్రి ఆయన తనయుడు స్టాలిన్ కావడం విశేషమన్నారు. వీఐటీ అభ్యున్నతిలో కరుణానిధి పాత్ర ఉందని శ్లాఘించారు. కార్యక్రమంలో టీఎన్ సీనియర్ మంత్రులు పొన్ముడి, దురైమురుగన్, వీఐటీ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్, జీవీ సెల్వం, వైస్ ఛాన్స్‌లర్ రాంబాబు, ప్రొ వైస్ ఛాన్స్‌లర్ పార్థసారధి పాల్గొన్నారు

# కొలీజియం సిఫారసులపై త్వరలోనే సుప్రీంకోర్టు జడ్జిల నియామకాలు : ఏజి ఆర్.వెంకటరమణి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ఐదుగురు హైకోర్టు న్యాయమూర్తులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పిస్తూ 2022 డిసెంబర్‌లో సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులకు త్వరలోనే క్లియరెన్స్ ఇవ్వనున్నట్లు భారత అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి తెలిపారు. శుక్రవారం ఈ అంశంపై విచారించిన జస్టిస్ ఎస్‌కె కౌల్, జస్టిస్ ఎఎస్ ఒకలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. 'డిసెంబర్‌లో ఐదు పేర్లు ప్రతిపాదించాం. ఇప్పుడు మనం ఫిబ్రవరిలో ఉన్నాం' అని ఏజిని ఉద్దేశిస్తూ జస్టిస్ కౌల్ అన్నారు. అందుకు ఏజి సమాధానమిస్తూ.. ఈ సాయంత్రమే రాష్ట్రపతి ఆమోదానికి వారి నియామక పత్రాలను పంపిస్తున్నాం. ఆదివారం వాటిని జారీ చేస్తామని తెలిపారు. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 13కు వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. న్యాయమూర్తుల నియామకాలపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కాలవ్యవధిని పాటించడంలేదని బెంగళూర్ అడ్వకేట్స్ అసోసియేషన్ వేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవులకు కొలీజియం సిఫారసు చేసినవారిలో రాజస్థాన్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ పంకజ్ మిత్తల్, పాట్నా హైకోర్టు చీఫ్‌జస్టిస్ సంజయ్‌కరోల్, మణిపూర్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ పివి సంజయ్‌కుమార్, పాట్నా హైకోర్టు జడ్జి అహ్సానుద్దీన్ అమానుల్లా, అలహాబాద్ హైకోర్టు జడ్జి మనోజ్ మిశ్రా ఉన్నారు. సుప్రీంకోర్టులో ఉండాల్సిన న్యాయమూర్తుల సంఖ్య 34. కాగా, ఏడు ఖాళీలున్నాయి. త్వరలో ఐదుగురి సిఫారసుపై క్లియరెన్స్ ఇస్తామని ఏజి తెలిపారు. మరో ఇద్దరి పేర్లను కూడా కొలీజియం ఈ యేడాది జనవరి 31న కేంద్రానికి సిఫారసు చేసింది.

# 13.9 వేల కోట్ల క్రిప్టో కరెన్సీని దోచిన ఉత్తరకొరియా హ్యాకర్లు



**సియోల్, ఫిబ్రవరి 3:** బ్లాక్‌చైన్ టెక్నాలజీతో నడిపించే క్రిప్టో ఎక్స్ఛేంజ్‌ల్లోకి చొరబడ్తూ ఉత్తర కొరియా హ్యాకర్లు వేల కోట్ల చోరీకి పాల్పడుతున్నారు. గతేడాది హ్యాకింగ్ ద్వారా 1.7 బిలియన్ డాలర్లు(రూ.13.9 వేల కోట్లు) కొల్లగొట్టినట్లు డిజిటల్ కరెన్సీ లావాదేవీల విశ్లేషణా సంస్థ చైన్ ఎనాలసిస్ తెలిపింది. అంతకుముందు యేడాది దోచిన మొత్తం 429 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది నాలుగు రెట్లు అధికమని పేర్కొంది. ప్రపంచం మొత్తమ్మీద గతేడాది 3.8 బిలియన్ డాలర్ల క్రిప్టో కరెన్సీని హ్యాకర్లు దోచేయగా..అందులో 44 శాతం ఉత్తరకొరియా హ్యాకర్ల చేతివాటమేనని చైన్ ఎనాలసిస్ తెలిపింది. చైనా, నాన్..ఫంగిబుల్ టోకెన్స్ బ్రోకర్ల ద్వారా ఈ హ్యాకర్లు క్రిప్టోలను దోచుకున్నట్లు చైన్ ఎనాలసిస్ తెలిపింది. క్రిప్టో కరెన్సీని హ్యాకర్ల ద్వారా దోచేసి, ఆ సొమ్మును తన అణ్వాయుధ ప్రయోగాలకు ఉత్తరకొరియా ప్రభుత్వం వినియోగిస్తున్నదని పరిశీలకులు చెబుతున్నారు. గతేడాది హారిజన్ బ్రిడ్జ్ అనే బ్లాక్‌చైన్ నెట్‌వర్క్‌లో 100 మిలియన్ డాలర్ల విలువైన క్రిప్టోలు చోరీకి గురయ్యాయి. అది ఉత్తరకొరియాకు చెందిన లాజరస్ గ్రూప్ పనేనని అమెరికాకు చెందిన ఎఫ్‌బిఐ నిర్ధారించింది. ఉత్తరకొరియాకు డాలర్లు చేరకుండా అమెరికా ఆంక్షలు విధిస్తోంది.

దాంతో, కిమ్ ప్రభుత్వం క్రిప్టో కరెన్సీని చోరీ చేసి వినియోగిస్తోంది.

# జమ్ముకాశ్మీర్ దోడాలో ఇళ్లకు బీటలు
## జోషిమఠ్ తరహాలోనే 50 ఇళ్లవద్ద కుంగిన భూమి



**దోడా:(జమ్ముకాశ్మీర్), ఫిబ్రవరి 3:** జోషిమఠ్‌తరహా భారీ సమస్యలు జమ్ముకాశ్మీర్‌లోని దోడా జిల్లాలో కూడా సంభవించాయి. గ్రామంలోని సుమారు 20 ఇళ్లతోపాటు ఒక మసీదుకు కూడా పెద్దపెద్ద బీటలు వారినట్లు స్థానికులు నివాసితులు గుర్తించారు. అంతేకాకుండా 20కిపైగా ఇళ్లు కుంగిపోతుండటం గుర్తించారు. ఇక్కడి కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని నిపుణులు ఈగ్రామానికి పంపించి విచారణజరిపించాలని నిర్ణయించారు. అలాగే భూసారపరీక్ష లను కూడా నిర్వహించడంతోపాటు బీటలు వారిన భవనాలను కూడా తనిఖీలు చేపట్టారు. దోడా డిప్యూటి కమిషనర్ విశేష్ మహాజన్‌మాట్లాడుతూ ప్రజలకు భద్రత కల్పించే అన్నిరకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 50ఇళ్లు నాయిబస్తీ ఆపంతంలోఉన్నాయని, తాత్రి మున్సిపల్‌ప్రాంతంలో ఈఇళ్లు ఉన్నట్లు ఆయన చెప్పారు. తాత్రి సబ్‌డివిజనల్‌మేజిస్ట్రేట్ అథర్ అమిన్‌మాట్లాడుతూ దెబ్బతిన్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని భూమి కుంగిపోతుండటంవల్లనే ఈపరిస్థితి ఎదురయిందని, సమగ్ర దర్యాప్తు, పరిశీలనచేయిస్తున్నట్లు చెప్పారు. రోడ్లనిర్మాణంతోపాటు నీరు ఇంకిపోతుండటం వంటివికూడా ఈ భూసారం తగ్గడానికి కారణం అయింది. అందువల్లనే కొండప్రాంతంలోకూడా భూమి కుంగుతున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణజరిగిందని వివరించారు.

# ప్రపంచాన్ని వదలని మాయదారి వైరస్
## 67.58 కోట్లకుపెరిగిన బాధితులు
## 67.68 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 3:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో వెల్లువెత్తుతున్న ఉపవేరియంట్లు ఇప్పటికీ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. శుక్రవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.58 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 67.68 లక్షలమందిచనిపోయారమరో 41,824 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.09కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.06 లక్షలమందిచనిపోయారు. మరో 6527 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.98 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.35కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.99 లక్షలమంది చనిపోయారు. మరో 8572 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.87 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.29 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.30 లక్షలమంది చనిపోయారు.

# నకిలీ పన్ను బిల్లులతో జగ్గయ్యపేట మున్సిపాల్టీకి టోపీ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో పన్ను వసూళ్ళ అవినీతి అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయి. గత సంవత్సరం ఈవ్యవహారంలో కీలక పాత్ర పోషించిన అనిల్ అనే బిల్‌కలెక్టర్‌ను అధికారులు సస్పెండ్‌చేశారు. అయితే రాజేంద్రప్రసాదు, బాజీ అను వారు తమ ఇంటి పన్నులను గత ఏడాది చెల్లించామని, ఇప్పుడు కంప్యూటర్‌లో చెల్లించివున్న పన్నులు కూడా ఎరియర్స్‌గా మిగివుండటంపట్ల ఆశ్చర్యపోయారు. ఈమేరకు అధికారులకు ఫిర్యాదుచేశారు. దీంతో తమ వద్ద గల బిల్లులను కార్యాలయంలోని బిల్స్‌ను పరిశీలించగా సదరు అనిల్ కుమార్ నకిలీ బిల్ బుక్స్ ద్వారా వసూలుచేసి దాదాపు రూ.1.20 లక్షలు కాజేసినట్లు అధికారులు గుర్తించారు. ఇంకా గుర్తించనివి ఇప్పటికి వస్తుండటంతో ఈఅవినీతి దాదాపు రూ.5 లక్షల వరకు జరిగివుండవచ్చునని భావిస్తున్నారు. ఈవిషయమై మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రను ప్రభాతవార్త ప్రశ్నించగా గత ఏడాది మే నెలలో అనిల్ అనే బిల్‌కలెక్టర్ అవినీతికి పాల్పడినట్లు గుర్తించి అతడ్ని అధికారులు సస్పెండ్ చేశారన్నారు. ఈఅవినీతిపై మున్సిపల్ ఉన్నతాధికారులు గుడివాడ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించారని వీటిపై దర్యాప్తు జరుగుతుందని వివరించారు. దేవాలయాల నిర్వహణలో అంతులేని అవినీతి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో హిందూ దేవాలయాల నిర్వహణలో ప్రభుత్వ యంత్రాంగం, అర్చకుల కారణంగా అంతులేని అవినీతి జరుగుతుందంటూ, సమగ్ర విచారణ జరిపించాలని ఇరువురు వ్యక్తులు దేవాదాయశాఖ కమిషనర్‌కు ఫిర్యాదుచేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లోగల స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో అర్చకులు విశేష పూజల పేరుతో భక్తుల నుండి డబ్బు వసూలుచేసి, రసీదు ఇవ్వకుండా స్వలాభానికి పాల్పడుతున్నారని, ఆలయంలో నిర్వహించాల్సిన మహర్నివేదనలు ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నారని జి రామారావు అనే వ్యక్తి ఉన్నతాధికారులు అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే జి మణికంఠ అనే మరొక ఫిర్యాదిదారు మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో కూడా ప్రత్యేక పూజలు, హోమాలు అంటూ వ్యక్తిగతంగా డబ్బులు వసూలుచేస్తున్నారని లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్‌కు ఫిర్యాదుచేశారు. లక్షలాది రూపాయల భక్తుల సొమ్ము దేవాలయశాఖ నిబంధనలకు విరుద్ధంగా దారిమళ్ళుతుందని విచారణ జరిపించి వాస్తవాలు ప్రకటించాలని, దోషులుగా నిర్ధారణ అయితే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

## ఆంధ్రప్రదేశ్‌లో భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించేందుకే

# జగనన్న శాశ్వత భూరక్ష పథకం

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



వత్సవాయిలో న్యూహోప్ మినిస్ట్రీస్ ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను.

**జగ్గయ్యపేటప్రెనుగంచిప్రోలువ్రత్సవాయి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూవివాదాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం ద్వారా భూముల రీ సర్వే జరుగుతుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు గ్రామంలో శుక్రవారం భూముల రీ సర్వే కార్యక్రమాన్ని ఉదయభాను ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను, వారి అవసరాలు గురించి ఆదుకునే కార్యక్రమాలను చేపట్టటంలో జగన్మోహనరెడ్డి వంటి సిఎం మరొకరు ఉండరంటూ కొనియాడారు.

**వత్సవాయి జెడ్‌పి హైస్కూలులో న్యూహోప్ మినిస్ట్రీస్ ఉచిత వైద్యశిబిరం** మండల కేంద్రమైన వత్సవాయి జెడ్‌పి హైస్కూలులో శుక్రవారం న్యూహోప్ మినిస్ట్రీస్-చిల్లకల్లు సంస్థ అధ్యక్షులు, రెవరెండ్ పాపాబత్తిని ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి, దంత మెగా వైద్యశిబిరాన్ని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రారంభించారు. అమెరికన్ డాక్టర్లచే గుంటూరు శంకర నేత్రాలయం, ఖమ్మం మమత మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ వైద్య బృందం సహకారంతో పేదలకు సేవలు అందించే సంకల్పంతో ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు ప్రభుదాస్ వెల్లడించారు. గత 20 సంవత్సరాలుగా ఆధునిక వైద్య పరికరాలతో ఈసేవలు కొనసాగిస్తున్నట్లు ప్రభుదాసు తెలిపారు. ఈసందర్భంగా ఉదయబాను ప్రభుదాసు సేవలను కొనియాడుతూ చుట్టుప్రక్కలగల మరిన్ని గ్రామాలకు సేవలను విస్తరింపజేయాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో రుత ప్రభుదాసు, సర్పంచ్ భూక్యా సీతమ్మ, జెడ్‌పిటిసి యేసుపోగు దేవమని, మండల వైఎస్‌ఆర్‌సిపి అధ్యక్షులు గాదెల రామారావు, పిఏసిఎస్ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య, నాయకులు యేసుపోగు శ్రీనివాసు, భూక్యా రాజా, కొలికపోగు వెంకటేశ్వర్లు, చింతల ఏడుకొండలు, పండుగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఐఎన్ఎల్, ఎఫ్ఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణ ఒప్పందం అమలు చేయాలి

## కేంద్ర స్టీల్ శాఖ మంత్రిని కోరిన ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :** ఆర్ఐఎన్ఎల్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్) ఎఫ్ఎస్ఎన్ఎల్ (ఫెర్రోస్క్రాప్‌నిగమ్ లిమిటెడ్) ఉద్యోగుల వేతన సవరణ ఒప్పందం అమలు చేయాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి కేంద్ర స్టీల్, పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు లేఖ రాశారు. విజయసాయిరెడ్డి లేఖపై స్పందించిన మంత్రి డిపార్ట మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మార్గదర్శకాలు, కంపెనీ స్థోమత, ఆర్థిక స్థిరత్వం దృష్ట్యా ఆర్ఐఎన్ఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల వేతన సవరణ సాధ్యం కాలేదని వెల్లడించారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఎంపీకి రాసిన ప్రత్యుత్తరంలో వేతన సవరణ ఒప్పందంపై సాధ్యాసాధ్యాలను వివరించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ 2017 నవంబర్ 24న విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం సీపీఎస్ఈ (సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్)ల్లో నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల సవరించిన వేతనాలు ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు, ఆఫీసర్లు, నాన్ యూనియనైజ్డ్ సూపర్ వైజర్ల వేతనాలకు మించకుండా ఉండాలని అన్నారు. ఎఫ్ఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణ అంశం ప్రస్తుతం స్టీల్ మంత్రిత్వ శాఖ పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు. ఎఫ్ఎస్ఎన్ఎల్ సంస్థ వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణ దశలో ఉందని, ఈ ప్రక్రియ ప్రస్తుతం చివరి అంకంలో ఉందని మంత్రి పేర్కొన్నారు.
సీపీఎస్ఈల పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ డిఐపీఏఎం (డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండ పబ్లిక్ అసెట్ మేనేజ్మెంట్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తోందని మంత్రి తెలిపారు.

# సాంఘిక చిత్రాలలోనూ సవ్యసాచి విశ్వనాథ్

# 'కళాతపస్వి'కి నివాళి

**తడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్ కేవలం సంగీత, సాహిత్య, కళాచిత్రాల దర్శకుడు మాత్రమే కాదు. ఆరంభం నుంచి ఆయన ఎన్నో సంచలన సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చిన తెలుగు చిత్రాల దర్శకుడు కూడా. దురదృష్టవశాత్తు వయోభారంతో మృతిచెందిన కె.విశ్వనాథ్‌ను మీడియా వారు కేవలం సంగీత చిత్రాల దర్శకుడుగానే ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. ఆయన మరణానికి ముందు సైతం ఇటువంటి ప్రచారమే జరిగింది. ఈ వెల్లువలో అత్యంత ప్రజాదరణ పొందిన, సమాజానికి ఉపయోగపడిన ఎన్నో సాంఘిక చిత్రాల గురించి సమాచారం మరుగున పడిపోతోంది. విశ్వనాథ్ నిజంగా సకల కళా వల్లభుడు. సిరిసిరిమువ్వ నుంచి సీతామాలక్ష్మి, శంకరాభరణం, శుభలేఖ, సాగరసంగమం, స్వాతిముత్యం, సిరివెన్నెల, స్వయంకృషి, శృతిలయలు, స్వర్ణకమలం, శుభసంకల్పం, సూత్రధారులు, ఆపద్బాంధవుడు.. ఇలాంటి చిత్రాలు నిర్మించడంతో కళాతపస్విగా ఆయన ప్రపంచంలోని తెలుగువారందరికీ దగ్గరయ్యారు. సాంప్రదాయ సంగీతం విలువలు కాపాడిన ఈ చిత్రాలతో తెలుగు చలనచిత్ర రంగంలో ముందు వరుసలో ఉన్న ముఖ్యమైన దర్శకులలో ఒకడిగా పేరు సంపాదించారు. అయితే ఈ చిత్రాలు కాకుండా విశ్వనాథుని సినీ ప్రయాణంలో మరికొన్ని ఆణిముత్యాలు ఉన్నాయి. అందులో అగ్ర కథానాయకులు కూడా నటించారు. అప్పట్లో తెలుగు సినీ కళామతల్లికి అపురూప సేవలు అందించిన ఎంతోమంది నిర్మాతలు విశ్వనాథుని దర్శకత్వంలో ఘనవిజయాలు సాధించిన సాంఘిక చిత్రాలు నిర్మించారు. సిరిసిరిమువ్వకు ముందు తెలుగు చిత్రరంగంలో నాలుగు స్తంభాలుగా విస్తృత ప్రచారం పొందిన అగ్రశ్రేణి నాయకులు ఎన్‌టిఆర్, ఎఎన్ఆర్, శోభన్‌బాబు, కృష్ణలు కూడా విశ్వనాథ్ దర్శకత్వంలో నటించిన వారే. కళాతపస్వి తొలిచిత్రం ఆత్మగౌరవంలో అక్కినేని హీరో. కారణమైతే తెలియదు గాని ఈ చిత్రం తర్వాత రెండు దశాబ్ధాలకు పైగా ఈ కాంబినేషన్‌లో మరే చిత్రమూ రాలేదు. 1989లో సూత్రధారులు విశ్వనాథ్ దర్శకత్వంలో అక్కినేని నటించిన సినిమా. అటు ఆత్మగౌరవం కానీ, ఇటు సూత్రధారులు కానీ మరిచిపోలేని కళాఖండాలే. ఇక ఎన్‌టిఆర్, కె.విశ్వనాథ్ కాంబినేషన్‌లో కలిసొచ్చిన అదృష్టం, నిండు హృదయాలు, చిన్ననాటి స్నేహితులు చిత్రాలు రూపుదిద్దుకున్నాయి. జయాపజయాలు పక్కనపెడితే ఈ మూడు సాంఘిక చిత్రాలు కూడా ఇప్పటికీ చిన్న టివి తెరలపై ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి.

గోల్డెన్ కాంబినేషన్ శోభన్, విశ్వనాథ్‌లది

తెలుగు చలనచిత్ర చరిత్రలో అత్యంత విజయవంతమైన హీరో, డైరెక్టర్ల జంటలు ఎన్నో ఉన్నాయి. అందులో అందాల నటుడు శోభన్‌బాబు, కళాత్మక దర్శకుడు కె.విశ్వనాథ్‌లది కూడా ఒకటే. కేవలం బాక్సాఫీస్ విజయాలే కాకుండా పలు అవార్డులు సాధించిన చిత్రాలు ఇందులో ఉన్నాయి. అంతేకాదు హ్యాట్రిక్ బంగారు నంది అవార్డులు వీరిద్దరి చిత్రాలకు వరుస సంవత్సరాలలో రావడం ఒక చరిత్ర. 1971లో చెల్లెలి కాపురం, 1972లో కాలం మారింది, 1973లో శారద సినిమాలకు అరుదైన రికార్డు. వరుసగా వచ్చిన ఈ మూడు చిత్రాలతో పాటు 1975లో వచ్చిన జీవనజ్యోతి కూడా బంగారునంది కైవసం చేసుకుంది. విభిన్న తరహా చిత్రాలు చేసిన దర్శకుడు. కుటుంబ కథా చిత్రాలలో మెరిసిన హీరోలు కలిసి నాలుగు బంగారు నంది అవార్డులు అందుకున్న ఘనత సాధించారు. పైన చెప్పిన ఈ నాలుగు చిత్రాలు నందులే కాదు... నిర్మాతలకు ఆనందాన్ని, ధనాన్ని తీసుకొచ్చాయి. జీవనజ్యోతి ఆల్‌టైమ్ బ్లాక్‌బస్టర్ హిట్ కాగా, శారద సూపర్ డూపర్‌హిట్ అయ్యింది. కాలం మారింది సూపర్‌హిట్‌ను సొంతం చేసుకుంటే, చెల్లెలి కాపురం హిట్ చిత్రంగా నిలిచింది. ఇంత గొప్ప కాంబినేషన్ మరెంతో గొప్ప సినిమాలను అందించినా మీడియా అంతంతమాత్రమే పట్టించుకోవడం అత్యంత విచారకరమైన విషయంగా ఒక తరం ప్రేక్షకులు అంటూనే ఉన్నారు.

శోభన్‌బాబుతో ఈ నాలుగు చిత్రాలు కాకుండా ఆయన కథానాయకునిగా నటించిన ప్రేమబంధం, జీవిత నౌక, కాలాంతకులు కూడా ఉన్నాయి. వసూళ్ల పరంగా యావరేజ్ స్థాయిలో ఈ మూడు నిలిచాయి. ఇవి కాకుండా ఎన్‌టిఆర్‌తో పాటు మరో హీరోగా శోభన్ నటించిన చిన్ననాటి స్నేహితులు, నిండు హృదయాలు, శోభన్ గెస్ట్‌రోల్ పోషించిన ప్రైవేటు మాస్టారు కూడా ఈ కాంబినేషన్‌లో కలుపుకుంటే మొత్తం 10 చిత్రాలు విశ్వనాథ్, శోభన్‌ల కాంబినేషన్‌లో వచ్చాయి. అంటే విశ్వనాథ్ దర్శకత్వంలో అత్యధిక చిత్రాలలో



నటించిన ఘనత శోభన్‌బాబు సొంతం చేసుకున్నారు. మరెందరో హీరోలు కృష్ణ, విశ్వనాథ్‌ల కాంబినేషన్ లోనూ కొన్ని చిత్రాలు వచ్చాయి. ఒక యాక్షన్ చిత్రాల హీరో, ఒక కళాత్మక దర్శకుడితో సినిమాలు తీశారని ఎవరూ నమ్మకపోవచ్చు. అది కూడా సుమారు 400 సినిమాలలో నటించిన హీరో ఒకే ఒక్క చిత్రంలో విలన్‌గా నటించడం అది విశ్వనాథ్ డైరెక్షన్‌లో వచ్చిన ప్రైవేట్ మాస్టారు కావడం ఇక్కడ కొసమెరుపు. ఈ చిత్రంతో పాటు ఉండమ్మా బొట్టు పెడతా, నేరము శిక్ష వంటి హిట్ చిత్రాలు ఈ కాంబినేషన్‌లో ఉన్నాయి. కృష్ణంరాజుతోనూ విశ్వనాథ్ అల్లుడు పట్టిన భరతం సినిమా నిర్మించారు. వాస్తవానికి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన శంకరాభరణంలో శంకరశాస్త్రి పాత్రకు మొదట అనుకున్న పేరు కృష్ణంరాజు. అనంతరం జెవి సోమరాజులును ఆ పాత్ర వరించి ఆయనకు తిరుగులేని పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టింది. చంద్రమోహన్, మురళీమోహన్ తదితర ద్వితీయ శ్రేణి హీరోలు కూడా విశ్వనాథ్ దర్శకత్వంలో నటించి ఉన్నారు. అయితే చంద్రమోహన్ నటించిన పలు చిత్రాలు సంగీత ప్రధానమైనవే. 1980వ దశకం నుంచి స్టార్లు.. మెగాస్టార్లు కూడా విశ్వనాథ్ దర్శకత్వంలో కళాత్మక సినిమాల్లో నటించి పేరు సంపాదించారు. వారిలో ఎప్పటికీ విశ్వనాథ్‌పై అపార గౌరవ మర్యాదలు చూపించే మెగాస్టార్ చిరంజీవి కూడా ఒకరు. శుభలేఖ, స్వయంకృషి, ఆపద్బాంధవుడు సినిమాలు చిరంజీవికి పేరుతో పాటు నందులను కూడా ఇంటికి తీసుకొచ్చాయి. ఇక నందమూరి బాలకృష్ణ విశ్వనాథ్ దర్శకత్వంలో ఒక చిత్రంలో నటించారు. 1984లో బాలకృష్ణ హీరోగా మారిన సమయాన జననీ జన్మభూమి అనే చిత్రం వీరి కాంబినేషన్‌లో వచ్చింది. ఆ సినిమా గ్రామాల అభివృద్ధికి పాటుబడే యువకుని ఇతివృత్తం. దాదాపు ఇదే కథతో 2015లో అంటే మూడు దశాబ్ధాల తర్వాత మహేష్‌బాబు హీరోగా శ్రీమంతుడు చిత్రం రూపుదిద్దుకుంది. వెంకటేష్, విశ్వనాథ్ కాంబినేషన్‌లో వచ్చిన స్వర్ణకమలం కళాత్మకం. చిన్నబ్బాయి కూడా వీరి కాంబినేషన్‌లో వచ్చినదే. ఒక్క నాగార్జునతో తప్ప మిగిలిన అగ్రహీరోలందరితోనూ విశ్వనాథ్ సాంఘిక చిత్రాలు నిర్మించారు. తమిళ, తెలుగు.. ఆ మాటకొస్తే విశ్వనటుడు కమలహాసన్ విశ్వనాథ్ చిత్రాలతోనే మరింత గుర్తింపు పొందారు. సాగరసంగమం, స్వాతిముత్యం, శుభసంకల్పం ఒక ఉదాహరణ మాత్రమే. మళయాళ అగ్రనటుడు మమ్ముట్టి తెలుగులో స్వాతికిరణం చేశారు. పరభాషా నటుడు సర్వదమన్ బెనర్జీ సిరివెన్నెల చేశారు. రంగస్థల నటుడు జెవి సోమయాజులు శంకరాభరణంతో అజరామర కీర్తిని ఆర్జించారు. పోలీసుపాత్రలకే పరిమితమైన రాజశేఖర్ శృతిలయలు వంటి సామాజిక స్పృహతో కూడిన పాత్రలో నటించారు. వీటితో పాటు మరికొన్ని సామాజిక విప్లవ కథలతో విశ్వనాథ్ తెలుగు చలన చిత్రసీమను అలరించారు.

# అబద్ధాల జగన్‌ను సాగనంపుదాం

## సిఎం బినామీలే మద్యం వ్యాపారులు

## రాయలసీమ ద్రోహి సిఎం వైఎస్ జగన్

### బహిరంగ సభలో జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**బంగారుపాళ్యం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** రాయలసీమలో పుట్టిన ద్రోహి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్ర 8వ రోజు చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని మొగిలి గ్రామం నుండి నారా లోకేష్ ప్రారంభించారు. సాయంత్రం బంగారుపాళ్యం నాలుగు రోడ్ల కూడళ్ళ వద్ద ప్రజలను ఉద్దేశించి నారా లోకేష్ మాట్లాడారు. రాయలసీమలో రాయలసీమ ద్రోహిగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్నారని ఆరోపించారు. సీమ జిల్లాలకు అవసరమైన సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో సిఎం వైఎస్ జగన్ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అలాగే వెనుకబడ్డ రాయలసీమ జిల్లాల యువతకు ఉపాధి కల్పనలోను సిఎం వైఎస్ జగన్ వెనుకంజలో వున్నారని, చిత్తూరు జిల్లాలో ఉపాధి కల్పిస్తున్న అమర్‌రాజా ఫ్యాక్టరీ ఇతర రాష్ట్రాలకు వెళ్ళడానికి సిఎం వైఎస్ జగనే కారణమన్నారు. మద్యపాన నిషేధిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన సిఎం వైఎస్ జగన్ మద్యం ధరలను మరింతగా పెంచారని ఆయన పేర్కొన్నారు. మద్యం తయారీ, అమ్మకాలు సిఎం వైఎస్ జగన్ బినామీలే వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల హామీల్లో పెన్షన్ 3 వేల రూపాయలకు పెంచుతామని చెప్పిన సిఎం వైఎస్ జగన్ ఆపై పెంచుతూ వెళ్తానని అపద్దం ఆడారన్నారు. మన రాష్ట్రం గంజాయి వ్యాపారం, కల్తీ మద్యం, మహిళలపై దాడులు, అప్పులు చేయడంతో అగ్రస్థానంలో వుందని ఇందుకు సిఎం వైఎస్ జగన్ పాలనే నిదర్శనమన్నారు. 45 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేస్తామని చెప్పిన సిఎం వైఎస్ జగన్ అధికారం చేపట్టాక అమలు చేయంలేదన్నారు. పులివెందులలో తన బాబాయ్ వివేకానందరెడ్డిని హత్య చేసింది ఎవరో సిఎం వైఎస్ జగన్‌కు తెలుసునని, వారిని కాపాడటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. తల్లి, చెల్లిలను రాష్ట్రం నుండి గెంటివేశారని, ప్రజలను నిత్యం వేధిస్తున్నట్లు నారా లోకేష్ పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్, ప్రత్యేక హోదా, మద్యపాన నిషేధం, కడప ఉక్కు కర్మాగారం ప్రారంభిస్తామని సిఎం వైఎస్ జగన్ అపద్దాలు చెప్పారన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్లుగా ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల వద్ద డబ్బులు గుంజుకొన్నారని ఆరోపించారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండగా శ్రీకాంత్‌రెడ్డి ఇసుక దందా, ఆనందరెడ్డి కల్తీ మద్యం



వ్యాపారాలు సాగిస్తూ కోట్ల రూపాయలు దండుకొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యంగ పాలన సాగడం లేదని వైఎస్ రాజారెడ్డి రాజ్యంగ పాలన సాగుతుందని ఆరోపించారు. పోలీసులు తమకు విరోధులు కారని వారి యొక్క టిఎ, డిఎల కోసం నేను సైతం యువగళం పాదయాత్ర చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాధరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తినాని, మండల టిడిపి అధ్యక్షుడు జయప్రకాష్ పలువురు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్డికి గడ్డు పరిస్థితులు.. పశువులు కనుమరుగు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** గడ్డికి గడ్డు పరిస్థితులు ఏర్పడటంతో కాడెడ్లతో కళకళలాడిన రైతుల వాకిళ్లు ప్రస్తుతం పశువులు లేక బోసిపోతున్నాయి. ప్రతీ ఊరిలో 90 శాతం మంది రైతు కుటుంబాల్లోకాడెద్దులు ఉండగా, ప్రస్తుతం 10 శాతం కుటుంబాల్లోనైనా పశువులు కనిపించడం లేదు.పశు గ్రాసం దొరక్క పోగా, వాటి ధరలు భారీగా పెరగడంతో నిర్వహణ భారం పెరిగి తెలంగాణలో పలువురు పశువులను సంతల్లో అమ్ముకుంటున్నారు. కొందరు అయితే కబేళాలకు సైతం తరలిస్తున్నారు. ఖమ్మం, కొత్తగూడెం, నల్లగొండ, చేవెళ్ల, కొత్తగూడెం, వరంగల్, భూర్గంపాడు తదితర ప్రాంతాల్లో పశు గ్రాసం దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎద్దుల పోషణ భారంతో రైతులు వాటిని పోషించ లేక సంతలు, కబేళాలకు తరలిస్తున్నారు. దీంతో గ్రామాల్లో పశు సంపద బాగా తగ్గింది. పాడి పశువులు, దున్నుకానికి పనికొచ్చే ఎడ్లు, దున్నల పోషణ పడిపోయింది. సాగు విస్తీర్ణం పెరగడం, బంజరు భూముల్లో మొక్కల పెంపకం, రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగడం, వర్షాలతో వరి పంట దెబ్బతినడం, వరి కోతలో యంత్రాల వినియోగం తదితర కారణాలతో పశు గ్రాసానికి సమస్యలు తలెత్తుతున్నాయి. పశువుల మేత తీవ్ర సమస్యగా మారడంతో పచ్చిక దొరగక, దూర ప్రాంతాలకు వెళ్లి వేలాది రూపాయలు పెట్టి గ్రాసాన్ని తెచ్చుకునే ఆర్థిక పరిస్థితి లేని పలువురు దిక్కుతోచని స్థితిలో తెగనమ్ముకుంటున్నారు.
గడ్డికి గడ్డు పరిస్థితులు ఏర్పడడంతో, పచ్చి గడ్డి, ఎండు గడ్డిదొరక అష్టకష్టాలు పడుతున్నారు. పశు గ్రాసం లేక పాడిరైతులుసైతం విలవిల్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు అయినకాడికి పశువులను తెగనమ్ముకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. పెబ్బేరు, నర్సాపూర్, ఎల్లారెడ్డి, బాన్సువాడ తదితర సంతలకు పశువులను అమ్మకానికి తరలిస్తున్నారు. గ్రాసం సమస్య రోజు రోజుకూ పెరగడంతో వాటి యజమానులు కబేళాలకు తరలిస్తున్నారు. మరో పక్క మేత తక్కువ కావడంతో పాల దిగుబడి కూడా తగ్గుతోంది. పాడి పశువులే పలువురు చిన్న, సన్నకారు రైతులకు జీవనాధారంగా ఉన్నాయి. పాడి పశువులను పోషిస్తే అవి తమ కుటుంబాలకు ఆధారం అవుతున్నాయని భావిస్తున్నారు. దీంతో పశువులకు మేత తగినంత లేకపోవడంతో పాడిరైతులు ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. దీనికి తోడు దాణా ఖర్చులు పెరిగిపోయాయయిన చెబుతున్నారు. ఇదే అదనుగా భావించి పచ్చి గడ్డి, ఎండు గడ్డి వ్యాపారులు వివిధ క్రమాల్లో వాటి ధరలను అమాంతం పెంచివేస్తున్నారు. సాధారణంగా ఒక్కో ఆవుకు పశ్చిమ మేత, ఎండు మేతతోపాటు, అర కిలో తవుడు, కిలో ఫీడ్‌ను కూడా వేస్తారు. పచ్చిగడ్డి, ఎండుగడ్డి దొరకక పోవడంతోపాటు, దాణా ఖర్చు అందుబాటులోలేకుండా పోతున్నాయి. 50 కిలోల తవుడు ధర దాదాపు 1,300 రూపాయలు, బస్తా పిండి ధర 1,000 రూపాయలు, 50 కిలోల జొన్నల ధర 1,300 రూపాయలు ఉండడంతో రైతులకు పశు పోషణపై ఆసక్తి సన్నగిల్లుతోంది. ఒక ట్రాక్టరు ఎండగడ్డి సుమారు 10 వేల రూపాయల వరకూ పలుకుతుండగా, గత్యంతరం లేక అప్పులు చేసి మరీ పాడిరైతులు వరి గడ్డిని కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే వేసవి కాలంలో పశు గ్రాసం సమస్య మరింత తీవ్రతరం అవుతుందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

> భారంగా పశువుల పెంపకం
>
> భారీగా పెరిగిన మేత ధరలు
>
> సంతలు, కబేళాలకు జీవాలు

# అదానీ ప్రభావం ఎస్‌బిఐ, ఎల్‌ఐసిపై స్వల్పమే

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** దేశాన్ని కుదిపేస్తున్న ఆదానీ గ్రూప్ వ్యవహారంపై ఎట్టకేలకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందించింది. ఆదానీనప్రభావం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ), జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)పై స్వల్పమేనని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సెక్రటరీ టీవీ సోమనాథన్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రైవేటు కంపెనీల వ్యక్తిగత సంపద పతనంపై స్పందించలేమన్నారు. ఆయా కంపెనీల బలాలు, బలహీనతల ఆధారంగా సంపద పెరుగుతుంది, తరుగుతుందని చెప్పారు. అయితే ఎస్‌బిఐ, ఎల్ఐసీ విషయంలో మాత్రమే స్పందిస్తానని, ఈ రెండు సంస్థల్లోని ఇన్వెస్టర్లు (పెట్టుబడి పెట్టిన వారు) పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. రిస్క్ పరిమితికి లోబడే ఎస్‌బిఐ, ఎల్ఐసీ సంస్థలు ఆదానీ కంపెనీల్లో పెట్టుబడిపెట్టాయని వెల్లడించారు. ఇది చాలా స్వల్పమని, ఒక కంపెనీ తలరాత ఇతర కంపెనీలపై పెద్దగా ప్రభావం చూపదని వివరించారు. జాతీయ బ్యాంకులు లేదా కంపెనీలకు చెందిన డిపాజిట్లు లేదా పాలసీహోల్డర్లు ఆందోళన చెందడానిక ఎలాంటి కారణం లేదని ఖచ్చితంగా చెప్పగలనని తెలిపారు. కాగా హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణల నేపథ్యంలో ఆదానీ గ్రూప్ స్టాకుల పతనపరంపర శుక్రవారం కూడా కొనసాగింది. ఆదానీ ఎంటర్‌ప్రైజెస్‌తో సహా పలు కంపెనీ షేర్లు ఒడుదుడుకులకు లోనై నష్టాల బాటలో పయనించాయి. ఈ ప్రభావంతో రోజుల వ్యవధిలోనే ఆదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ వ్యాల్యుయేషన్ సగానికి పైగా పతనమైంది. దాదాపు 120 బిలియన్ డాలర్ల దిగజారింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు 9.8 లక్షల కోట్ల రూపాయలకు సమానం. ఈ పరిణామంతో ప్రభుత్వ రంగ సంస్థ ఎస్‌బిఐ, బీమా సంస్థ ఎల్ఐసీ ఖాతాదారులు, పెట్టుబడిదారులైన పాలసీ దారులను ఆందోళనకు గురి చేస్తోంది. మరోపక్క ఆదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఎస్ఐసీ 4 బిలియన్ డాలర్లు (32,863.82 కోట్ల రూపాయలు), ఎస్‌బిఐలో 2.6 బిలియన్ డాలర్లు (21,364.60 కోట్ల రూపాయలు) చొప్పున పెట్టుబడి పెట్టాయి.



# ప్రశస్తమైన తెలుగు సినిమాల సృష్టికర్త

**'కళాతపస్వి'** కె.విశ్వనాథ్... తెలుగు చిత్ర సీమలో ప్రశస్తమైన సినిమాల సృష్టికర్త... తెలుగు సినిమాకు ఒక గౌరవాన్ని ఆపాదించిపెట్టిన మహ నీయుడు. ఆయన తీసిన సినిమాలు తరాలు మారినా ఇప్పటికీ ప్రతిబింభిస్తూనే ఉంటాయి. తొలుత సౌండ్ఇంజనీర్‌గా చిత్రసీమలోకి అడుగుపెట్టిన విశ్వనాద్, ఆదర్తి సుబ్బారావు వద్ద కొన్నాళ్లు సహాయ దర్శకుడిగా పనిచేశారు. అక్కినేని నాగేశ్వరరావునటించిన'ఆత్మగౌరవం' సినిమాలో విశ్వనాథ్ నటుడిగా మారారు.. ఈచిత్రానికి రాష్ట్రప్రభుత్వం నుంచి నంది బహుమతి లభించింది.. ఆయన సినీ జీవితంలో పేరెన్నికగన్న చిత్రం 'శంకరా భరణం', ఇది జాతీయ పురస్కారం అందుకుంది. భారతీయ కళల నేపథ్యంలోఆయన తీసిన చిత్రాలు పరిశీలిస్తే.. శంకరాభరణం, సాగర సంగమం, శృతిలయలు, సిరివెన్నెల, స్వర్ణకమలం,స్వాతి కిరణం ప్రధానంగా నిలిచాయి.. సాంఘిక సమస్యలను ప్రస్తావిస్తూ కె.విశ్వనాథ్ తీసిన సప్తపది, స్వాతిముత్యం, స్వయం కృషి, శుభోదయం, శుభలేఖ, అపద్భాందవుడు, శుభసంకల్పం మొదలైనవి.. దర్శకుడిగా పనిచేశాక ఆయన సినిమాల్లో నటించటం మొదలుపెట్టారు.. శుభసంకల్పం, నరసింహనాయుడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, ఠాగూర్, ఆంధ్రుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్, కలిసుందాం రా.. వంటి సినిమాల్లో ఆయన కీలకపాత్రల్లో తెలుగు వారిని మెప్పించారు.. సినిమా రంగంలో ఆయన సేవలకు గానూ 2016లో దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని అందుకున్నారు. 1992లో ప్రతిష్టాత్మక రఘుపతి వెంకయ్య పురస్కారం లభించింది.. అదే ఏడాది భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' తోసత్కారం అందుకున్నారు..






















**వ్యక్తిగతం :** కె.విశ్వనాథ్ పూర్తిపేరు కాశీనాధుని విశ్వనాథ్. 1930 ఫిబ్రవరి 19న జన్మించారు. ఆయన స్వస్థలం గురించి చెప్పాలంటే గుంటూరుజిల్లా అప్పటి తెనాలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని రేపల్లెకు సమీపంలోని పెదపువివర్రు గ్రామం... బాల్యం, ప్రాథమిక విద్యాభ్యాసం పెదపులివర్రు లోనే జరిగింది.. ఆ ఊళ్లో ఎక్కువ రోజులు ఆయన నివాసం ఉండలేదు.. అక్కడి నుంచిఆయన



నివాసం విజయవాడకు మారి ఉన్నత పాఠశాల విద్యను అక్కడేపూర్తిచేశారు. అనంతరం కాలేజీ విద్యను గుంటూరు హిందూకళాశాల, ఏసీ కళాశాలల్లో బిఎస్సీ డిగ్రీ చేశారు.

**సినీ ప్రస్థానం:** కె.విశ్వనాథ్ డిగ్రీ పూర్తిచేయగానే సినిమాలపై ఆసక్తితో అప్పటి మద్రాసులోని ఒక స్టూడియోలోసౌండ్ ఇంజనీర్‌గా సినీ రంగ జీవితాన్ని ఆరంభించారు. అన్నపూర్ణ సంస్థ నిర్మించి 'తోడికోడళ్లు' అనే సినిమాకు పనిచేసే రోజుల్లో దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుతో పరిచయం ఏర్పడింది.. ఆయన వద్ద సహాయకుడిగా విశ్వనాథ్ పనిచేశారు. ఆయనతో కలిసి అన్నపూర్ణ వారి 'ఇద్దరు మిత్రలు', చదువకున్న అమ్మాయిలు', డాక్టర్ చక్రవర్తి సినిమాలు సహాయ దర్శకుడిగా పనిచేశారు. దీంతో విశ్వనాథ్ ప్రతిభను గుర్తించిన అక్కినేని నాగేశ్వరరావు తర్వాతి సినిమాకు దర్శకుడిగా అవకాశం ఇస్తానని వాగ్ధానం కూడ చేశారట.. ఆవిధంగా డాక్టర్ చక్రవర్తి తర్వాత అక్కినేని హీరోగా నిర్మించిన ఆత్మగౌరవం సినిమా తో కె.విశ్వనాద్ దర్శకుడిగా పరిచయం అయ్యారు..

> **తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎల్వీప్రసాద్, బిఎన్ రెడ్డి, అక్కినేని నాగేశ్వరరావు, దగ్గుబాటి రామానాయుడు, బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి తర్వాత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును పొందిన దర్శకుడు విశ్వనాథ్**



> **విశ్వనాథ్ సినిమాల్లో సంగీతానికి చాలా ప్రాముఖ్యత ఉంటుందనే సంగతి తెలిసిందే.. ఆయన తన సినిమాలకు ఎక్కువా కెవి మహదేవన్ లేదా ఇళయరాజా లను సంగీత దర్శకులుగా ఎంపిక చేసుకునేవారు.. కొన్ని సినిమాల్లో అయితే పండిత హరిప్రసాద్ చౌరాసియా, కేలూచరణ్ మహపాత్ర,పరోన్ లోవెన్ వంటి ప్రముఖ కళాకారులతోకూడ కలిసి పనిచేశారు.**

ఆరోజుల్లో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో నిర్మాతగా ఉనన గొల్లపూడి మారుతీరావు, రచయిత్రి యద్ధనపూడి సులోచనా రాణి ఈసినిమాకు కథను సమకూర్చారు. భమిడిపాటి రాధాకృష్ణ, గొల్లపూడి కలిసి మాటలురాశారు.. దుక్కిపాటి మధుసూదనరావు స్క్రీన్‌ప్లే అందిం చటం జరిగింది.. ఈచిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డు లభించింది.. కాగా 'సిరిసిరిమువ్వ' సినిమాతో విశ్వనాథ్ ప్రతిభ వెలుగులోకి వచ్చింది. కె.విశ్వనాథ్ దాదాపు 60సినిమాలకు దర్శకత్వం వహించారు.. ప్రముఖ నటుడు జేవీ సోమయాజులుతో చేసిన శంకరా భరణం విజయం సాధించి ఈ సినిమాతో మంచి దర్శకుడిగా పేరు సాధించారు..













**నటుడిగా పలు కీలక పాత్రలు:** దర్శకుడిగానే కాకుండా నటుడిగా కూడ ఆయనపలుచిత్రాల్లో నటించారు. లాహిరి లాహిరి లాహిరి లో.. సినిమాలో హీరో హరికృష్ణకు తండ్రిగా నటించారు.. మిస్టర్ ఫర్ఫెక్ట్ లో హీరోయిన్ కాజల్‌కు తాతగా కన్పించారు.. అంతేకాదు మెగాస్టార్ పవర్ ఫుల్ మూవీ ఠాగూర్‌లో విశ్వనాథ్ సిఎం పాత్రలో హైలెట్‌గా మెప్పించారు. బాలకృష్ణ నటించిన లక్ష్మీనరసింహలో బాలయ్య తండ్రి పాత్రలో కన్పించారు. ఆ తర్వాత ప్రముఖ నటుడు వెంకటేష్ నటించిన ఆడవారిమాటలకు అర్థాలే వేరులే సినిమాలో త్రిషకు తాతగా మెప్పించారు.

**'శంకరాభరణం' కలికితురాయి..**



కె.విశ్వనాథ్ సినీరంగ జీవితంలో 'శంకరాభరణం' చిత్రం కలికితురాయిగా పేర్కొనవచ్చు. జాతీయ పురస్కారంకూడ అందుకుంది.. ఈసినిమా తెలుగు సినిమాచరిత్రలో కూడ ఒక మైలురాయే.. పాశ్చా త్య సంగీతపు హోరులో కొట్టుకు పోతున్న జాతీయ సంప్రదాయ సంగీతానికి పూర్వవైభ వం పునస్థాపి ం చాలనే ఉద్దేశ్యాన్ని ఈ సినిమాలోఆయన ఆవిష్కరించటం ఆయనకే సాధ్య మైంది.. జాతీయ సంప్రదాయ కళాలకు పట్టం కడుతూ, ఆయన మరిన్ని సినిమాలు చేశారు. 'సాగర సంగమం', శృతిలయలు, సిరివెన్నెల, స్వర్ణకమలం, స్వాతికిరణం ఎప్పటికీ మరపు రాని చిత్రాలుగా మిగిలిపోయాయి..

**ఆయన చేసిన చిత్రాలకు వరించిన పురస్కారాలు**

1980-జాతీయ ఉత్తమ కుటుంబ కథాచిత్రం-శంకరాభరణం, 1982 -నర్గీస్‌దత్ జాతీయ సమైక్యతా ఉత్తమ చిత్రం-సప్తపది , 1984-జాతీయ ఉత్తమ చలనచిత్రం -తెలుగు-సాగర సంగమం, 1986- జాతీయ ఉత్తమ చలన చిత్రం -తెలుగు-స్వాతి ముత్యం, 1988-జాతీయ ఉత్తమ చలన చిత్రం -తెలుగు- శృతిలయలు, 2004 -జాతీయ ఉత్తమ చలన చిత్రం-తెలుగు-స్వరాభిషేకం. 1982-రఘుపతి వెంకయ్య పురస్కారం, 1992-భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' పురస్కారం, 2016- దాదాసాహెబ్ ఫాల్కే పురసాకరం, 1992- 'పద్మశ్రీ' పురస్కారం, 2016 -దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు, 2017- జీవిత సాఫల్య పురస్కారం-రోటరీ క్లబ్, 2018- జీవితసాఫల్య పురస్కారం -వీబీ ఎంటర్‌టైన్‌మెంట్స్, 2022-జీవిత సాఫల్య పురస్కారం- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం.

- కె.సురేష్‌బాబు























## 'బుట్టబొమ్మ' సినిమాలో కథే హీరో: సిద్ధు జొన్నలగడ్డ

డిజే టిల్లు, భీమ్లానాయక్ వంటి చిత్రాలతో ఘన విజయాలను అందుకున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ ఏడాదిని కూడా అతే ఘనంగా ప్రారంభిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో నిర్మించిన రొమాంటిక్ థ్రిల్లర్ బుట్టబొమ్మ.. గ్రామీణ నేపథ్యంలోరూపొందిన ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు..అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్‌దాస్‌ప్రధానపాత్రలు పోషించారు.. శౌరి చంద్రశేఖర్ రమేష్



దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈనెల 4న ఈచిత్రం ప్రేక్షకులముందుకురాబోతోంది. ఈసందర్భంగా తాజాగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను యూనిట్ నిర్వహించింది.. ప్రముఖ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దర్శకుడు మారుతి, సంపత్ నంది, శైలేష్ కొలను, అనుదీప్, లక్ష్మణ్ హాజరయ్యారు.. సిద్ద జొన్నలగడ్డ మాట్లాడుతూ, సితార అనేది నాకు హోం బ్యానర్‌లాంటిదని అన్నారు. వాళ్ల సినిమా అంటే నా సినిమా లాంటిదే అన్నారు. బుట్టబొమ్మ గురించి చెప్పాలంటే కథే ఈసినిమా హీరో అన్నారు. ఈసినిమా ఎంత సాఫ్ట్‌గా ఉంటుందో అంతే వైల్డ్‌గా ఉంటుందన్నారు. అసలు ఈసినిమాను నేను చేయాలని, కానీ కొన్ని కారణాల వల్ల చేయలేకపోయానని అన్నారు. అందరినీ ఆశ్చర్యపరుస్తుందన్నారు. అంత అద్భుతంగా ఉంటుందన్నారు.. యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, ఈసినిమాకు టైటిల్ కరెక్ట్‌గా సరిపోతుందన్నారు. ఇంతమచి టీంతో తెలుగులో రూపొందించటం సంతోషంగా ఉందన్నారు. ట్రైలర్‌చాలా బాగుందన్నారు. టీం అంతా కష్టపడి పనిచేశారన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు సంపత్‌నంది, చిత్ర దర్శకుడు రమేష్, అనిఖా సురేంద్రన్, సూర్య, దర్శకుడు శైలేష్ కొలను, దర్శకుడు అనుదీప్ తదితరులు మాట్లాడారు.

## ఓనం కానుకగా 'కింగ్ ఆఫ్ కొత్త'

పాన్‌ఇండియా స్టార్ దుల్కర్ సల్మాన్ సినీపరిశ్రమలో విజయవంతంగా 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన పాన్‌ఇండియా మూవీ 'కింగ్ ఆఫ్ కొత్త' 2023 ఓనం రోజున ప్రేక్షకుల ముందకు రాబోతోంది.. ఈ భారీ బడ్జెట్ చిత్రం సెకండ్ లుక్ పోస్టర్ ఇప్పటికే అభిమానుల్లో సందడి చేస్తోంది.. ఆయనతొలి చిత్రం సెకండ్ షోలోఅందరూ ఇష్టపడే గెటప్ లాగానే, అభిలాష్ జోషి దర్శకత్వం వహించిన ఈచిత్రంలో దుల్కర్ రగ్డ్ లుక్ ఈపోస్టర్ లో అలరిస్తోంది.. జీ స్టూడియోస్, వేఫేరర్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్న కింగ్ ఆఫ్ కొత్త చిత్రం షూటింగ్ తమిళనాడులోని కరైకుడిలోజరుగుతోంది.. అభిలాష్, ఎన్ చంద్రన్ రాసిన ఈచిత్రం పాన్‌ఇంఇయా స్టార్ నెక్స్ బ్లాక్ బస్టర్ అవుతుందని భావిస్తున్నారు.



## 'సూర్యాపేట్ జంక్షన్'



'కొత్తగా మా ప్రయాణం' ఫేం ఈశ్వర్ హీరోగా, నైనా సర్వర్ హీరోయిన్‌గా కథనం ఫేం నాదెండ్ల రాజేష్ దర్శకత్వం లో యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై అనిల్‌కుమార్ కాట్ర గడ్డ, ఎన్ఎస్ రావు, విష్ణు వర్ధన్‌లు కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఈచిత్రం టీజర్‌ను హీరో ఈశ్వర్ విడుదల చేశా రు.అనంతరం ఆయన మాట్లా డారు. టీజర్‌ను చూసిన వారందరూ చాలా బాగుందని ప్రశంసిస్తున్నారని, మా కష్టానికి ఊపిరి పోసినట్టు అన్పించిం దన్నారు. నా కథను నమ్మి రాజేష్‌గారు నాతో రెండున్నరేళ్లు జర్నీచేశారని, ఈ అవుట్‌పుట్ రావటానికి కారణం మా డైరెక్టర్ గారే అన్నారు. యదార్ధ సంఘటన కథతో సినిమాటిక్‌గా మలచుకుని సినిమా పూర్తిచేశామన్నారు. హీరోయిన్ నైన సర్వార్, దర్శకుడు రాజేష్ ప్రొడ్యూసర్ నల్లపల్లి శ్రీనివాస్, నటుడు బాషా తదితరులు మాట్లాడారు.

# గవాస్కర్‌ట్రోఫీ తొలి టి20కి భారత్ జట్టు ఇదే!



**న్యూఢిల్లీ:** భారత్‌లో ఈనెల 9వ తేదీనుంచి జగరనున్న గవాస్కర్ ట్రోఫీకిగాను భారత్‌జట్టును బిసిసిఐ సిద్ధంచేసింది. కెప్టెన్‌గా రోమిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్‌ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, కెఎస్‌భరత్ వికెట్‌కీపర్‌గా ఉంటారు. ఆతడితోపాటు ఇషాన్‌కిషన్, రవిచంద్రనన అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్/కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌లు కూడా ఉంటారని చెపుతున్నారు. టీమింబడియాలో ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. స్పిన్‌కు అనుకూలమైన వికెట్‌నే తొలి టెస్ట్‌కు సిద్ధంచేయనున్నారు. రవిచంద్రన్ అశ్విన్ జడేజాలు స్పిన్ ఆల్‌రౌండర్లుగా ఉంటారు. మూడో స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ అక్షర్‌పటేల్‌లమధ్యనే పోటీ ఉంది. బ్యాటింగ్ డెప్త్‌కావాలనుకుంటే అక్షర్‌ను జట్టులోకి తీస్తారు. లేదంటే కుల్దీప్‌కు ఛాన్స్ వస్తుంది. పేసర్లుగా మహ్మద్‌సిరాజ్, మహ్మద్‌షమీలు ఉంటారు. ఎవరైనా గాయపడితే తప్ప జట్టులో మార్పులుండవని అంచనా. ఇక ఓపెనర్‌గాశుభ్‌మన్‌గిల్, రాహుల్‌లలోరోహిత్‌శర్మకు ఎవరు ఉంటారన్నది ఉత్కంఠగా ఉంది. గిల్ ఓపెనర్‌గా రావచ్చు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో వరుస సెంచరీలతోజోరుమీదున్న ఆతడికే ఓపెనర్ అవకాశం ఉంటుంది. వైస్‌కెప్టెన్ కెఎల్‌రాహుల్ మిడిలార్డర్‌లో ఉంటాడు. రాహుల్ ఓపెనర్‌గా వస్తే గిల్‌ను మిడిలార్డర్‌లో ఆడిస్తారు. ఛతేశ్వర్‌పుజారా మూడోస్థానంలో వస్తే కోహ్లీ నాలుగోస్థానంలో బరిలోకి వస్తాడు. ఐదోస్థానంలో రాహుల్ ఉంటాడు. సూర్యకుమార్‌యాదవ్‌కు తుదిజట్టులో చాన్స్ కష్టమేనని చెప్పాలి. ఆతడు టెస్ట్ అరంగేట్రంకోసం మరికొన్నిరోజులు వేచిఉండాల్సిందే. ఇక వికెట్‌కీపర్‌గా తెలుగుతేజం కెఎస్‌భరత్‌కు తుదిజట్టులో ఆడే ఛాన్స్‌వస్తుంది. రిషబ్‌పంత్‌లాగా అటాకింగ్ బ్యాటింగ్ ఆప్షన్ ఉండాలంటే కెఎస్‌భరత్‌కు రిక్తహస్తమే ఉంటుంది. లేదంటే కీపర్‌గా భరత్ ఖరారు అవుతాడు.





# అన్నిఫార్మాట్లకు జోగిందర్ గుడ్‌బై!

**న్యూఢిల్లీ:** టీమిండియా తొలి టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో చివరి ఓవర్‌బౌలింగ్‌చేసి కప్ గెలవడంలో కీలకపాత్రపోషించిన జోగిందర్‌శర్మ రిటైర్ అయ్యాడు. 2007నుంచి టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో నరాలు తెగే ఉత్కంఠమధ్య చివరిఓవర్‌బౌలింగ్‌చేసిన జోగిందర్ మిస్బా ఉల్‌హక్ వికెట్‌తీసి జట్టుకు విజయం అందించాడు. అన్ని ఫార్మాట్లనుంచి రిటైర్ అవుతున్నట్లు శర్మ ప్రకటించాడు. 2002నుంచి 2017వరకూ నాప్రయాణం అద్భుతంగా సాగిందని భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపాడు. తన కలను నిజంచేసుకోడానికి సహకరించిన సహచర ఆటగాళ్లు కోచ్‌లు మెంటార్లు, సపోర్ట్‌స్టాఫ్‌కు జోగిందర్‌ధన్యవాదాలుతెలిపాడు. మీతో కలిసి ఆడటం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపాడు. క్రికెట్‌ప్రపంచంలో కొత్త అవకాశాలు వెదుకుతున్నానని, ఆరకంగా నాకెంతో ఇష్టమైన ఆటలో మరో విభాగంలో కొనసాగుతానని అన్నాడు. కొత్త చాప్టర్‌కోసం ఎదురుచూస్తున్నట్లు జోగిందర్ వెల్లడించాడు. 2004:07 మధ్య శర్మ నాలుగు వన్డేలు 4 టి20ల్లో భారత్‌తరపున ఆడి ఐదు వికెట్లు తీసాడు. 2007 టి20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో చివరిఓవర్‌వేసేబాధ్యతను కెప్టెన్‌దోనీ ఆతడికి ఇచ్చాడు. చివరి నాలుగు బంతుల్లో పాక్ విజయానికి ఆరుపరుగులు అవసరం కాగా చేతికి ఒక వికెట్‌మాత్రమే ఉంది. ఈ దశలో స్కూప్‌షాట్ ఆడిన మిస్బా ఉబల్‌హక్ షార్ట్‌ఫైన్‌లెగ్‌లో శ్రీశాంత్‌కు క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితో భారత్ వరల్డ్‌కప్ గెలిచింది. ధోనీ నాయకత్వంలోని సిఎస్కే తరపున ఐపిఎల్‌లో తొలి నాలుగుసీజన్లు ఆడాడు. ఐపిఎల్‌లో 16 మ్యాచ్‌లు ఆడిన జోగిందర్‌శర్మ 12 వికెట్లుతీసాడు. దేశవాళీక్రికెట్‌లో హర్యానా తరపున ఆడిన జోగిందర్ 77 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు 80 లిస్ట్‌ఏ మ్యాచ్‌లు 43 టి20లు ఆడాడు. చివరిగా 2017లో ఆతడు హర్యానా తరపున విజయ్ హజారే ట్రోఫీలో ఆడాడు.

# 13,14 తేదీల్లో ఉమన్ ప్రీమియర్ లీగ్ ప్లేయర్ల వేలం




ముంబయి: మహిళల ఐపిఎల్ ఫ్రాంచైజీలను భారీ మొత్తానికి కట్టబెట్టిన బిసిసిఐ ఇపుడుప్లేయర్ల వేలానికి సిద్ధం అవుతోంది. ఈనెల 13న ముంబైలో ప్లేయర్ల వేలం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లలో ఉంది. న్యూజిలాండ్‌తోమూడో టి20 సందరనర్భుభంగా నిర్ణయించినట్లు సమాచారం. వేలానికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈనెల 13 లేదా 14న ఉంటుందని అంచనావేస్తున్నారు. కొత్తలీగ్‌కాబట్టి ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, ప్రతి ప్లేయర్‌గురించి అన్ని విషయాలను మేం తెలుసుకోవాలనఇస ఉంటుందని ఆదాని స్పోర్ట్స్‌లైన్‌ప్రతినిధి ఒకరు తెలిపారు. మొత్తం వెయ్యిమంది ప్లేయర్లు వేలం కోసం రిజిస్టరుచేసుకున్నారు. వుమణనప్రీమియర్‌లీగ్ తొలి ఎడిషన్‌లో మొత్తం 22 మ్యాచ్‌లుంటాయి. మ్యాచ్‌లన్నీ ముంబయిలోని బర్‌బోర్న్ స్టేడియం, డివై పాటిల్‌స్టేడియం వేదికగా నిర్వహిస్తారు. లీగ్‌మార్చి తొలివారంలోప్రారంభం అయి చివరివారంలోముగుస్తుంది. ఐదు జట్ల విక్రయాలద్వారా బిసిసిఐకి 4669.99 కోట్లు రాబడులు వచ్చాయి ఐదేళ్లమీడియా రైట్స్‌ను రిలయన్స్‌కు చెందిన వయాకామ్‌సంస్థ 951కోట్లకు కొనుగోలుచేసింది. అహ్మదాబాద్, ముంబయి, బెంగలూరు, ఢిల్లీ, లక్నో బేస్‌ఫ్రాంచైజీలకోసం మొత్తం 30 కంపెనీలు పోటీపడ్డాయి. కాగా ఆదానిగ్రూప్,ముంబయి ఇండియన్స్, ఆర్సీబి, ఢిల్లీ కేపిటల్స్, కాప్రిగ్లోబల్‌సంస్థలు ఫ్రాంచైజీలు దక్కించుకున్నాయి.

# గుజరాత్ జెయింట్స్ హెడ్‌కోచ్‌గా హేన్స్




**అహ్మదాబాద్:** ప్రతిష్టాత్మకంగా త్వరలో ప్రారంభం కానున్న మహి ళల ప్రీమియర్‌లీగ్‌లో గుజరాత్ జెయింట్స్ ఫ్రాంచైజీ తన జట్టు ప్రధాన కోచ్‌గా ఆస్ట్రేలియా మాజీక్రికెటర్ రాచెల్‌హేన్స్‌ను నియ మించింది. అలాగే తుషార్ అరోథేను బ్యాటింగ్‌కోచ్‌గాను, భారత మాజీ స్పన్నర్ నూషిన్ ఆల్‌ఖదీర్‌ను బౌలింగ్‌కోచ్‌గా గుజరాత్ ఎంపికచేసింది. తొట్టతొలి అండర్19 మహిళల టి20 ప్రపంచ కప్‌ను సొంతంచేసుకున్న భారత జట్టుకు ప్రధానకోచ్‌గా నూషిన్ ఆల్‌ఖదీర్ పనిచేసాడు. ఆతడి నాయకత్వంలోని భారత జట్టు అన్నివిభాగాల్లో రాణించింది. ఇక ఈ ముగ్గురు గుజరాత్‌జెయింట్స్ మెంటార్ మిథాలిరాజ్‌తోకలిసి పనిచేస్తారు. ఆస్ట్రేలియా మహిళల క్రికెట్‌లో చాలాకాలం పాటు కొనసాగిన రాచెల్ హేన్స్ ఆరుసార్లుప్రపంచఛాంపియన్ అయిన జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఆమె ఆసీస్ జాతీయ జట్టుకు ఆరుటెస్టులు 77 వన్డేలు, 84 టి20ల్లో పాల్గొంది. ఆమె వన్డేల్లో అద్భుతంగా రాణించింది. హేన్స్ 77 వన్డేల్లో 2585 పరుగులుచేసింది. అందులో 19 అర్ధసెంచరీలతోపాటు రెండు సెంచరీలుకూడా ఉన్నాయి.

# టి20 తొలిటెస్ట్‌కుముందే ఆసీస్‌కు గ్రేట్‌షాక్!



**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ముందే ఆస్ట్రేలియాకు భారీ షాక్ తగిలింది. ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్ నాగ్‌పూర్‌టెస్టుకు దూరంగా ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన బాక్సింగ్‌డే టెస్టులో గ్రీన్‌చేతివేలికి ఫ్రాక్చర్ అయింది. దీనితో 23 ఏళ్ల ఆల్‌రౌండర్ ఇప్పటికీ కోలుకుంటూనే ఉన్నాడు. ఫిట్‌నెస్ నిరూపించుకోడానికి గ్రీన్‌కు కొద్దిరోజులే మిగిలి ఉంది. దీనితోగ్రీన్ తొలిటెస్టులో ఆడే ఛాన్స్‌లేదన్నట్లు ఆసీస్‌కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ సంకేతాలిచ్చాడు. నాగ్‌పూర్‌టెస్టులో ఆడినా బౌలింగ్‌చేయలేడని అంతకుముందే ఆసీస్ ఫాన్స్ తెలిపాయి. గ్రీన్ ఆడతాడో లేదో ఇప్పటికీ కచ్చితంగా తెలియదని కమిన్స్ వెల్లడించాడు. ఆతడు బౌలింగ్‌చేయలేడని నాకు తెలుసని వచ్చేవారంఎంతోముఖ్యమని ఇప్పటిక ఈపూర్తిగా కోలుకోలేదని, వచ్చే వారంరోజుల్లో ఆతడు గాయంనుంచి కోలుకోవాలనే ఆశిస్తున్నట్లు కమిన్స్ తెలిపాడు. ఆల్‌రౌండర్‌కమిన్స్ ఆడితే ఆసీస్‌జట్టులో సమతూకం ఉంటుంది. ఒకవేళ ఆడినా గ్రీన్‌బౌలింగ్ చేయలేకపోతే ఆతడిని ఒక బ్యాటర్‌గానే పరిగణిస్తుంది.గ్రీన్‌పూర్తి ఫిట్‌గా ఉంటే ఆతడు మూడో పేసర్‌గా పనికొస్తాడు కాబటి ఆసీస్‌జట్టు ఇద్దరు ఫాస్ట్‌బౌలర్లు ఇద్దరు స్పెషలిస్టు స్పిన్నర్లతో బరిలోకి దిగితే సరిపోతుంది. ఆతడు బౌలింగ్‌చేయలేకపోతే జట్టులోకి అదనంగా మరో బౌలర్‌ను తీసుకోవాలి. తొలిటెస్టు నాగ్‌పూర్‌లో తొమ్మిదన ప్రారంభం అవుతోంది.

# అశ్విన్ కట్టడికి ఆసీస్ ట్రయల్స్

## డూప్లికేట్ బౌలర్‌తో నెట్‌ప్రాక్టీస్




**ముంబయి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్యతొమ్మిదవ తేదీ నుంచి జరిగే టెస్టుసిరీస్‌కోసం ఇరుజట్లు తీవ్రస్థాయిలో పోటీపడుతున్నాయి. భారత్ అనగానే స్పిన్‌పిచ్‌లే ప్రత్యర్థులకు ఎదురవుతాయి. టీమిండియా టాప్ స్పిన్నర్ రవి చంద్రన్‌అశ్విన్‌నుంచి ఆసీస్‌కు ఇబ్బందులుతప్పవు. భారత్ పిచ్‌లపై అశ్విన్ చాలాప్రమాదకరమైన బౌలర్ అని ఆసీస్ జట్టుకు తెలుసు. ఇదేక్రమంలో ఆతడిని కట్టడిచేసేందుకు కూడా ఆసీస్ జట్టు కృషిచేస్తోంది. ఆస్ట్రేలియా జట్టు ప్రాక్టీస్‌కోసం అశ్విన్ తరహా బౌలింగ్‌చేసే డూప్లికేట్ బౌలర్‌ను కూడా బెంగళూరులోని తమ శిబిరానికి రప్పించుకుంది. మహేశ్‌పితియా అనే యువబౌలర్ అచ్చం అశ్విన్ తరహాలోనే బందులను సంధించడం సోషల్‌మీడియాలో ఆసీస్ కోచింగ్ బృందంచూసింది. వెంటనే ఆతడిని బెంగళూరుకు రప్పించింది. అశ్విన్‌వేసే ఫ్లైటెడ్ డెలివరీలను ఆసీస్‌బ్యాటర్లు ప్రాక్టీస్ చేసేందుకు మహేశ్‌ను నెట్‌బౌలర్‌గా ఎంపిక చేసుకున్నారు. బెంగళేరులోనే ఆసీస్‌కు నాలుగురోజుల శిక్షణ క్యాంప్‌ను బిసిసిఐ ఏర్పాటుచేసింది. గత ఏడాది డిసెంబరులో బరోడా జట్టుతరపున ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లోకి వచ్చిన 21 ఏళ్ల పితియా బౌలింగ్ యాక్షన్‌తో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు.

# అదానీ కంపెనీలపై ఎన్ఎస్ఇ నిఘా

**ముంబై, ఫిబ్రవరి 3:** హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికతో ప్రారంభమైన అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల పతనం ఇంకా కొనసాగుతూనే ఉంది. శుక్రవారం కూడా ఈ స్టాక్స్ భారీ పతనాన్ని చవిచూశాయి. ఈ నేపథ్యంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌ను 'సస్టైనబిలిటీ సూచి' నుంచి తొలగిస్తున్నట్లు అమెరికాకు చెందిన ఎస్‌అండ్‌పి డోజోన్స్ వెల్లడించింది. అందుకనుగుణంగా 'డోజోన్స్ సస్టైనబిలిటీ సూచీ'కి ఫిబ్రవరి 7న సవరణలు చేయనున్నట్లు పేర్కొంది. అదానీ కంపెనీలను సమస్యలు చుట్టుముడుతున్నాయి. రోజులు గడిచే కొద్దీ అదానీ షేర్లపై బ్యాంకులు, నియంత్రణ సంస్థలు తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అదానీకి చెందిన మూడు కంపెనీలపై దృష్టిపెంచింది. ప్రధానంగా అదానీకి చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ కంపెనీలపై స్వల్ప కాలిక అదనపు నిఘాను ఎన్ఎస్ఇ పెంచింది. ఈ క్రమంలోనే ట్రేడింగ్‌పై అందించే మార్జిన్ విషయంలో తాజాగా సర్క్యులర్ జారీచేసింది. కొత్త పొజిషన్లు ఫిబ్రవరి 6 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ క్రమంలోనే స్టాక్ ఎక్స్ఛేంజ్ అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ బ్యాండ్‌ను 10శాతం నుంచి 5శాతానికి తగ్గించింది. అదానీ వివాదం దావానంలా ఇన్వెస్టర్ల సంపదను దహించి వేస్తుండగా, రాజకీయ డిమాండ్లు కూడా పెరిగాయి. అదానీ అండ్ కో వాణిజ్య ఆస్తులను జాతీయం చేయాలని బిజెపి నేత సుబ్రమణ్య స్వామి డిమాండ్ చేయడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. యుఎస్ స్టాక్ మార్కెట్ సూచి ఎస్‌అండ్‌పి డౌజోన్ అదానీ కంపెనీల విషయంలో కీలక ప్రకటన చేసింది. అదానీ గ్రూప్‌లోని ప్రఖ్యాత కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ సబ్సిడరీ ఇండీసెస్ నుంచి తొలగిస్తున్నట్లు అందులో వెల్లడించింది. ఫిబ్రవరి 7 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. అదానీ కంపెనీలపై వచ్చిన సంచలన రిపోర్స్ తర్వాత చాలా సంస్థలు చర్యలకు దిగుతున్నాయి.





## అందుకే భారత్‌లో భారీ పెట్టుబడులు: ఆపిల్ సిఇఒ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** భారత్ మార్కెట్‌పై అత్యంత విశ్వాసంతో ఉన్నట్లు ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ చెప్పారు. భారత్ మార్కెట్ తమకు అత్యంత కీలకమని, అందుకే ఇక్కడ భారీ మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఆపిల్ సంస్థ తమ డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. మొత్తం 117.2 బిలియన్ డాలర్లు రెవెన్యూ సాధించింది. మార్కెట్ సంఖ్యపరంగా ఇది ఆల్‌టైమ్ రికార్డు. కెనడా, ఇండోనేషియా, మెక్సికో, స్పెయిన్, టర్కీ, వియత్నాం, బ్రెజిల్, భారత్ మార్కెట్ల నుంచి ఈ రెవెన్యూ వచ్చింది. భారత్‌లో ఆపిల్ సంస్థ రెండంకెల వృద్ధితో దూసుకెళ్తోందని, దీనిపై చాలా సంతృప్తికరంగా ఉన్నట్లు టిమ్ కుక్ పేర్కొన్నారు. భారత్‌లో కంపెనీ విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని అందులో భాగంగా 2020లో ఇక్కడ ఆన్‌లైన్ స్టోర్ ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో ఆపిల్ రిటైల్ స్టోర్‌ను కూడా తీసుకురానున్నట్లు చెప్పారు. కొవిడ్ సంక్షోభం తర్వాత భారత్‌లో తమకు బాగా కలిసివచ్చిందన్నారు. మార్కెట్ రీసెర్చ్ సంస్థ కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం, 2020లో భారత్‌లో 30 వేల రూపాయలకుపైగా ధర ఉన్న ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల అమ్మకాల్లో ఆపిల్ వాటా 11శాతం. ఇది మార్కెట్ రెవెన్యూలో 35శాతం. భారత్‌లో గతేడాది ప్రీమియం స్మార్ట్‌ఫోన్ల సెగ్మెంట్‌లో ఆపిల్‌దే అగ్రస్థానం. ఇందులో ఐఫోన్13 అత్యధికంగా అమ్ముడుపోయిన ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌గా నిలిచింది.



## నెమ్మదించిన సేవల రంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** దేశంలో సేవా కార్యకలాపాలు జనవరిలో స్వల్పంగా నెమ్మదించాయి. ఎగుమతులు, కొత్త ఆర్డర్లలో వృద్ధి తగ్గడమే ఇందుకు కారణం. ఎస్‌అండ్‌పి గ్లోబల్ ప్రతినెలా విడుదల చేసే సేవల పిఎంఐ సూచి గత నెల 57.2గా నమోదైంది. డిసెంబరులో ఇది 58.5గా ఉంది. 50 కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగా తక్కువగా నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు. సేవారంగంలోని కంపెనీలకు కొత్త ఆర్డర్ల సంఖ్య వరుసగా 18వ నెలలోనూ పెరిగాయి. అయితే వృద్ధి మాత్రం నెమ్మదించింది. కొత్త ఆర్డర్ల పెరుగుదలలో దేశీయ కంపెనీలదే ప్రధాన పాత్ర. విదేశీ ఆర్డర్లు తగ్గాయి. ప్రస్తుత స్థాయిలతో పోలిస్తే భవిష్యత్తు ఉత్పత్తిలో పెద్దగా మార్పు ఉండకపోవచ్చునని చాలా కంపెనీలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే సేవారంగంలో ఉద్యోగ కల్పన జనవరిలో నెమ్మదించింది. మరోవైపు సేవా, తయారీ రంగాల సంయుక్త వృద్ధిని సూచించే 'ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా కాంపోజిట్ పిఎంఐ ఔట్‌పుట్ సూచి' జనవరిలో 57.5గా నమోదైంది. డిసెంబరులో ఇది 11యేళ్ల గరిష్టానికి పెరిగి 59.4గా నమోదైన విషయం విదితమే.



# వాణిజ్యం

# హెచ్‌డిఎఫ్‌సి నికర లాభం రూ.7,078 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** ప్రైవేట్ రంగ మార్టిగేజ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబరు-డిసెంబరులో నికర లాభం 15శాతం పెరిగి రూ.7,078 కోట్లకు చేరింది. స్టాండెలోన్ నికర లాభం కూడా రూ.3,261 కోట్ల నుంచి రూ.3,691 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం 13శాతం మెరుగై రూ.4,840 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 3.5శాతంగా నమోదయ్యాయి. స్థూల మొండిబకాయిలు 2.32 శాతం నుంచి 1.49శాతానికి తగ్గాయి. ఆర్‌బిఐ వడ్డీరేట్ల పెంపునేపథ్యంలో లాభదాయకత మందగించినట్లు హెచ్‌డిఎఫ్‌సి వైస్ చైర్మన్, సిఇఒ కెకి మిస్త్రీ వెల్లడించారు. అయితే రుణాలను కొత్త రేట్లకు వేగంగా అనుసంధానిస్తున్నట్లు, ఈ ప్రభావం రుణాలపై తదుపరి త్రైమాసికం నుంచీ ప్రతిఫలించనున్నట్లు తెలియచేశారు. వ్యక్తిగత రుణ విభాగం 26శాతం వృద్ధిని సాధించగా, సగటు టిక్కెట్ పరిమాణం రూ.35.7 లక్షలకు బలపడినట్లు వెల్లడించారు. రూ.18 లక్షలకుపైగా వార్షిక ఆదాయం గల రుణ గ్రహీతలకు 52శాతంగా తెలియచేశారు. గ్రూప్ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు విలీనంపై ఆర్‌బిఐ, ఎన్‌సిఎల్‌టి నుంచి నిర్ణయాలు వెలువడవలసి ఉన్నట్లు పేర్కొన్నారు.




# అమూల్ పాల ధరలు పెంపు

**ముంబై, ఫిబ్రవరి 3:** అమూల్ పాల ధర ఫిబ్రవరి 3 శుక్రవారం నుంచి మళ్లీ పెరిగింది. అమూల్ బ్రాండ్‌కు ప్రసిద్ధి చెందిన గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఈ విషయాన్ని తెలియచేసింది. అమూల్ మిల్క్ ప్యాక్‌ల అన్ని వేరియంట్లలో లీటరుకు రూ.3 చొప్పున పెంచబడింది. ఫిబ్రవరి 3, 2023 ఉదయం నుంచి పెరిగిన ధరలు అమల్లోకి వచ్చేలా సవరించబడిందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. గత 10 నెలల్లో పాల ధర రూ.12 పెరిగింది. అంతకుముందు సుమారు ఏడేళ్ల పాటు పాల ధర పెరగలేదు. ఏప్రిల్ 2013 నుంచి మే 2014 మధ్య పాల ధర లీటరుకు రూ.8 పెరిగింది. వేసవిలో పాల ఉత్పత్తి తగ్గిపోవడంతో పాలను విక్రయించే కంపెనీలు పాడి రైతులకు అధిక ధరలు చెల్లించాల్సి వస్తోంది. అందుకే రానున్న రోజుల్లో పాల ధర మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మదర్ డెయిరీ ధర మార్చి 5, డిసెంబరు 27, 2022 మధ్య లీటరుకు రూ.57 నుంచి రూ.66కి పెరిగింది. టోన్డ్ మిల్క్ ధర లీటరుకు రూ.6 పెరిగింది. 2022 నుంచి పశుగ్రాసం ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. అలాగే కరోనా వైరస్ మహమ్మారి సమయంలో పాలను విక్రయించకపోవడం వల్ల పాడి రైతుల వద్ద పశువుల సంఖ్య బాగాతగ్గిపోయింది. ఇదికాకుండా దేశంలోని అనేక ప్రాంతాలకు వ్యాపించిన చర్య నాద్యూల్ వ్యాధి పశువులను చాలా ప్రభావితం చేసింది. ఈవ్యాధి వేలాది ఆవులను చంపింది. దీని వల్ల పాల ఉత్పత్తి తగ్గుతుంది. 2021 చివర్లో లాక్‌డౌన్ ప్రారంభమైన వెంటనే పాల సరఫరాతో పోలిస్తే డిమాండ్ గణనీయంగాపెరిగింది. అధిక డిమాండ్, పాల ఉత్పత్తి తగినంత లేకపోవడంతో ధరలు పెరిగాయి.



## ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు రూ.1.6లక్షల కోట్లు!

**ముంబై, ఫిబ్రవరి 3:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 36.8శాతం వృద్ధితో రూ.1.6 లక్షల కోట్లు దాటుతాయని ఇండియా సెల్యులార్, ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) అంచనా వేస్తోంది. ఇందులో మొబైల్స్ వాటా దాదాపు సగభాగం ఉంటుందని భావిస్తోంది. దేశం నుంచి 2021-22 లో రూ.1,16,937 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ పలు దేశాలకు సరఫరా అయ్యాయి. ఇందులో మొబైల్స్ వాటా రూ.45వేల కోట్లు. 2022-23లో ఇది రూ.76వేల కోట్లు దాటుతుంది. 2022 ఏప్రిల్-డిసెంబర్ లో భారత్ నుంచి ఎగుమతి అయిన ఎలక్ట్రానిక్స్ విలువ రూ.1,3,33,313 కోట్లు. ఇందులో మొబైల్స్ వాటా రూ.60వేల కోట్ల రూపాయలు. ఉంటుందని అంచనా. 2021 ఏప్రిల్-డిసెంబర్‌లో మొబైల్స్ ఎగుమతులు27,288 కోట్ల రూపాయలు. యుఎఇ, యుఎస్, నెదర్లాండ్స్, యూకె, ఇటలీకి అధికంగా మొబైల్స్ సరఫరా అయ్యాయి అని ఐసిఇఎ వివరించింది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో భారీ లాభాల్లో ముగిసాయి. ఆరంభం నుంచి పాజిటివ్‌గా సూచీలు ఆ తర్వాత మరింత కోలుకున్నాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు పుంజుకున్నాయి. సెన్సెక్స్ 910 పాయింట్లు పెరిగి 60,842 పాయింట్లకు చేరగా, నిఫ్టీ కూడా 244 పాయింట్లు పెరిగి 17,854 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్ 6.94శాతం, బజాజ్ ఫిన్ సర్వ్ 5.15 శాతం, బజాజ్ ఫైనాన్స్ 5.09 శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 3.46శాతం, హెచ్‌డిఎఫ్‌సి 3.15 శాతం చొప్పున లాభాల్లో ముగిసాయి. విప్రో 0.32 శాతం, టెక్‌మహీంద్రా 0.22శాతం, హెచ్‌సిఎల్‌టెక్నాలజీ 0.16శాతం వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14